# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, జూన్ 3, 2004**

**12 వ శా. స. I స. వాల్యూం -- 1 నంబరు -- 4**

**శక సంవత్సరము – 1926, జ్యేష్ఠం – 13**

**THURSDAY, THE 3rd JUNE, 2004**

**12 L.A. I S. VOL-- 1 No. - 4**

13 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( మొదటి సమావేశము : నాల్గవ రోజు )
## గురువారము, జూన్ 3, 2004
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**3-6-2004**

## విషయ సూచిక


1. వాయిదా తీర్మానము

శాసన సభ ప్రాంగణంలో శ్రీ సింహాద్రి – ఆంధ్రాయూనివర్సిటీ, వైస్‌ఛాన్స్‌లర్‌పై దౌర్జన్యం గురించి

2. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము
3. సంతాప ప్రతిపాదనలు
4. భారీ నీటిపారుదల శాఖామంత్రి వివరణ
5. గవర్నరుగారి ప్రసంగంపై కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

-------------

## వాయిదా తీర్మానము

## శాసన సభ ప్రాంగణంలో శ్రీ సింహాద్రి - ఆంధ్రాయూనివర్సిటీ, వైస్‌ఛాన్స్‌లర్‌పై దౌర్జన్యం గురించి

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూల్) : అధ్యక్షా, శాసన సభ ప్రాంగణంలో సింహాద్రి, వైస్ ఛాన్సలర్ మీద దౌర్జన్యం చెయ్యడం జరిగింది. ఆఫీసులో, ఇంత మంది పోలీసుల సమక్షంలో జరిగింది. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు కనుక, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక మేము ఏం చేసినా చెల్లుతుందనే మాట అన్నారు.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఆయన ఒక దళితుడని కూడా చూడకుండా ఈ విధంగా ఆయన మీద దౌర్జన్యం చెయ్యడం ఏ విధంగా సముచితం?

(వార్తా పత్రికలోని అంశాన్ని వారు ప్రదర్శించారు.)

( తెలుగు దేశం, ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

MR.SPEAKER: You have not been allowed. Let me read the Adjournment Motion. I have received the Adjournment Motion. Let me read it. Please take your seat. Dayakar garu please take your seat. Pratap Reddy please sit down.

(INTERRUPTIONS)

శ్రీ బి.సి. గోవిందప్ప(కల్యాణదుర్గ్): అసెంబ్లీ ప్రాంగణంలో జరిగింది.

MR.SPEAKER: I have received one Adjournment Motion. Adjournment Motion given notice of by Sri Janardhan Reddy and others regarding the manhandling of Sri Simhadri, Vice-Chancellor, Andhra University belonging to S.C. caste in the Assembly premises in the presence of police is disallowed.

ఈ సంఘటన జరిగిన వెంటనే నాకు మా స్టాఫ్ చెప్పారు. Let me kindly explain. It is a very unfortunate incident. More so, it happened in the premises of the Legislative Assembly. The minute it was brought to my notice, I have told my staff to enquire. I have directed the Commissioner of Police to submit a report. The report would be submitted very soon. As and when the report is submitted to the Speaker, definitely action would be initiated on that. Also since the incident has happened in the premises of the Legislative Assembly, I have also directed my staff and I will be sending a letter of regrets to the Vice-Chancellor that such an incident has taken place in the premises of the Legislative Assembly. So kindly understand it.

మీరు కూడా దయచేసి ఆలోచించాలి. All the Members, I am requesting all of you, as the Assembly has started just a couple of days ago, a lot of enthusiasm is there among the followers and the people. సంబంధం ఉన్న సభ్యులతో చాలా మంది రావడం నిన్నా, మొన్నా ఎక్కువగా జరిగింది. We have also issued a bulletin with regard to limiting the number of people inside the House. In spite of that, people coming inside the Assembly has increased. It has been brought to my notice. I will also have discussions with the Floor Leaders on how to regulate it because inspite of issuing the bulletin, I still see a lot of flow into the Assembly premises. This has to be regulated. And I seek your cooperation in this. Now, we will get on to the agenda. I have made myself very clear on this.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ప్రెమిసిస్‌లో జరిగింది అన్నాము.

MR.SPEAKER: I have directed the concerned authorities to immediately report to me and action would be immediately followed. Janardhan Reddy garu please sit down.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అసెంబ్లీలోనే రక్షణ లేకపోతే బయట సామాన్యుడికి రక్షణ ఎక్కడుంటుంది?

MR.SPEAKER: I have made myself very clear. The Adjournment Motion is disallowed and I have said the reasons for disallowing it. The Assembly is under the control of the Speaker and I have made it very clear as to why I have disallowed the Adjournment Motion. I have said the reasons and please bear with me.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మీకు, మాకూ కూడా రక్షణ లేని పరిస్థితి వచ్చింది.

MR.SPEAKER: It is not so. Please sit down. It is a very sensitive matter which concerns me. It is a serious thing. I have directed the concerned authorities and I am following it up with necessary action. Please take your seat. There is nothing more to add.

(INTERRUPTIONS)

శ్రీ కె. కళా వెంకట రావు(ఉనుకూరు)ః అధ్యక్షా, .....

MR.SPEAKER: Please take your seat. Kala Venkat Rao garu what do you want to say? Please do not go into the subject.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఇది చాలా సీరియెస్ విషయం. ఈ అసెంబ్లీకి ఒక పవిత్రత ఉంది. అసెంబ్లీకి వచ్చేటప్పుడు ఒక పద్ధతి ఉంటుంది. ఒక పవిత్రమైన స్థలానికి ప్రజాసమస్యలు ఇక్కడ మాట్లాడడానికి వస్తున్నాము. ఈ రోజు ఒక దుర్దినం. బ్లాక్ డ్లే ఆ వ్యక్తి ఏ పనులు చేశారు అనేది ఇక్కడ డిస్కస్ చెయ్యడం లేదు. ఎవరు తప్పులు చేసినా చట్ట ప్రకారం యాక్షన్ తీసుకుంటారు. ఆ విధంగా కాకుండా జరిగింది. పత్రికలలో, టీ.వీలో చూసి ఉంటారు. చూశారనే అనుకుంటాను. చూసి ఉంటే మాత్రం చాలా ప్రమాదకరమైన సంఘటన. అసెంబ్లీలో ఛేజ్ చేస్తూ, కొట్టుకుంటూ పోతే, ఈ అసెంబ్లీలో కొన్ని వేల మంది పోలీసులను పెట్టుకుని, ప్రొటెక్షన్ ఇస్తామని చెప్పిన సందర్భంలో, నిస్సహాయ స్థితిలో అటూ, ఇటూ పరిగెడుతూ ఉంటే, ఏమని అర్థం చేసుకోవాలి. ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఆఫీసర్ ఆయన ప్రక్కనే ఉన్నారు. అంతే కాదు. ఆయనని కూడా మ్యాన్‌హ్యాండ్లింగ్ చేశారని పత్రికలలో వచ్చింది. ఈ పరిస్థితి, ఈ శాసన సభలో ఉంటే ఏమనాలి? టీ.వీలో కూడా చూశాము, ఏ విధంగా దుర్భాషలాడారో. ఒక ఎస్.సికి చెందిన వి.సి. ఫస్ట్ టైం కాదు. మూడవ సారి వి.సిగా ఉన్నారు. తప్పులుంటే యాక్షన్ తీసుకోరాదని అనడం లేదు. యాక్షన్ తీసుకోవాలి. అక్కడ వాడిన మాటలు చూడండి. ''రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి కనుక మేము ఈ విధంగా చేస్తాము'' అనే పరిస్థితి ఉంది. ఒకటే అడుగుతున్నాను. ఇంత కంటే ముఖ్యమైన సంఘటన మరొకటి లేదు. ఇమీడియెట్‌గా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలవ్ చేసి, డిబేట్ చెయ్యవలసిన అవసరం ఉంది. లేక పోతే రాష్ట్రం మొత్తం మీద రాంగ్ సిగ్నల్ పంపినట్లు అవుతుంది. ఈ సంకేతం వల్ల రేపు ఎవరికీ ప్రొటెక్షన్ ఉండదు. ఎవరు రౌడీయిజం చేసినా, ప్రజలను కాపాడే పరిస్థితిలో ఉండము. దయచేసి అర్థం చేసుకోండి. మొదటిసారిగా మీరు స్పీకర్ అయిన తరువాత, మూడవ రోజునే ఈ విధంగా జరిగితే, రేపు రాష్ట్రమంతా ఏ విధంగా జరుగుతుందో ఆలోచించాలి. భేషజాలకు పోయే పని లేదు. దీని కంటే ముఖ్యమైన సమస్య మరొకటి లేదు. మనందరమూ ఖండించడమే కాకుండా, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అడ్డుకోవాలి. కాపాడాలి. దయచేసి అలోచించాలి. ఎలవ్ చెయ్యండి. చర్చించండి. మంచి సంప్రదాయం అవుతుంది. ఆ విధంగా కాకపోతే చెడు సంప్రదాయానికి నాంది పలికినట్లు అవుతుంది. దయచేసి ఎలవ్ చెయ్యండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన అత్యంత బాధాకరమైనదని అనడంలో రెండు అభిప్రాయాలు లేవు. ఒక పార్టీకి కష్టం, మరొక పార్టీకి సంతోషం లేదు. సభ మొత్తం కూడా ఈ సంఘటనను ఖండిస్తోంది. వి.సి ప్రవర్తన మీద, వారు తీసుకున్న నిర్ణయాల మీద కాదీ, అభ్యంతరకరమైన వ్యవహారాలు ఉంటే, తప్పనిసరిగా చర్య తీసుకోవలసిందే. సమాజానికి, చదువులతో దారి చూపవలసిన విద్యాధికులు. ఏదయినా ఉంటే తగు విధమైన చర్యకు సంబంధితులకు కంప్లయింట్ ఇవ్వడం సాధారణం. వాటి మీద ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. అందులో సందేహం అక్కర లేదు. దురదృష్టం, చదువుకున్న వారు, పది మందికి చెప్పవలసిన వారు – ఇందులో మరొక దురదృష్టం ఏమంటే, ఒక మాజీ శాసన సభ్యురాలు నాయకత్వం వహించి, ఆ

డెలిగేషన్‌ను ఇక్కడకు తెచ్చారు. అటువంటి వాటికి పాల్పడడం క్షంతవ్యం కాదు. ప్రభుత్వం చాలా సీరియెస్‌గా తీసుకుంది. ఇక్కడ అడ్జర్న్‌మెంట్ మోషన్ వస్తుందనో కానీ, మరొకటో కానీ కాదు. నిన్ననే పోలీసులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దీనిని సీరియెస్‌గా తీసుకుని, కేసు రిజిస్టర్ చెయ్యాలని చెప్పాము. జరిగిన సంఘటనపై కేసు రిజిస్టర్ చెయ్యాలంటే, సి.పి కి తమరి అనుమతి కావాలి. ఇప్పటికే దాని కోసం వ్రాశారు. ఈ జరిగిన సంఘటనను అధికార పార్టీ వారు అలసత్యం చేస్తున్నారనే ధోరణి కాదు. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు కనుక మాకు కంట్రోల్ లేదు అన్నారు కనుక ............

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః టీ.వీలో చూడండి.

శ్రీ కె. రోశయ్యః టీ.వీలో చాలా వచ్చాయి. వారు మరచిపోతున్నారు. డెప్యూటీ స్పీకర్ ఛైర్‌లో ఉంటే, పట్టుకుని లాగిన వారు. పాత సంఘటనలు వద్దు. నేను తమరిని ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. పోలీసులు ఏమీ చెయ్యలేదు అన్నారు. ఆ టీ.వీ క్లిప్పింగ్స్ తెప్పించుకుని తమరు చూడండి. పోలీసులు ఇంటర్‌విన్ అయ్యారా, వారిని ఛేజ్ చేశారా లేదా అనేది తెలుస్తుంది. ఒక పేపర్, ఫొటో కాదు. టీ.వీ కవరేజ్ ఉంది. దానిని మీరు కానీ, నేను కానీ ఎవరమూ మార్చలేము. అధ్యక్షా, వాటిని మీరు చూడాలి. పోలీసుల పాత్ర ఏమిటి, వారు ఇంటర్‌విన్ అయ్యారా, లేదా తెలుస్తుంది. వారు ఇంటర్‌విన్ అయ్యారు. యాక్షన్ తీసుకునేందుకు మేము కమిట్ అయి ఉన్నాము. ఇటువంటి దురదృష్ట సంఘటనలు సాగడానికి ఇష్టం లేదు. దానిని ప్రోత్సహించే వారం కూడా కాదు. తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలవ్ చేశారు. కానీ ఈ రోజు సభ అయ్యే లోగా గవర్నమెంటబ్ ఇంకా వివరణతో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం మాకు లేదు. సభ ముందుకు ఒక స్టేట్‌మెంట్‌తో వస్తాము. ఎవరినీ రక్షించే పనే లేదు. చాలా నిష్పక్షపాతంగా ......

MR.SPEAKER: I have already said. With regard to regulating the inflow into the Assembly premises, I will have a meeting with all the Floor Leaders. All these matters can be discussed in the Floor Leaders' meeting.

SRI K. ROSAIAH: Thankyou.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, టేప్స్ తీసుకురమ్మనండి. చూద్దాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జనార్ధన రెడ్డి గారూ కూర్చోండి. రామకృష్ణుడు గారూ ప్లీజ్ కూర్చోండి.
Janardhana Reddy garu, I was very clear. You please sit down. I have something to say on this. Let me complete.

( తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు వారి స్థానాలలో లేని నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి అందరూ కూర్చోండి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు కానీ, అపోజిషన్ లీడర్ గారు కానీ ఛైర్‌కు కొన్ని సజెషన్స్ ఇచ్చారు. As far as the incident which took place yesterday, I have made myself very clear. నిన్న జరిగిన సంఘటన ఏదయితే ఉందో, definitely, we express our regrets on that. Not only expressing regrets, we will also send a letter of regrets to the

Vice-Chancellor. అంతే కాక, ఈ అసెంబ్లీ లోపల రేపటి నుంచి how to regulate అనేది inspite of giving a bulletin, lot of visitors are coming. దానిని రెగ్యులేట్ చెయ్యడానికి we will have the meeting of the Floor Leaders. This issue will also be taken up. Now let us get on to the agenda.

శ్రీ కె. కళా వెంకటరావుః ఈ విషయాలన్నీ పైకి తేలాలి. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత " ఎవరినయినా ఏమయినా చెయ్యగలము" అనే విధంగా చేశారు. వి.సి పట్ల ఆ రకంగా ప్రవర్తించారు. దీని మీద చర్చించవలసిందే. అసెంబ్లీలో జరిగిన విషయం రాష్ట్రం మొత్తం మీద లా అండ్ ఆర్డర్ మీద పని చేస్తుంది. అది కూడా ఒక దళిత వ్యక్తి మీద జరిగింది. డిస్కషన్ చెయ్యవలసిందే. అందుకు తమరు పర్మిషన్ ఇవ్వవలసిందే.

మిస్టర్ స్పీకర్ః అసెంబ్లీ విషయంలో ప్రభుత్వ కంట్రోల్ లేదు.... It is under the control of the Speaker. I have already directed the Police Commissioner.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఎవరో ఏదో మాట్లాడారట. టీ.వీలో వచ్చిందన్నారు.

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః వచ్చింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్యః (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి )కొంచెం ఓపిక పట్టండి. వచ్చిందనే అన్నాను. సర్దుకోవడం మంచిది. దయచేసి సహకరించండి. అడుగడుక్కి అడ్డగిస్తే ఎట్లా? ' మీ సంఖ్య ఎంత, మా సంఖ్య ఎంతనేది గుర్తు పెట్టుకోండి నిమిషానికో సారి లేస్తావు.

( తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర రావు, డా. ఎన్. జనార్ధన రెడ్డి, తదితరుల నుండి అంతరాయం)

MR. SPEAKER: All these issues will come up in the Floor Leaders' meeting. I called Minister for Legislative affairs. ముందే చెప్పాను. ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడతాను. బ్బ ఊఛిజూౌాఛ జ్టీ జ్ఛిటఛ.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. ఆయన ఒక మాట మాట్లాడారు. " మీ సంఖ్య ఎంత, మా సంఖ్య ఎంత" అన్నారు. తక్కువ ఉంటే దౌర్జన్యం చేస్తారా?

శ్రీ కె. రోశయ్యః తక్కువ కాదా? ఊరికే అడ్డంగా లేచి మాట్లాడతామంటే చెవిలో పువ్వులు పెట్టుకుని కూర్చుంటామని అనుకున్నారా?

( తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః రోశయ్య గారూ కూర్చోండి. ప్లీజ్.

( ఈ దశలో గౌ. సభాపతి లేచి నిలబడి సభ్యులను కూర్చోవలసిందిగా కోరసాగారు.)

MR.SPEAKER: I have made myself very clear. There is no further discussion. We will discuss the issue in the Floor Leaders' meeting. Now the matter is treated closed. If you have any other

suggestions on this, you can come up. The Government can also come up with the details. The issue is closed here. Now we get on to the agenda. Nothing more.

DR. N.JANARDHANA REDDY: They are talking about the number.

MR.SPEAKER: The Adjournment Motion is about manhandling of the Vice-Chancellor. I have disallowed it. Please do not get personal. This is not the House to discuss your personal issues. The matter is treated as closed.

SRI Y. RAMAKRISHNUDU: One submission.

శ్రీ ఇ. దయాకర రావుః ఆ పెద్దమనిషి ఆ రకంగా మాట్లాడవచ్చా? సీనియర్ మెస్ట్.

MR.SPEAKER: I have made myself clear. What more do you want? We are not getting into the subject.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః సీనియర్ మంత్రిగా ఉండి ఆ రకంగా మాట్లాడవచ్చా? రికార్డ్ చూడండి. ఆయనేం అన్నారో చూడండి. సంఖ్య గురించి చెప్పారు. సంఖ్య ఉంటే ఏం చేసుకుంటారు? సంఖ్య తక్కువగా ఉంటే దౌర్జన్యం చేస్తామన్నట్లు చెబుతున్నారు.

MR.SPEAKER: Janardhana Reddy garu, I understand. Anything objectionable or unparliamentary will be expunged. Please take your seat. Let us get on to the business. Now oath or affirmation.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని)ః అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ః రామకృష్ణుడు గారూ, మీరు ఎక్స్‌పీరియెన్స్ వున్న వారు. I was expecting some guidance from you. Let us not get on to the subject. It is something very sensitive. It has happened in the premises of the Assembly. Hence I have called the Floor Leaders' Meeting. I have also directed the Commissioner of Police to give a report. Basing on the report, definitely, we will take necessary action. Also to streamline the whole affair, I have convened a meeting. Kindly leave it here. I can understand your agony.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః వారు స్పీకర్‌గా చేశారు. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గా చేశారు.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, I have permitted Ramakrishnudu.

ఉ. 8.50

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, I will never get into the subject. ఇష్యూ మీ దృష్టికి తెచ్చాము. మీరు రియాక్టు అయ్యారు. లెజిస్లేచర్ మినిస్టరు గారు రియాక్టు అవుతూ ఇది పాత ఇష్యూ అంటూ చెప్పడం ఎంతవరకూ సబబు? ఇష్యూ జరిగినపుడు అది అసెంబ్లీ ప్రాంగణంలో జరిగినపుడు రిగ్రెట్ చెబుతూ అది పాత ఇష్యూ అంటూ అండర్‌మైన్ చేయడం ఎంత వరకూ సబబు? ఒక ఎస్‌సి పై దౌర్జన్యం జరిగితే దానిని అండర్‌మైన్ చేస్తూ, పాత ఇష్యూ అని ఇగ్నోర్ చేసేలా మాట్లాడటం ఎంతవరకూ సబబు?

రెండవది, ఒక క్లారిఫికేషన్. తమరు రిపోర్టు కాల్‌ఫర్ చేస్తామని, హౌస్‌లో పెడతామని అన్నారు. ఫ్లోర్ లీడర్సుతో మాట్లాడతామని అన్నారు. లెజిస్లేచర్ మినిస్టరు గారు మేము కూడా సాయంత్రం అసెంబ్లీ సెషన్ ముగిసే లోగా ఒక రిపోర్టు

పెడతామని అన్నారు. మీరు చెప్పేదానికి  గవర్నమెంటు చెప్పేది కాంట్రడిక్టరీగా ఉంది అధ్యక్షా.  గవర్నమెంటు రిపోర్టు పెడతారో మీరు పెడతారో చర్చించవలసిన అవసరం ఉంది.  మీరు చెప్పేరు రిపోర్టు పెడతామని.  గవర్నమెంటు కూడా మధ్యాహ్నం ఒకటిన్నర లోపు ఒక రిపోర్టు పెడతామని అంటే మీ దానికి వాల్యూ ఉందా?  మీరు రిపోర్టు పెడతామని అన్నాక గవర్నమెంటు కూడా చెప్పాల్సిన అవసరం ఉందా?

ఇకపోతే,  పోలీసులు ఇంటర్‌ఫియర్ అయ్యారని అంటున్నారు.  మీరు డైరెక్షన్ ఇచ్చారా స్పీకరుగా? లేక గవర్నమెంటు ఇచ్చిందా?  You have stated that....

MR. SPEAKER: Again you are interefering into the subject.  I request you to please resume your seat as this issue is very well explained by the Leader of the Opposition.  Now I have to go by this side.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :–  అధ్యక్షా, (ఒక వార్తా పత్రికను ఎత్తిచూపుతూ)  ఇది అసెంబ్లీలో జరిగింది. పేపర్లో ఫొటో  చూడండి.  అసెంబ్లీలోనే ఇంత నిస్సహాయ స్థితి ఉంది.  ఇది అసెంబ్లీ.  నాకు తెలిసినంత వరకూ అసెంబ్లీ మొత్తం మీ ఆధ్వర్యంలో ఉందని అనుకుంటున్నాను.

MR. SPEAKER: Yes, definitely , it is under my controly only.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :– లెజిస్లేచర్ మినిస్టరు గారు గవర్నమెంటు తరపున ఈ సెషన్ ముగిసేలోగా రిపోర్టు ఇస్తామని అన్నారు.  మీ ఆధ్వర్యంలో ఉన్నదానిని వాళ్లు ఎన్‌క్రోచ్ అయ్యారా? అధికారాలు తీసుకున్నారా? ముందు తేలాలి. అనుభవం లేకపోతే ఫరవా లేదు, అనుభవం ఉన్న లెజిస్లేచర్ మినిస్టరు గారే ఈ విధంగా మాట్లాడేరంటే, దురుద్దేశంతో మాట్లాడేరని అనుకుంటాను.  లేకపోతే ఆయన అట్లా మాట్లాడే పరిస్థితి లేదు.

రెండవ విషయం, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము.  మాట మాట్లాడితే, నేను చూస్తున్నాను.  బెదిరించే విధంగా మాట్లాడుతున్నారు.  ఈ రోజు సంఖ్యా బలం చూసుకుంటే .. అన్నారు.  మరి వారు 1994లో 26 మంది ఉన్నారు.  ఆ రోజు మీరు కూడా ఉన్నారధ్యక్షా.  ప్రతిపక్షాల నోరు మూసి, నోరు నొక్కే విధంగా ఉంది.  ఇది ప్రజలు హర్షించరు. నేను మిమ్మల్ని కోరుతున్నాను.  మీరు మా రెస్క్యూకి రావాలి అధ్యక్షా. సంఖ్యా బలం కాదు ముఖ్యం.  బెదిరించే విధంగా ఆయన మాట్లాడుతూ వుంటే ఒక ప్రతిపక్షంగా ప్రజాస్వామ్యంలో ఎవరూ ఎవరికీ భయపడరు.  ఇది కరెక్టు కాదు.  నేను ఎక్స్‌పెక్టు చేశాను, నిన్న ఈ ఇన్సిడెంట్ అయ్యాక స్పీకరు గారు మమ్మల్ని పిలుస్తారని అనుకున్నాను,  మీరు పిలవలేకపోయారు.  ఇంత సీరియస్ సంఘటన జరిగేక, రాష్ట్రం మొత్తం ఆందోళనలో ఉన్నారు.  ప్రజాస్వామ్యం ఏమవుతుందని చూస్తున్నారు.  ప్రజాస్వామ్య మనుగడకు  భంగం కలుగుతోంది.  మిమ్మల్ని కోరేది, రికార్డు ఉంది.  టీవీలలో, పత్రికలలో వచ్చింది.  హౌస్ అడ్జర్న్ చేయండి.  అందరినీ పిలవండి, మాట్లాడదాము.  తర్వాత మళ్లీ సమావేశం అవుదాము.  దాని వల్ల మంచి సంకేతాలు పంపిస్తుంది.  ఇట్లా కాకుండా అధికార పక్షంలో మీరు చూశారు.  వాళ్లు ఒక రిపోర్టు ఇస్తామన్నారు.  మీరు ఎంక్వయిరీకి ఆర్డరు చేశామన్నారు. ఏది వాస్తవం?  ఇది చర్చిస్తే మంచి ఆలోచనలు వస్తాయి.

మిస్టర్ స్పీకర్ :– నర్సింహయ్యగారూ,  అడ్జర్నుమెంటు మోషను డిస్‌ఎలవ్ అయినాక అందరు ఫ్లోర్ లీడర్సు, అపోజిషన్ లీడర్సు, గవర్నమెంటు నుంచి అవకాశం ఎందుకు ఇచ్చానంటే, I have expressed myself very clearly about this issue. మీరిచ్చిన అడ్జర్నమెంటు మోషన్ ఎందుకు డిస్‌ఎలవ్ చేశాను,  subsequently what has been done earlier and

what action will be initiated.. ఇది అంతా వివరించిన తర్వాత ఇది అసెంబ్లీ ప్రిమైసెస్‌లో, ఇది స్పీకరు పరిధిలో ఉంటుంది కాబట్టి, ఫరదర్‌గా దీనిని స్ట్రెంగ్దెన్ చేయడానికి మీరు సలహాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మీకు అవకాశం ఇస్తున్నాను. దయచేసి, సబ్జెక్టు లోకి వెళ్లకుండా స్ట్రీమ్‌లైన్ చేయడానికి ఫ్లోర్ లీడర్సు మీటింగు పెడుతున్నాను and by that time, the Government would also give its report and the same can be discussed.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- అధ్యక్షా, నేను సబ్జెక్టులోకి వెళ్లను. తమరిచ్చిన కేటగారికల్ ఒపీనియన్ చాలా బాగుంది. కాని దాని తర్వాత దురదృష్టవశాత్తు సభలో జరిగిన అంశానికి సంబంధించి, పాయింట్‌వైజ్‌గా ప్రతి ఇష్యూ టు ఇష్యూ మీరు చెప్పేక, భేషజాలకు పోమని చెబుతూ, ఒక దళితునికి జరిగిందన్న దాని మీద నాకు అభ్యంతరం ఉంది. మీరే దళితుల్ని ఉద్ధరించినట్లు, మిగతా వాళ్లు కాదన్నట్లూ. నేనందుకు ఒప్పుకోడానికి సిద్ధంగా లేను. అంబేద్కర్ విగ్రహం వద్ద దళితుల్ని పశువుల్ని బాదినట్లు బాదిన పెద్దలు ఇప్పుడిలా మాట్లాడటం న్యాయం కాదు. అక్కడున్న పరిస్థితులను బట్టి ఫ్లోర్ లీడర్సు అందరమూ కూడా మాట్లాడుతున్నాము. మరి కొన్ని విషయాలలో సంఖ్య అంటున్నారు. ఒక విషయం గమనించాల్సిన అవసరం ఉంది.

శ్రీ నాగం జనార్దనరెడ్డి :- మీరు సపోర్టు చేస్తున్నారా?

శ్రీ నోముల నర్సింహయ్య :- పాపం, సింహాద్రి గారి గురించి వీరి ఒక్కరికే తెలిసినట్లు, అక్కడున్న వారికి ఎవరికీ తెలియనట్లు. అక్కడ బాధితుల్ని అడిగితే చెబుతారు. ఎందుకు మాట్లాడతారు? అక్కడి వాళ్లు సుప్రీం కోర్టుకు, హైకోర్టుకు వెళ్లారు. They are not obeying. ఏం కథలు చెబుతారు? ఆలోచించి మాట్లాడండి. దళితుల గురించి మాట్లాడకండి. దళితుల గురించి మేము పోరాడుతున్నాము. దళితులను ఊచకోత కోసిన ఘన చరిత్ర తమరిది. దయచేసి దళితులని వాడుకోకండి. సమస్యని సమస్యగానే చూద్దాము. మరొకటి కాదు. జరిగిన సంఘటనకు సంబంధించి సభా సమయాన్ని వృధా చేయకుండా తమరు చెప్పినట్లు తమరిచ్చిన అంశాల ప్రకారం మాట్లాడించండి. జరిగిన సంఘటనకు మేము విచారం వ్యక్తం చేస్తున్నాము. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) :- అధ్యక్షా, నిన్న శాసన సభ ప్రాంగణంలో జరిగిన సంఘటన విచారకరమైనదని, బాధాకరమైనదని మీరు కూడా వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా చేశారు. శాసనసభ హుందాతనంగా నడవాలి. ప్రజల సమస్యలు అనేకం ఉన్నాయి. వాటిని అన్నింటినీ చర్చించుకోవాలి. మీరు వెంటనే ఫ్లోర్ లీడర్సును సమావేశానికి పిలిచి, క్షుణ్ణంగా చర్చించి, ఈ సంఘటన పూర్వాపరాలు ఎందుకు జరిగిందో, జరగాల్సిన అవసరం ఏమిటో, ఎవరి తప్పు ఉందో చూసి, సరైన చర్య తీసుకుని బాధితులకు న్యాయం చేయాలి. శాసనసభ ప్రాంగణంలో ఇటువంటి సంఘటన జరిగినందుకు మా పార్టీ తరఫున విచారం వ్యక్తం చేస్తున్నాము. భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా చూడాలి.

ఉ 9 .00

డా జి . విజయరామారావు(తూఫ్రాన్) ః స్పీకర్ సర్, దళితులపైన సంఘటన జరగడం అనేది ఈమధ్యనే జరిగింది కాదు . నిన్న శాసనసభలో జరిగింది మాత్రం అత్యంత విచారకరమైంది . ఈ శాసనసభ మొత్తం అన్ని వర్గాల నుండి అందరూ కూడా దీనిని ఖండించాల్సిన అవసరం ఉంది . మీరు దీనిపై మీ నిర్ణయం వినిపించారు . అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ సభ్యులు, నాయకులు మరి చాలా ప్రేమ చూపిస్తున్నారు మీరు రెజ్ చేసినందుకు, ఆవరణలో జరిగిన సంఘటన మీరు

ఖండిస్తున్నారు చాలా మంచిదే . అయితే , గతంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి సంఘటనలు శాసనసభలోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అనేకం జరిగినపుడు మీరు ఏ విధంగా ప్రవర్తించారు ? ప్రభుత్వపరంగా మీరు ఏమి చేశారనేది దళిత హృదయాలలో నాటుకు పోయింది . ఈనాడు ప్రతిపక్షంలో ఉన్నందున దళితుల ఆదరాభిమానాలు చూరగొందామని ఇష్యూను గెలికి గిలెకి , సమస్యను బహిరంగం చేసి లబ్ధిపొందుదామని ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా దళితులు, శాసనసభ్యులు అంతా చూస్తున్నారు . గత 10 సంవత్సరాలుగా దళితులపై మీరు ఏ విధంగా స్పందించారు అనేది ప్రజలంతా చూశారు .

ఒక గౌరవసభ్యుడు : దళితుల మీద ఈ రోజు ప్రేమ పుట్టుకుని వచ్చిందా ?

MR. SPEAKER: Don't get distracted.

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, ఒక సంఘటన జరిగిన తరువాత కొంత ఉద్రిక్తత చోటు చేసుకోవడం సహజం . అందులో కూడా శాసనసభ ప్రాంగణంలో దుస్సంఘటన జరిగినందున అందరి మనసు కలత చెందింది . వారిపై ఉన్న ఆరోపణలు గానీ, విచారణలు గానీ అది వేరే భాగం, దానికి ఒక పద్ధతి ఉంది . దానిపై రెండో అభిప్రాయం ప్రసక్తే లేదు . మనుషులు ఇక్కడ దాడిచేయడం అనేది ఎవరూ అంగీకరించే మాట కాదు . నేను చెప్పింది ఒకసారి రికార్డులో చూడండి . నేను ఏమి చెప్పినా మీ అనుమతితో ప్రభుత్వం వైపు నుండి పోలీసులు ఏమీ చేయలేదు అంటే, అలా కాదు పోలీసులు అక్కడే వున్నారు, వారు ఏమిచేశారు, ఏమి జరిగిందనే దానిపై వివరణ తమరు ఆదేశిస్తే ఒక ప్రకటన చేస్తానని అన్నాను గానీ, అధ్యక్షా, వచ్చిన బాధ ఏమిటంటే, మీరు మాట్లాడినప్పుడు అంతా సావధానంగా వింటున్నాము .దయచేసి రెండు చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను . మాకుకూడా మాట్లాడే అవకాశం ఇవ్వండి . ఆ రకంగా సభ నడపాలి గానీ ఆ విధంగా ఏయితే ఎట్లా ? తమను కాదని, తమకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నారు అనే విధమైన వైఖరి, చాలా అనుభవం, అనేక బాధ్యతలు నిర్వహించిన వాళ్లు, రామకృష్ణుడు గారు ఈ రకమైన విధంగా ప్రవర్తించితే ఎట్లా ? వారు మొన్న తమరి ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ, మ్యాచ్ ఫిక్సింగ్ అన్నారు . సభను గౌరవంగా నడపాలనే ఉద్దేశ్యంతో సభాపతి మీద డైరెక్ట్‌గా ఆరోపణలు చేసినా నోరు మెదపకుండా కూర్చున్నాము . ఏదో ఒక మాట అన్నాడు, ఆయనే ఆలోచిస్తాడు, అని మేము ఎవరం మాట్లాడకపోయినా, ఆయన ప్రవర్తన గురించి పేపర్లలో రాశారు .

MR.SPEAKER: I have already called for the Floor Leaders' meeting.

శ్రీ కె రోశయ్య : ఇంకొక మాట ఏమన్నారు అంటే, శాసనసభ వ్యవహారాల మంత్రి, మామీద ఒక మాట అన్నారు . నేను ఓపిక చచ్చి మీ ప్రవర్తన చూచిన తరువాత గౌరవనీయ మిత్రులు జనార్ధన రెడ్డిగారు రావడం రావడమే ఎంట్రెన్స్ నుండి గట్టిగా కేకలు వేయడం ఇక రెండో పనిలేదు ... ఏయ్ ... ఏమిటి ? అని . ఏమిటి పద్ధతి ? ప్రతిపక్ష నాయకుల దృష్టికి ఒక విషయం తమ అనుమతితో తెస్తున్నాను . అన్ని పేపర్లు రిపోర్టు చేశాయి .

MR.SPEAKER: As the Speaker, I have accepted on that.

శ్రీ కె రోశయ్య : ఒకానొక వ్యక్తి మా రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని అన్నామని టివిలో వచ్చిన వార్తలు చెప్పారు . వారు మాట్లాడిన దానిని కూడా విచారిస్తామని చెప్పాము . ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి, కేకలు, అరుపులతో ఆ ప్రాంతం .....

( ఇంటరప్షన్ )

మీరు పత్రికలలో చూపిస్తే మేము చదవాలా ? మీరు టివిలోచూచామని చెప్పినవి మేము వినాలా ? మేము ఒక మాట మాట్లాడితే మీకు వినే ఓపిక లేదా ? దేశం మొత్తానికి మీ ప్రవర్తన , మీరు ఎలా వ్యవహ రిస్తున్నారో అర్థం అవుతోంది . అధ్యక్షా, అరుపుల మధ్య ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది . ఒక దశలో సింహాద్రి తనను కాపాడుకోడానికి టిడిఎల్పి కార్యాలయంలోకి దూరబోగా, అక్కడి సిబ్బంది అడ్డుచెప్పి ఆయనను వెనక్కు పంపారు . రాయలేని విధంగా తీవ్రపదాలతో సిబ్బంది సింహాద్రిని దుర్భాషలాడారు . ఆయనను దూషించడం తగదని లక్సెట్టిపేట శాసనసభ్యుడు దివాకర రావు వారించారు అయినా వినిపించుకోలేదు . చాలా సానుభూతి ఉన్నట్లు , నేను ఒకటి చెబుతున్నాను, ఇది కాంగ్రెస్‌వారు చేసినా, టిడిపి వారు చేసినా ఎవరు చేసినా తప్పు తప్పే . తప్పు పైన తీవ్రంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది . శాసనసభ ప్రాంగణంలో జరిగిన చర్య కాబట్టి స్పీకరుగారి ఆదేశాల మేరకు ఏమి చేయమంటే అది చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది .

MR.SPEAKER: After so doing, I have very categorically stated about that.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు (సిరిసిల్ల)ః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్‌కు సంబంధించిన విషయం మనవిచేస్తున్నాను . ఈ రోజు ఒక సంఘటన జరిగినదాని పట్ల ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం, దానిని తమరు పరిశీలించి నిరాకరించామని చెప్పారు . దానికి సంబంధించిన వివరాలు చెప్పారు . ఆ విషయంలో మనం మోషన్‌లో ఎడ్జర్నమెంట్ ఆఫ్ హౌస్ రిటెన్ బిజినెస్ పక్కనపెట్టి ఇచ్చిన మోషన్‌పై చర్చ జరగాలి . మీరు పక్కన పెట్టారు మోషన్ కాదని అన్నారు . నార్మల్ రిటెన్ బిజినెస్ తీసుకుంటామని అన్నారు . పరోక్షంగా అదే సబ్జక్టు పై, అదే వివరాలు పత్రికలలో వచ్చినదానిపై గౌరవ శాసనసభా పక్షనాయకులు మాట్లాడుతున్నారు . మీరు దీనిపై రూలింగ్ ఇవ్వాలి . మీరు ఎడ్జర్నమెంట్ మోషన్ ఏమిచేశారు ? మిగతా కార్యక్రమాలు లేకుండా ఈ మోషన్ టేకప్ చేస్తున్నారా ? లేక క్లోజ్ చేస్తున్నారా ? దీనిపై మా అభిప్రాయం చెప్పడానికి అవకాశం ఇవ్వండి . దీనిపై దయచేసి రూల్ నెం . 60 పై క్లారిఫికేషన్ ఇవ్వాలి .

ఉ.9.10

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: While disallowing the adjournment motion I made myself very clear. I stated the reasons for that. కారణాలు చూపిస్తూ ఎందుకు డిజ్ అలౌ చేసాను, సబ్‌సీక్వెంట్‌గా ఈ ప్రెమిసెస్‌లో జరిగింది కాబట్టి దానిపైన ఏమి యాక్షన్ తీసుకున్నాము, నార్మలైజ్ చేయడానికి ఏమేమి చర్యలు తీసుకువాలో నిర్ణయించేందుకు గాను అందరు ఫ్లోర్ లీడర్స్‌తో ఒక మీటింగ్ కన్‌వీన్ చేస్తానని చెప్పాను. దీనిపైన సలహాలు ఇవ్వాలని ఫ్లోర్ లీడర్స్‌కు అవకాశం ఇచ్చాను. అవకాశం ఇచ్చిన సందర్భంలో little bit of deviations have come in spite of our repeated requests. డీవియేషన్స్ వచ్చాయి. But nevertheless whatever discussions have come out, ultimately we will take it up in the Floor Leaders' meeting and conclude this matter.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీ సభ్యులే అడిగారు, మీరు ఏమి నిర్ణయం తీసుకుంటున్నారని.

( తిరిగి అంతరాయం )

The matter is closed. మీ పార్టీ సీనియర్ సభ్యులే మీరు ఏమి చేస్తారని అడిగారు, నేను చెప్పాను. చెప్పిన తరువాత కూడా ఈ విధంగా మాట్లాడితే ఎట్లా ? I am going on to the agenda.

DR. N.JANARDHAN REDDY: Sir, you have to come to our rescue.

MR.SPEAKER: I am coming to your rescue. I have come to your rescue already. I have told already. మీరు కూర్చోండి. It is not the way. I am going on to the agenda please.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : ఆయన నా పేరు తీసారు కదా, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి కదా.

మిస్టర్ స్పీకర్ : మీ పేరు తీయడం కాదు, ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించే మాట్లాడడం జరిగింది. The matter is closed. I made it very clear. Anything unparliamentary will be expunged.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : ఆయన నా పేరు తీసారు. నా మనసు గాయపడేలా మాట్లాడారు.

MR.SPEAKER: We will take it up. I will take it up in the Floor Leaders' meeting. I have given a ruling. This is not the way. I have already come to your rescue. I have already said that if anything unparliamentary is there, it will be expunged. Please sit down. మీ సీనియర్ సభ్యులు రాజేశ్వర రావు గారు అడిగారు, I have expressed my opinion and said that the matter is closed. Please sit down.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : సర్, ఆయన నా పేరు తీసారు.

MR.SPEAKER: You have to advise your member. This is not the way.

DR.N.JANARDHAN REDDY: Sir, please allow me to speak.

MR.SPEAKER: I have already said. If there is anything unparliamentary, it will be expunged.

DR.N.JANARDHAN REDDY: Let him aplogize.

మిస్టర్ స్పీకర్ : ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో మాట్లాడదాము. మీకు ఇంకేమి కావాలి ? What is unparliamentary will be expunged. రామకృష్ణుడు గారూ, ప్లీజ్, ఆయనను కూర్చోమని చెప్పండి.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : వారు నా మీద పర్సనల్ అలిగేషన్స్ చేసారు.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పిన తరువాత నేను వెంటనే I have made it very clear. Whatever unparliamentary expressions are there, they will be expunged.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

I made myself very clear. I said very clearly that if anything unparliamentary is there, that will be expunged. అన్‌పార్లమెంటరీగా ఏమి మాట్లాడినా నేను ఎక్స్‌పంజ్ చేస్తాను.

( డా. ఎన్.జనార్ధన రెడ్డి చే తీవ్ర అంతాయం )

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

డా. ఎన్.జనార్ధనరెడ్డి : గౌరవనీయులైన లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ నేను వచ్చినప్పటి నుంచి ఎట్లా నడుస్తున్నాను నేను ఏ విధంగా లోపలకి వచ్చాను అనేది ఆయన నటించారు. నటించేందుకు కాదు మనం ఈ హౌజ్‌లోకి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను గురించి డిస్కస్ చేయడానికి మాత్రమే మనం ఇక్కడకు వచ్చాము. కాని ఆయన కించపరిచే విధంగా మాట్లాడారు. ఆయన అన్న మాటలను వాపసు తీసుకోమని చెప్పండి. ఏమైనా అంటే ఆయన 10 సార్లు మా సంఖ్యను గురించి మాట్లాడతారు. సంఖ్యకు భయపడి రాజకీయం చేయడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అది మీ విజ్ఞతకే ఒదిలిపెడుతున్నాను.

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నాకొక అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: Now we are going on to the agenda please. You may express in the Floor Leaders' meeting. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌కు నేను పిలుస్తాను, అప్పుడు మాట్లాడుదురు గాని, కూర్చోండి. I have taken opinion wherever I felt to do so. You will also get a chance please. గతంలో అట్లా ట్రీట్ చేసారు, దానికి కొన్ని నిబంధనలు వున్నాయి, కొన్ని లిమిటేషన్స్ వున్నాయి. ప్లీజ్, కూర్చోండి. I will call you to the Floor Leaders' meeting.

( తిరిగి అంతరాయం )

నేను క్లియర్‌గా నా ఒపీనియన్‌ను ఎక్స్‌ప్రెస్ చేసాను కదా. మీరు కూర్చోండి కిషన్‌రెడ్డి గారూ. I will call you to the Floor Leaders' meeting. Try to understand.

శ్రీ పి.జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. నిన్న ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సింహాద్రి గారు ఇక్కడకు రావడం జరిగింది. వారితోపాటు, ఆయన సస్పెండ్ చేసిన కొంతమంది ఉద్యోగులు వున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడే సింహాద్రి గారు మొట్టమొదట నాగార్జున యూనివర్సిటీ వి.సి.గా పనిచేయడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్, సబ్జక్ట్‌లోకి వెళ్లకండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : నిన్న అసెంబ్లీ ప్రాంగణంలో ఆ సంఘటన ఎందుకు జరిగింది, ఎందుకు అంత ఉద్రిక్తత కలిగింది అనేది చూడాలి.

MR.SPEAKER: It pertains to the Assembly. So I have allowed so that it will be regulated. Kindly bear with me. That will be discussed in the Floor Leaders' meeting.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : ఆ సంఘటన వెనకాల ఎవరున్నారు, సస్పెండ్ చేసినపుడు వున్న ముఖ్యమంత్రి గారు ఎవరు, సస్పెండ్ అయిన ఉద్యోగులలో దళితులు ఎంతమంది వున్నారు అనేది ఎంక్వైరీ చేయాలి.

( మైక్ కట్ చేయబడింది )

(అంతరాయం )

MR.SPEAKER: Please sit down. I am getting on to the agenda. Members who have not taken an oath/affirmation will make and subscribe an oath or affirmation.

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

(The names of Sri Kudupudi Chittabbai, Smt.M.Parvathamma, Sri P.Shankar Rao and Smt.V.Sunitha Laxma Reddy were called by the Secretary to Legislature, with no response from them)
ఉ.9.20

## సంతాప ప్రతిపాదనలు

MR.SPEAKER: 1. This House places on record its deep sense of sorrow at the demise of Sri K.Gangaram, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys is deep sense of sympathy to the members of the bereaved family.

Sri K.Gangaram represented Buggaram Constituency, Karimnagar District during 1983-85 in Andhra Pradesh Legislative Assembly. He worked as a member of Rykal village Panchayat. He worked enormously for the development of downtrodden people and for the development of his Constituency.

He died on 7th July, 2003. He was 63 years old.

2. This House places on record its deep sense of sorrow at the demise of Sri P.Suryanchandra Rao, former Member of the Andhra Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri P.Suryachandra Rao was elected from Aalampuram Assembly Constituency of West Godavari District in 1952. He worked as Deputy Speaker from 1952-54. He was nominated as a member to the Andhra Pradesh Legislative Council in 1962 and served as its Member till 1972. He served as a Member of academic Council, Andhra University. He contributed a lot for the development of Arts and Culture in the State.

He died on 17th January, 2004. He was 95 years old.

3. This House places on record its deep sense of sorrow at the demise of Sri Nerella Raja, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri Nerella Raja represented Eluru Constituency of West Godavari district in Andhra Pradesh Legislative Assembly during 1989-94. He served as a Member of Sahitya Mandali and Thyagaraya Gana Sabha. He also served as a Member of Federation of Indian Chamber of Commerce and Industries, New Delhi and was a Member in the Advisory Committee for Government hospitals. He did a lot of service for the development of his Constituency.

He died on 20th February, 2004. He was 75 years old.

4. This House places on record its deep sense of sorrow at the demise of Sri C.V.K.Rao, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri C.V.K.Rao has participated actively in freedom struggle. He represented Kakinada Assembly Constituency of East Godavari district during 1952-54, 1967-72 and 1972-78. He served as a member in Royal Economic Society in England. He served as a Senate Member of Andhra University in 1952. He worked as Chairman of Municipal Council of Kakinada from 1952-56. In recognition of his services he was felicitated with Tamra Patra. He did a lot of service for the development of his Constituency.

He died on 26th March, 2004. He was 92 years old.

5.This House places on record its deep sense of sorrow at the demise of Sri G.Siva Shankara Reddy, former Member of the Andhra Legislative Assemb y and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri G.Siva Shankara Reddy represented Hindupur Constituency of Ananthapur district during 1952-55. He paid special interest towards ryots and their problems. He did a lot of service for the development of his Constituency.

He died on 14th April, 2004. He was 85 years old.

6. This House places on record its deep sense of sorrow at the demise of Sri G.Gaddenna, former Member of the Andhra Pradesh Llegislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri G.Gaddenna was elected from Mudhole Assembly Constituency of Adilabad district in 1967, 1972, 1978, 1983, 1989 and 1999 elections. He served as a Minister for B.C.Welfare in the Cabinet of Sri Kotla Vijaya Bhaskar Reddy. He served as a Member of Agicultural Marketing Committee and also as Chairman of Basara Saraswathi Temple Trust Board. He served as a Member of the Public Accounts Committee, Privileges Committee and Committee on Ethics. He rendered laudable service for the upliftment of the downtrodden.

He died on 20th April, 2004. He was 74 years.

7. This House places on record its deep sense of sorrow at the demise of Si K.Bhaskara Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Sri K.Bhaskara Rao represented Achanta Assembly Constituency of West Godavari district during 1983-84. He worked as Secretary for S.C. and S.T. employees Welfare Association of Food

Corporation of India. He served as Joint Secretary in Andhra Pradesh S.C. and S.T.Welfare Association. He contributed a lot for the development of his Constituency and downtrodden people.

He died on 25th April, 2004. He was 57 years old.

We shall observe two minutes silence as a mark of respect to the departed souls.

(The House then observed silence nem con for two minutes)

ఉ.9.30

## భారీ నీటిపారుదల శాఖామంత్రి వివరణ

MR.SPEAKER: There is a Statement from the Government. Now, Minister for Major Irrigation will make a Statement.

శ్రీ పి. లక్ష్మయ్య :- వ్యవసాయ రంగంలోని శీఘ్ర ప్రగతి, గ్రామీణ ప్రాంతాలలోని రైతులు భూమిలేని నిరుపేదల జీవన అవకాశాలను పెంపొందించటానికి గణనీయంగా తోడ్పడుతుందని మా ప్రభుత్వం గుర్తిస్తుంది. మనదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన వ్యవసాయ రంగం నుండి లభించే సహాయంతో తోడ్పడుతుందని ఎంతగానో నిరూపితమయింది. క్షేత్ర మరియు క్షేత్రేతర, సర్వీసు రంగాలలో పెరుగుదలను శీఘ్రంగా విస్తృత పరచే నిమిత్తం సాగునీటి రంగంలో అధిక, నిరంతర పెట్టుబడుల ప్రభావాన్ని మన రాష్ట్ర అభివృద్ధి చరిత్ర చాటిచెబుతున్నది. ఆధునిక భారత దేశ దేవాలయాలుగా పేర్కొనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులపై లోగడ మా ప్రభుత్వం పెట్టిన పెట్టుబడిల ఫలితాన్ని మన రాష్ట్రం పొందుతూ వుంది. సాగునీటి రంగానికి ప్రాధాన్యత కల్పించి ఆంధ్ర ప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలను శాశ్వతంగా అభివృద్ధి పరచటానికి దారిచూపె ఈ అనుభవమే మా ప్రభుత్వానికి ప్రేరణ కలిగిస్తున్నది. ఈ నేపద్యంలో వెనుకబడిన ప్రాంతాలు, అనావృష్టి పీడిత ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి గణనీయంగా ఎక్కువ ప్రాంతాలలో వ్యవసాయానికి సాగునీటిని కల్పించుటానికి వీలుగా సాగునీటి మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను గణనీయంగా పెంచటానికి మా ప్రభుత్వం కట్టుబడివుంది.

ఆంధ్ర ప్రదేశ్ మూడు పెద్ద నదీ వ్యవస్థలు అంటే గోదావరి, కృష్ణా, పెన్నారు మరో 37 ఇతర చిన్న నదులు వున్న రాష్ట్రం. కృష్ణా, పెన్నారు నదుల నీటి వినియోగం సంతృప్తికరంగా వున్నప్పటికీ గోదావరి నదీజలాల వినియోగం 50 శాతం కంటే తక్కువగా వుంది. అన్ని నదుల జలాలను వినియోగించుకోవటానికి మా ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. కార్యాచరణ ప్రణాళిక ద్విముఖ వ్యూహాన్ని అనుసరిస్తుంది. మొదటిది, అనేక ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది కాని అవి వివిధ దశలలో అమలుకు నోచుకోకుండా పడివున్నాయి. ఈ ప్రాజెక్టులపై పెట్టుబడులు అతి తక్కువ స్థాయలలో వుండడం వల్ల, గతంలో ఈ ప్రాజెక్టుల ప్రగతి సంతృప్తి కరంగా లేదు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని చెప్పుకోతగ్గమేరకు సాధిస్తేనే తప్ప, ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఉద్దేశించిన ప్రయోజనాలు సమీప భవిష్యత్తులో ఉపయోగంలోకి రావు. అవసరమయిన నిధులను సమకూర్చడం ద్వారా, వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వీలుగా వీటి నిర్మాణం పురోగతిని పెంచాలని నా ప్రభుత్వం కృత నిశ్చయంతో, కట్టుబడి వుంది. ఈ దిగువ పేర్కొన్న ప్రాజెక్టుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, గణనీయంగా, పెట్టుబడులను పెంచి, వచ్చే రెండు సంవత్సరాలలో వాటిని పూర్తి చేయాలనుకుంటున్నాం.

1. వంశధార రెండవ స్టేజీ మొదటి దశ.
2. తాడిపూడి ఎత్తిపోతల పథకం.

3. పుష్కరం ఎత్తిపోతల పథకం
4. తెలుగుగంగ ప్రాజెక్టు
5. సోమశిల ప్రాజెక్టు
6. గోదావరి ఎత్తిపోతల పథకం (దేవాదుల ఎత్తిపోతల పథకం)
7. అలిసాగర్ ఎత్తిపోతల పథకం
8. గుత్పా ఎత్తిపోతల పథకం.

ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత, వచ్చే రెండు సంవత్సరాలలో, 0.925 లక్షల ఎకరాలను స్థిరీకరించడంతో పాటుగా 10.94 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు సాగునీటి సదుపాయాన్ని కల్పించడం జరుగుతుంది.

రాబోయే 5 సంవత్సరాలలో ఈ క్రింద వివరించిన 18 ప్రాజెక్టులను పూర్తి చేయడమవుతుంది.

1. తోటపల్లి బ్యారేజీ
2. జంఝావతి
3. పులిచింతల ప్రాజెక్టు
4. గుండ్లకమ్మ ప్రాజెక్టు
5. రామతీర్థం బ్యాలెన్సింగు రిజర్వాయరు
6. గురు రాఘవేంద్ర ఎత్తిపోతల సాగునీటి పథకం
7. కె.సి. కాల్వ ఆధునికీకరణ ప్రాజెక్టు.
8. జి.ఎన్.ఎస్.ఎస్.
9. పి.ఏ.బి.ఆర్. 2వదశ
10. హెచ్.ఎస్.ఎస్.
11. చిత్రావతి బ్యాలెన్సింగు రిజర్వాయరు
12. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టు)
13. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు రెండవ దశ
14. వరద ప్రవాహ కాలువ
15. భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం
16. కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం
17. వెలిగొండ ప్రాజెక్టు
18. నెట్టంపాడు ఎత్తిపోతల పథకం

రానున్న 5 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత 16.69 లక్షల ఎకరాలను స్థిరీకరించడంతోపాటు 30.60 లక్షల ఎకరాలకు అదనపు ఆయకట్టుకు నీరు అందించడమవుతుంది.

17.61 లక్షల ఎకరాలను స్థిరీకరించడంతోపాటు దాదాపు 41.51 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి రానున్న 5 సంవత్సరాలలో పైన తెలిపిన 26 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కావలసిన నిధులను కేటాయిస్తుంది.

రెండవది 3000 టి.ఎం.సి.ల నీరు వినియోగం కాకుండా సముద్రం పాలు అవుతున్నది. అంతర్‌రాష్ట్ర సమస్యలతోపాటు అనేక కారణాలవల్ల ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం వంటి ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. ప్రభుత్వం అట్టి అడ్డంకులను తొలగించి త్వరలో ఈ ప్రాజెక్టులను ప్రారంబించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన మీదట, అత్యంత అవసరమైన 2000 మేగావాట్ల జల విద్యుత్‌ను ఉత్పత్తి చేయటమే కాకుండా 4.40 లక్షల ఎకరాలను స్థిరీకరించి 23.79 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్ధ్యాన్ని కల్పించడమవుతుంది.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఈ ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్న దృష్ట్యా, వీటికి అన్ని అనుమతులు పొంది, సాధ్యమైనంత తొందరగా ఈ ప్రాజెక్టులు ప్రారంభించడంలో ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా అన్ని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ చిత్తశుద్ధితోను, కృతనిశ్చయంతోను, కట్టుబడి వున్నామని పునరుద్ఘాటిస్తున్నాను.

పైన తెలిపిన లక్ష్యాలను సాధించటానికి అదనపు నిధుల సమీకరణ నిస్సందేహంగా క్లిష్టతరమైన అంశం. రాష్ట్ర ప్రణాళిక నిదులను పెంపుదల చేయడంతోపాటు బాండ్లను జారీ చేయడం ద్వారాను, రుణ ఆర్థిక సహాయం ద్వారాను సంస్థాగత ఆర్థిక సహాయం పొందడం ద్వారా కేంద్ర ప్రభుత్వం వద్ద లభ్యంగా ఉన్న ఏఐబిపి వంటి వనరులను పొందడం ద్వారా ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం నూతన విధానాలను అవలంభించదలచుకున్నది.

దర్యాప్తు, అంచనా, నిర్మాణం, నాణ్యత నియంత్రణల పద్ధతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా ఈ బృహత్తర బాధ్యతను నెరవేర్చడం కోసం సాగునీటి శాఖను బాగా సన్నద్ధం చేయడమవుతుంది. సేకరణ ప్రక్రియలలో గొప్ప పారదర్శకత ఉండేటట్లు, జవాబుదారితనాన్ని పటిష్టపరిచేటట్లు చేయడమవుతుంది.

గణనీయమైన రీతిలో ఫలాలను పొందడానికి సాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటుగా రైతుల క్రియాశీలక భాగస్వామ్యంత నీటి వినియోగ సామర్ధ్యాన్ని పెంచి, పంటల వైవిధ్యీకరణను పొంది, ఫార్వర్డ్ లింకేజీల ఏర్పాటుకు సంబంధించిన అవసరాల గురించి కూడ ప్రభుత్వం అవగాహనను కలిగివుంది.

MR. SPEAKER : Please take your seats. The Government has made a statement, as discussed in the Business Advisory Committee స్టేట్‌మెంట్ మంత్రి గారు ఇ చ్చిన తరువాత క్లారిఫికేషన్స్ కానీ, అభిప్రాయాలు తెలపడానికి కానీ సమయం ఇవ్వాలని అనుకొన్నాము. ఈ స్టేట్‌మెంట్‌పై చర్చను ఉ.11.00 గంటలకు ముగిద్దాము. తదుపరి ఎజండాలోని అంశాలపై చర్చిద్దాం. సభ్యులు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, బి.ఎ.సి.లో ఏ ఏ పార్టీల వారికి ఎంతెంత సమయం కేటాయించాలన్నది చర్చించాము. వివిధ పార్టీల నుండి ఒకరు మాట్లాడతారా, ఇద్దరు మాట్లాడతారా అన్నది left to the discretion of the parties. టైమ్ స్పెసిఫై చేసే ఇవ్వండని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, బి.ఎ.సి.లో డెసిషన్ తీసుకున్న పిమ్మట దాన్ని సభలో పెట్టాలి. ఈ రోజు మంత్రి గారు ఈ ఇష్యూ పై స్టేట్‌మెంట్ ఇచ్చారు. బి.ఎ.సి. డెసిషన్ గురించి మాకు తెలియదు.

రెండవది, రఘువీరారెడ్డి గారు సమయం పాటించాల్సిందిగా చెప్పారు. మేము గతంలో వారికి అదే చెపుతూ ఉండేవారం. అప్పుడు రఘువీరారెడ్డి గారు పాటించలేదు. మేజర్ అపోజిషన్ పార్టీకి సమయాన్ని ఎక్కువగా కేటాయించే ఆనవాయితీ ఉంది. ఇక్కడ (అపోజిషన్‌లో) ఉన్న సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : ఏ డిస్కషన్‌పైన ఇచ్చినా ఎజండాలో పెడతాము. Definitely, we will put the decisions taken in the Business Advisory Committee.

SRI CH.RAMCHANDRA REDDY : I am addressing the Hon'ble Minister. గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి గారు అదిలాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తున్నది.

MR.SPEAKER: You have to address the Chair. మీ పార్టీకి అవకాశం వచ్చినప్పుడు definitely I will give you an opportunity.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు గౌరవనీయులైన భారీ నీటిపారుదల శాఖామాత్యులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంట్లో కొత్తదనమేమీ లేదు. మొన్న గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన విషయాలు మాత్రమే దీంట్లో పొందుపరిచారు. దాదాపు రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని వంశధార రెండవ స్టేజి మొదటి దశ, తాడిపూడి ఎత్తిపోతల పథకం, పుష్కరం ఎత్తిపోతల పథకం, తెలుగుగంగ ప్రాజెక్టు మొదలైన వాటి గురించి చెప్పారు. వీటి నిమిత్తం మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే టెండర్లను పిలవడం జరిగింది. ఇది కూడా వెనుకబడిన ప్రాంతాల్లో నెట్టెంపాడు, భీమ, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లను రెండు సంవత్సరాల్లో పూర్తి చేసే అవకాశం ఉంది. వాటిని కూడా వెనుకబడిన ప్రాంతాల ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.
ఉ.9.40

గోదావరి జలాలలో 3 వేల టి.ఎమ్.సి ల నీరు నిరుపయోగం అవుతోందని, సముద్రం పాలవుతోందని చెబుతున్నారు. కానీ కేవలం చివరకు ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం అని ముందుకు సాగలేదని మెన్షన్ చేశారు. కానీ దానికి వారు ఏ విధమైన ప్రణాళిక తయారు చేస్తున్నారు. ఏ విధంగా వారు ప్రణాళికా భద్ధంగా చేస్తున్నారన్న విషయమై ఎలాంటి సూచనలు చేయలేదు. కాబట్టి వాటి గురించి ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుని గోదావరి జలాలను సద్వినియోగం చేసుకో వలసిన అవసరం ఉంది. అందుకుగాను మా ప్రభుత్వం గతంలో ఎన్నో మీటింగ్‌లు పెట్టి, అఖిల పక్ష సమావేశాలు జరిపి ప్రయత్నాలు చేయడం జరిగింది. నీటిని వినియోగించు కోవడం కోసం కృషి చేయ వలసి ఉందని తెలియజేస్తున్నాను.

ఇక మిగిలిన ప్రాజెక్టులన్నిటినీ మెన్షన్ చేశారు. గతంలో కూడా మేము వీటిని గురించి పని చేశాము. ఈ నాడు ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలంటే వనరులు అవసరం . ఈ నాడు వారు తెలిపిన ప్రాజెక్టలన్నింటికీ గతంలో మేము చేశాము. ఈనాటి ముఖ్య మంత్రి గారు గతంలో రాయలసీమలో పాద యాత్ర చేస్తున్నప్పుడు 1985 సంవత్సరంలో ఈ ప్రాజెక్ట్ లన్నింటినీ పూర్తి చేస్తామని ఎన్నో వాగ్దానాలు చేశారు. కానీ వారు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ విషయాన్ని వారు పూర్తిగా విస్మరించారు. ఎలాంటి ప్రాజెక్టునూ చేపట్టలేదు. గతంలో మాదిరి కాకుండా ఈ సారి వాళ్లు ప్రాజెక్ట్‌లు అన్నినిటినీ పూర్తి చేస్తామంటున్నారు. సంతోషం . ఏదో పబ్లిక్ మీటింగ్‌లో మనం స్పీచ్ ఇవ్వడమే కాకుండా ఏ విధమైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నారో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ( అంతరాయం ) కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు జోరుగా సాగుతున్నాంలు. కావాలంటే వెళ్లి చూడవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ విషయమై ఈ రాష్ట్రంలో మనం అందరం కలిసి ప్రాజెక్ట్‌లను పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. వాటిని ప్రారంభం చేసింది మేమే. ఒక వేళ మీరు వాటిని గురించి చర్చిద్దామంటే అందుకు మేము సిద్ధంగా ఉన్నాము. 1989 సంవత్సరం నుంచి 1994 సంవత్సరం వరకు కేవలం రూ. 2,400 కోట్లు మాత్రమే మీరు ఖర్చు పెట్టారు. అలాంటిది మీరు ఈ నాడు ఏ విధంగా ఈ 26 ప్రాజెక్ట్‌లను పూర్తి చేయబోతున్నారు? వాటిని పూర్తి చేయడానికి ఏ విధమైన ప్రణాళికతో, ఏ విధమైన ఐడియాతో ఉన్నారు? ఏ బడ్జెట్‌లో ఎంత ఉంది? బడ్జెట్‌ను ఎంత ఎక్కువ చేస్తారు? ఏ విధంగా చేస్తారు? మీరు ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో ఏమైనా చర్చించారా? ఏమైనా గైడ్‌లైన్స్ పెట్టుకుని వాటికి అనుగుణంగా చర్చించారా అన్న విషయాలను తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా బాండ్స్ విషయమై తమరు అన్నారు. దానిని ఎంతవరకు మీరు సమకూర్చుకోగలుగుతారు? ఎంత అన్నది ఇక్కడ మెన్షన్ చేయలేదు. ఏదో చెప్పారు. వీటి ద్వారా ఏమి చేస్తారు? నాబార్డ్ అన్నారు. మీరు ఈ విషయమై ఎవరితో చర్చించారు? వారు ఏమన్నారు? మీరు నాబార్డ్ ద్వారా ఎంత సమకూర్చుకోగలుగుతారు? అదే విధంగా ఎల్.ఐ.సి గురించి చెప్పారు. మనం ఈ ఎల్.ఐ.సి గుంంచి పేపర్స్‌లో చూశాము. దాని ద్వారా లోన్స్ సమకూర్చుకుంటాం అన్నారు. ఎవరితో చర్చించారు? ఎల్.ఐ.సి ద్వారా లోన్స్ తీసుకుని మీరు దేనిని చేస్తారు? ఆ విషయాలను పూర్తిగా సభముందు ఉంచవలసిన అవసరం ఉందని తెలియ జేస్తున్నాను.

అదే విధంగా ఎక్స్‌టర్నల్ ప్రాజెక్ట్స్‌కై ఎంతవరకు ఫైనాన్స్ సమకూర్చుకుంటున్నారు? ఆ విషయమై ఎవరితో ఏమి చర్చించారు? ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఏమైనా లిమిటేషన్స్ ఉన్నాయా? వాటి గురించి కూడా సమగ్రంగా సభకు తెలియ జేయవలసిన అవసరం ఉంది.

ఈ సారి మీరు బడ్జెట్‌లో చాలా వాగ్దానాలు చేస్తున్నారు. ఇరిగేషన్‌కై మీరు బడ్జెట్ పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. మరి మీరు ఎంతవరకు పెంచగలుతారు? ప్రాజెక్ట్‌లు పూర్తి కావాలంటే గతంలోలా, అంటే 1989-94 సంవత్సరాలలో లాగా మీరు నెగ్లెక్ట్ చేస్తే సరిపోదు. ఇరిగేషన్ విషయంలో మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ఇప్పుడు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ అది ముందు రోజులలో ఎంత శ్రద్ధ తీసుకున్నారన్నది అందరికీ తెలుస్తుంది. (అంతరాయం )

మేము శ్రద్ధ తీసుకున్నాము. కావాలంటే మీ ప్రభుత్వాన్ని వైట్ పేపర్‌ను పబ్లిష్ చేయమని చెప్పండి. మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు వైట్ పేపర్ పబ్లిష్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. మేము చర్చిస్తాము. మా ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల మీద స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఆ స్టేట్‌మెంట్ ఇక్కడ లేదు. మేము చేస్తామన్న దాని మీద వారు ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మా ప్రభుత్వం ఏమి చేసిందో వైట్ పేపర్ మీరు పబ్లిష్ చేయండి. మేము తప్పకుండా చర్చిస్తాము. చర్చించడానికి వెనుకకు పోము. దాదాపు 9 సంవత్సరాల కాలంలో ప్రాజెక్టల నిమిత్తం రూ. 10,286 కోట్లను మేము ఖర్చు పెట్టాము. కానీ మీరు 1989-94 సంవత్సరాల కాలంలో రూ. 2,400 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్న విషయాన్ని ఒకసారి మీకు గుర్తు చేస్తున్నాను. ఈ రోజు 8 ప్రాజెక్ట్‌ల గురించి వారు చెప్పారు. ఇంకా కొన్ని ప్రాజెక్ట్‌లను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అంటున్నారు.

అధ్యక్షా, ఏ ప్రాజెక్ట్, ఏ సంవత్సరం, ఎంత శాతం, ఏ ఇన్‌స్టిట్యూషన్ ద్వారా, ఏ బడ్జెట్ నుండి మీరు నిధులు ఇస్తున్నారో మీరు చెప్పాలి. గవర్నర్స్ స్పీచ్‌లో ఇప్పుడు వారు చెప్పిన వాటిని గురించి మెన్షన్ చేశారు. మరి ఇప్పుడు ఈ రెండు రోజులలోనే మళ్లీ ఇక్కడ దీనిని పెట్టవలసినంత తొందర ఏమి వచ్చింది? ఒకవైపు గవర్నర్ గారి ప్రసంగంలో దీనిని గురించి చర్చించవలసి ఉండగా ఈ నాడు ఏ పర్టిక్యులర్స్ లేకుండా ఇక్కడ ఎందుకు పెట్టవలసి వచ్చింది? మొన్నటి గవర్నర్స్ స్పీచ్

తర్వాత ఈ రెండు రోజులకి ఏమైనా డెవెలెప్‌మెంట్స్ వచ్చాయా? ఏ ఇన్‌స్టిట్యూషన్స్‌తో మీరు మాట్లాడారు? కేంద్ర ప్రభుత్వంతో ఏమైనా మాట్లాడారా? గవర్నర్స్ స్పీచ్‌లో ఇది ఉండగా ఈ రోజు దీనిని ఇక్కడ పెట్టవలసి నంత తొందర ఏమి వచ్చింది?

గవర్నర్స్ స్పీచ్‌లోని 14 వ పేజీలో " My Government is committed to complete, in the next five years, all the on-going Major Irrigation Projects. Projects taken up with external assistance such as SRBC (Srisailam Right Branch Canal) will be completed by June, 2004 and KC Canal Modernisation Project by 2006. Other ongoing projects such as Thotapalli Barrage, Janjhavati Project, Vamsadhara Stage-II, Pulichintala Project, Gundlakamma Project, Ramatheertham Reservoir, Somasila Project, Telugu Ganga Project, KC Canal Modernisation Project మొత్తం 26 ప్రాజెక్ట్‌లు గవర్నర్ గారి ప్రసంగంలో మెన్షన్ చేశారు. రెండు రోజులలో ఏమైనా డెవెలప్‌మెంట్స్ జరిగాయా? ప్రభుత్వం ఇంత తొందరగా స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చిందో మాకు అర్థం కావడం లేదు.

మంత్రి గారిని, ముఖ్య మంత్రి గారిని నేను అడుగుతున్నాను. తమరు రెండు ప్రాజెక్ట్‌లను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఏ ప్రాజెక్ట్‌కు ఎన్ని నిధులు ఏ విధంగా ఇవ్వడం ద్వారా రెండు సంవత్సరాలలో వీటిని పూర్తి చేయబోతున్నారు? మీరు తీసుకోబోతున్న యాక్షన్ ప్లాన్ ఏమిటి? ఏ ఏ ప్రాజెక్ట్‌లకు, ఎంతెంత నిధులు, ఏ విధంగా పెట్టబోతున్నారు? దేనికి ఎక్కడ నుండి ఎంత ఎలకేషన్ తీసుకు రాబోతున్నారు ? వాటిని గురించి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదేదీ లేకుండా గవర్నర్స్ స్పీచ్ కాపీ ఒక దానిని మళ్లీ ఇక్కడ స్టేట్‌మెంట్‌గా ఇవ్వడం బాగోలేదు. నిన్న మేము దీని గురించి అడిగాము. కానీ మాకు అవకాశం ఇవ్వలేదు. రైతుల ఆత్మహత్యల గురించి అడిగాము. ఎమెర్జెన్సీ విషయమై మేము అడిగాము. దానికంటే ఈ విషయానికి అంత ప్రాధాన్యం ఉందా? కాబట్టి మీరు ఏ ఏ ప్రాజెక్ట్‌లకు ఏ సంవత్సరానికి ఎంతెంత ఎలకేషన్ , ఏ విధంగా చేస్తున్నారు? 5 సంవత్సరాలలో ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామన్నారు. దానికి మీ ప్రణాళిక ఏమిటి? దానిని చెప్పవలసిన అవసరం ఉంది. What is your Action Plan? వాళ్లు అర్థం చేసుకోలేని పరిస్థితి, చాలా తొందరలో ఉన్నారు.

ఉ.9.50

గతంలో ఆల్‌మట్టి విషయంలో రాజశేఖరరెడ్డిగారు మీరు ఎందుకు ఔట్‌సైడ్ సెటిల్‌మెంటు చేయరని అడిగారు. ఈ నాడు కర్నాటక, మహరాష్ట్ర, కేంద్రంలో కూడా కాంగ్రేస్ ప్రభుత్వాలు ఉన్నాయి, ఇప్పుడు కృష్ణా జలాలు గురించి మీరు ఎందుకు ఔట్‌సైడ్ సెటిల్‌మెంటు చేయరు? మీ దగ్గర ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? గతంలో వారు చేసింది దాని గురించి ఆలోచిస్తారా అని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ఆల్‌మట్టి విషయంలో కాంగ్రేస్‌కు మిత్రపక్షమైనటువంటి టిఆర్‌ఎస్ వుంది. వారు మా జిల్లాకు వచ్చారు, ఆల్‌మట్టి ఎత్తు పెంచుతాము గ్రానిటి ద్వారా మీకు నీరు ఇస్తామని చెప్పినారు. ఇవాళ ప్రభుత్వంయొక్క స్టాండ్ ఏమిటో తెలియాల్సిన అవసరం వుంది. గత రెండు సంవత్సరాల నుంచి తీవ్రంగా కృష్ణానదిలో నీటి కొరతవలన గత సంవత్సరం కృష్ణాడెల్టాకు సకాలంలో నీరు అందించలేని పరిస్థితి వచ్చింది. ఇదే టిఆర్‌ఎస్ మహ బూబ్‌నగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఆల్‌మట్టి ఎత్తు పెంచుతాము అంటారు. ఇక్కడకు వచ్చిన తరువాత...............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: విజయరామారావుగారు మీకు మాట్లాడే అవకాశం వస్తుంది అప్పుడు మీ స్టాండ్ ఎక్స్‌ప్లయిన్ చేయండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, వీరు ఎన్ని ప్రాజెక్టులు చేపట్టినా కల్వకుర్తి, బీమా, ప్రాజెక్టులు చేపట్టినా, జూరాల పూర్తి చేసినా ఆర్డిఎస్ కెనాల్ తెచ్చాను. నేను మంత్రిగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాకు ఏమి అన్యాయం చేయలేదు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఇరిగేషన్ ప్రాజెక్టులు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. మేము ఎన్నడు కూడా నెగ్లెట్ చేయలేదని చెప్పి మనవిచేస్తున్నాను. టి ఆర్‌ఎస్ నాయకులు మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచుతామని అంటున్నారు, నల్గొండ జిల్లాకు వచ్చినప్పుడు ఎందుకు నీరు ఇవ్వడం లేదని

అంటున్నారు. ఇవాళ ఈ విధంగా ద్వంద నైఖరిని అవలంబిస్తున్నారు. కాంగ్రేస్ పార్టీ వాళ్లు కృష్ణా జిల్లాకు వచ్చినప్పుడు ఒకటి మాట్లాడుతారు, నల్గొండ జిల్లాకు వచ్చినప్పుడు ఒకటి మాట్లాడుతారు, కర్నూలు జిల్లాకు వచ్చినప్పుడు ఒకటి మాట్లాడుతారు, కాంట్రడిక్టరీగా మాట్లాడతారు. ఏదన్నా అంటే రాజకీయం అంటారు. అవును ఈ నాడు మాకు మాట్లాడే హక్కు వుంది. ఎక్కడ ఏది మాట్లాడినా అదే మాట్లాడతావు, ఓట్ల కోసం మాట్లాడినావని ఆ నాడు మాట్లాడడం జరిగింది చెప్పి మనవిచేస్తున్నాను. నిన్న రాజేశ్వరరావుగారు మాట్లాడేటప్పుడు సభను తప్పు దోవ పట్టిస్తున్నావని గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడినారు. ఎస్ఆర్ఎస్పి విషయంలో 6 లక్షల25వేల ఎకరాలు స్టెబిలైజ్ చేసింది కరెక్టు కాదా? గాదె వెంకటరెడ్డిగారు కించపర్చే విధంగా మాట్లాడినారు. మీరు వైట్ పేపర్ పబ్లిష్ చేయండి మేము సిద్దంగా ఉన్నాము . మేము అధికారంలో ఉన్న 9 ½ సంవత్సరాలలో ఇరిగేషన్ విషయంలో ఆ నాడు ప్రభుత్వం చేసింది చెప్పడానికి సిద్దంగా ఉన్నాము, ధైర్యం వుంటె వైట్ పేపర్ పబ్లిష్ చేయమని కోరుతున్నాను. ఈ నాడు ప్రభుత్వం నిధులు ఎక్కడ నుంచి సమకూరుస్తుందో చెప్పవలసిన అవసరం వున్నది. బట్ట లేకుండా మూరవేసుకుంటూ పోతున్నట్లు ఈ ప్రభుత్వం స్టేట్మెంటు ఉన్నది. దీంట్లో క్లారిఫై చేయవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు 2 సంవత్సరాలల్లో 5 సంవత్సరాలలో ప్రాజెక్టులు పూ ర్తి చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం బాక్వర్డ ఏరియాస్లో ఉన్నటువంటి ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవలసిన అవసరం వుంది. ఆర్థిక అసమానత లు తొలగించవలసిన అవసరం వున్నది. ఈ రాష్ట్ర సమగ్రతను కాపాడవలసిన అవసరం వుంది. ఒక వైపు ఏర్పాటు వాదులతో అవకాశ ం కోసం కలిసినారు. ఈనాడు రాష్ట్ర సమగ్రత అంటే మీరు మళ్లీ చప్పట్లు కొట్టే పరిస్థితికి వచ్చారు. ఇ అండ్ సిలో ప్రమోషన్సు విషయంలో నిన్న, మొన్న పేపర్లో వచ్చింది. నీటిపారుదల శాఖ లోపల పదోన్నతులు ఆరోపణల గురించి తెలియదు అంట్టున్న మంత్రి పొన్నాల, తొలిరోజే మరో వివాదంలో పొన్నాలని, సి.ఎం . కార్యాలయంలో తెరవని ఫైళ్లు అని ఇవి అన్ని వస్తావుంటే మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం వుంది . అవినీతిపరులైన అధికారులకు ఏమైన ప్రమోషన్సు ఇచ్చినారా? ముఖ్యమంత్రిగారి అనుమతి లేకుండా ఇఅండ్సిలో ప్రమోషన్సు ఇచ్చారా? ముఖ్యమంత్రిగారి ఆమోదం వుంటే వాటిని వారు చూడకుండానే సంతకాలు పెట్టినారా? వీటి అన్నిటిని వివరించవలసిన అవసరం ఉందని చెప్పి తెలియచేస్తున్నాను. ఈ నాడు పేక మేడలు కట్టినట్లుగా వుంది. గతంలో రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలు చేసినప్పుడు మొత్తం ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఎన్నికల కోసం చేసిన వాగ్దానంగా ఉండవద్దు, ఈ నాడు చెప్పినటువంటివి నిర్దిష్టంగా లేవు. 18 ప్రాజేక్టులలో ఏ ఒక్క దానికి కూడా బడ్జెట్ యాలకేషన్ లేకుండా, ఏ విధంగా నిధులు సమకూరుస్తారో నిర్దిష్టంగా సభకుఇప్పుడు తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెదపల్లి): అధ్యక్షా, గత 20 సంవత్సరాల తరువాత మళ్లీ నీటిపారుదల రంగానికి ప్రాముఖ్యత సంతరించుకొంది . ఈ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా క్షామ పీడిత ప్రాంతాలలో ,కరువు పీడిత ప్రాంతాలలో ఎక్కడైతే నీటివనరులు ఉన్నాయో ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రాజెక్టుల నిర్మాణం అనేక సంవత్సరాలుగా ప్రజల కోరికలు మన్నించి ముఖ్యమంత్రిగారు ప్రాధాన్యత క్రమంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణాన్ని చేపట్టడానికి ముందుకు వచ్చినందుకు వారిని మొట్టమొదటిగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో ప్రజలు వ్యవసాయమే జీవనాధారం చేసుకొని బ్రతుకుతున్నటువంటి వారు 80 శాతం మంది ఉన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం కాల నిర్ణయ వ్యవధి పెట్టుకున్నారు. ఆ విధంగా ప్రాజెక్టులు పూర్తి చేసినట్లయితే నిజంగా కూడా మీరు చిరకాలంగా ప్రజలయొక్క మనస్సుల్లో నిల్చిపోతారు అనడానికి ఎలాంటి సందేహం లేదు .

ఉ.10.00

అధ్యక్షా, జీవనదులైన కృష్ణా, గోదావరి నదులు మన రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. ఇందులో గోదావరి నది 61,781 స్క్వేర్ మీటర్ మైళ్ల క్యాచ్మెంట్ ఏరియాతో తెలంగాణాలో 71%, అదేవిధంగా కృష్ణా నది 20,127 స్క్వేర్ మీటర్ మైళ్ల క్యాచ్మెంట్ ఏరియాతో తెలంగాణాలో 68.5% ప్రవహిస్తున్నప్పటికీ ఈ ప్రాంతంలో సరైన ప్రాజెక్ట్ల నిర్మాణం జరగలేదు. మహబూబ్నగర్, నల్గొండ, కరీంనగర్, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో అనేక ప్రాంతాలు ఇప్పటివరకు క్షామపీడిత ప్రాంతాలుగా ఉండటంవల్ల

ఈ జిల్లాల్లో లక్షలాదిమందికి జీవన భృతి లేకుండాపోయింది. చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు బయటకు వలసలు పోతున్నారు. ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు జరుగుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణా ప్రాంతంలో విపరీతంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ముందుకురావటం ముదావహం. ఆసిఫ్‌జాహీ డైనాస్టీ 1920వ సంవత్సరంలో మంజీర, దిండి, పోచారం, వైర, మానేరు, కానాపుర్, ఘన్‌పూర్ తటాకాలను నిర్మించి ఈ తెలంగాణా ప్రాంత ప్రజలయొక్క నీటి అవసరాలను తీర్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. కాకతీయుల పరిపాలనా కాలంలో 13వ శతాబ్దంలో పాకాల, ఘన్‌పూర్, రామప్ప చెరువులను నిర్మించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. 1956కు ముందు మీ జిల్లాలో 2,75,000 ఎకరాలకు నీరందించే ఉద్దేశ్యంతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. కొంత కాలం ఆ ప్రాంతంలో ప్రజలకు నీరందించి జిల్లాను సుభిక్షమైన జిల్లాగా చేసినప్పటికీ ప్రస్తుతం 20,000 ఎకరాలకు మాత్రమే నీరందిస్తున్నారు. ఈ విషయం కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. జూరాల ప్రాజెక్ట్ కృష్ణా నదిపై మొట్టమొదటి ప్రాజెక్ట్‌గా నిర్మాణం చేసినప్పటికీ, బచావత్ ట్రిబ్యునల్ 17.5 టి.ఎం.సి.ల నీటిని ఈ ప్రాజెక్ట్‌కు కేటాయించినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం దీనిక్రింద 11 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే యుటిలైజేషన్‌కు పెట్టినప్పటికీ ఈనాటివరకు ఎన్నడు కూడా 2 టి.ఎం.సి.లకు మించి ఇందులో నిల్వచేసుకోలేకపోయాము. అక్కడి ఆయకట్టుకు సరిగా నీరందటంలేదు. రాజోలుబండ డైవర్షన్ స్కీమ్ మహబూబ్‌నగర్ జిల్లాలో 85,000 ఎకరాలకు నీరందించటానికి ఉద్దేశించిన పథకం. గత 25 సంవత్సరాల్లో దీని క్రింద సాగుకావలసిన 60,000 ఎకరాలు బీడుగా మారిపోయిన విషయాన్ని తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. రూ.600 కోట్లతో ఏవిధంగానైతే కె.సి. కెనాల్ ఆధునికీకరణ పనులు చేపట్టారో అదేవిధంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ పనులు చేపట్టాలని తమరికి మనవిచేస్తున్నాను. భారీ నీటిపారుదలశాఖామంత్రిగారు తెలంగాణా ప్రాంతంలో ఉన్న అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్, ఎస్.ఆర్.ఎస్.పి.-2 ఫేజ్, ఫ్లడ్ ఫ్లో కెనాల్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్, భీమా లిఫ్ట్ ఇరిగేషన్, గుప్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు అన్నీ కూడా వచ్చే 5 సంవత్సరాలలో పూర్తిచేస్తామని చెప్పటం జరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి.-2, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లు ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌లు. వీటిని వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తిచేసే విధంగా ప్రయత్నించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి పెన్‌గంగ ప్రాజెక్ట్, ప్రాణహితల ద్వారా అనేక ప్రాంతాల్లో చిన్నచిన్న ఆనకట్టలు నిర్మించి సాగుచేసుకోవటానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వం ముందుకువచ్చి ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్‌యొక్క దుస్థితిగురించి మీద్వారా సభకు, ప్రభుత్వానికి మనవిచేయదలచుకున్నాను. దుర్భర కరువు పీడిత ప్రాంతాలైన కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, ఖమ్మం, మెదక్ జిల్లాల్లో 20 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు ఉద్దేశింపబడిన ప్రాజెక్ట్ ఇది. 1960లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు దీనికి శంఖుస్థాపన చేశారు. గోదావరిపై పోచంపాడువద్ద 140 అడుగుల ఎత్తు ఉండే డ్యామ్ నిర్మించాలని, పోచంపాడువద్ద 112 టి.ఎం.సి.ల గోదావరి జలాలు, మానేరువద్ద 24 టి.ఎం.సి.ల గోదావరి జలాలు నిల్వచేసేందుకై జలాశయాలు నిర్మించాలని, వీటిద్వారా నిల్వచేసిన నీటిని పోచంపాడునుండి వరంగల్ వరకు 230 కిలోమీటర్ల పొడవున కాకతీయ కాలువ నిర్మించాలని, 16,85,000 ఎకరాలకు నీరందించాలని, కడియం వరకు 77 కిలోమీటర్ల పొడవున సరస్వతి కాలువ నిర్మించాలని, ఈ పథకాన్ని 10 సంవత్సరాల్లో పూర్తిచేయాలని నిర్ణయించారు. గోదావరి జలాలు మెట్ట ప్రాంతాలకు తరలించాలనే నిర్దిష్ట లక్ష్యం ఉన్నప్పటికీ ఈనాటివరకు మొదటి స్టేజ్ నిర్మాణపు పనులే పూర్తి కాలేదు. పోచంపాడు దుస్థితి మీకు తెలియంది కాదు. ఇది మీ నియోజకవర్గంలోనే ఉన్నది. గోదావరి పరీవాహక ప్రాంతంలో అడవుల నరికివేతవల్ల, ఎగువ ప్రాంతంలోని రేగడి భూములు కొట్టుకుపోవటంవల్ల ఇంతటి భారీ జలాశయం పూడికతో నిండిపోయింది. 112 టి.ఎం.సి.ల నీటిని నిల్వచేసుకునే సామర్ధ్యం ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో ఈనాడు కేవలం 90 టి.ఎం.సి.లకు మాత్రమే కుదించబడింది. ఎక్స్‌పర్ట్స్ పథకాలద్వారా ఈ పూడికను తక్షణమే నిరోధించటానికి ప్రయత్నించాలి. ఎస్.ఆర్.ఎస్.పి. ఆయకట్టుదారుల ప్రయోజనాలను పరిరక్షించే విధానంలో భాగంగా కేంద్రప్రభుత్వం మరియు వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి కాల్వల ఆధునికీకరణ కోసం చేపట్టిన పనులు

పూర్తయ్యాయని ప్రభుత్వం చెప్పినప్పటికీ, చాలాచోట్ల డ్రాప్స్ పడిపోయాయి. ఈ రెండు సంవత్సరాల్లో కట్టిన డ్రాప్స్ చాలాచోట్ల పడిపోయాయి. లైనింగ్ పనులన్నీ చెదిరిపోయాయి. లక్షలాది కోట్ల రూపాయల అవినీతి జరిగింది. దానిగురించి ప్రభుత్వం పరిశీలించాలని ఈ సభద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఉత్తర తెలంగాణాకు వరప్రదాయినిగా భావించే ఎస్.ఆర్.ఎస్.పి. ఆయకట్టు రైతులంతా ప్రస్తుతం అయోమయ పరిస్థితిలో ఉన్నారు. స్టేజ్–2కు 1996లో కేంద్ర జలసంఘం ఆమోదం తెలిపినది. దీనిద్వారా తక్కువ ఖర్చుతో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉన్నది. నీటి లభ్యత విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నప్పటికీ, ఎల్లంపల్లి బ్యారేజ్ నిర్మాణం జరిగితే, వరద కాలువ నిర్మాణం జరిగితే స్టేజ్–2కు స్టెబిలైజేషన్ వస్తుంది. ఎల్లంపల్లి బ్యారేజ్ నిర్మాణం విషయాన్ని 5 సంవత్సరాల కాలపరిమితి విషయంలోగాని, 2 సంవత్సరాల కాలపరిమితి విషయంలోగాని చేర్చకపోవటం చాలా అసంబద్ధమైనది. ఎల్లంపల్లి బ్యారేజ్ నిర్మాణం చాలా అవసరం. 47 టి.ఎం.సి.ల నీటిని అక్కడ వాడుకునే అవకాశం ఉన్నది. ఎన్.టి.పి.సి.కి ఎస్.ఆర్.ఎస్.పి. ద్వారా 7 టి.ఎం.సి.ల నీరు పంపించ వలసిన అవసరం లేకుండా డైరెక్ట్‌గా పంపింగ్‌ద్వారా ఎల్లంపల్లినుండి తీసుకోవచ్చు. కన్‌స్ట్రక్షన్ కాస్ట్ సేవ్ చేసే అవకాశం ఉన్నది.

ఉ. 10.10

ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేయకపోవడం వలన, ఆయా ప్రాజెక్టుల క్రింద ఎంత ఆయకట్టు ఉందో ఆ ఆయకట్టును ఇప్పటికీ కూడా స్థిరీకరించకపోవడం వల్ల టేలెండ్ ఏరియాలకు నీరు రావడం లేదు. దీనివల్ల కరీంనగర్ జిల్లాలోని మంథని, రామగుండం, పెద్దపల్లి మొదలైన ప్రాంతాలకు ఎల్.ఎం.డి క్రింద ప్రాజెక్టు నీరు రావడం లేదు. ఈ ప్రాజెక్టులను కూడా చేపట్టినట్లయితే మరియు ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్.ii అదే విధంగా వరద కాలువ నిర్మాణం జరగాలని కరీంనగర్, వరంగల్ జిల్లా ప్రజలు రెండు దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్నా రు. ఇవి చేపట్టినట్లయితే ఈ జిల్లాల రైతాంగం యొక్క సాగునీటి సమస్య తీరుతుంది. గతంలో శ్రీమతి ఇందిరా గాంధి గారు 1986లో జనగాంకు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ప్రజలకు హామి ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ ప్రాజెక్టును పి.వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు 1993 జూన్‌లో ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఇది నిరంతరంగా సాగే ప్రవాహం కాదు. దీనికి కేవలం గోదావరి నదిలో అందుబాటులో ఉన్న 20 టి.యం.సిల నీటిని మెట్ట ప్రాంతాలకు తరలించే కార్యక్రమం ఇది. ముఖ్యంగా వరద ప్రవాహం ఉన్నప్పుడు మాత్రమే దీనికి నీరు సరఫరా జరుగుతున్నది. ఈ ప్రాజెక్టును పూర్తి చేసినట్లయితే మొత్తం కరీంనగర్ జిల్లాలోని 22 మండలాల్లో లక్షా ముప్పై వేల ఎకరాల్లో వరంగల్ జిల్లాలో ఐదు మండలాల్లో 60 వేల ఎకరాల్లో నల్గొండ జిల్లాలోని నాలుగు మండలాలలో ముప్పై వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, దీని వల్ల భూగర్భజలాలు కూడా పెరిగే అవకాశం ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి హెడ్ రెగ్యులేటరీ 44 కి.మి పొడవున నాలుగు వేల మూడు వందల అరవై నాలుగు క్యూసెక్కుల నీరు ప్రవహించడానికి వీలుగా ప్రధాన కాలువ నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమం చేపట్టడానికి ల్యాండ్ అక్విజిషన్ జరగవలసి ఉంది. తెలంగాణా జిల్లాలలోని ప్రాజెక్టుల గురించి తమకు తెలియనిది కాదు. రాష్ట్రప్రభుత్వానికి మీ ద్వారా మనవి చేసేదేమిటంటే రాబోయే రెండేళ్ల పరిమిత కాలంలో ఎల్లంపల్లి, వరద కాలువ ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ II ప్రాజెక్టులను చేర్చాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా రాజోలిబండ ఆధునికీకరణ పథకాన్ని కూడా చేపట్టడానికి రాబోయే రెండు సంవత్సరాల లోపల చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎల్లంపల్లి బ్యారేజ్ ఎట్టి పరిస్థితిలోను కాలువ నిర్మాణం మరియు ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ II స్టెబిలైజ్ చేయడం మరియు అదిలాబాద్ జిల్లాలోని పెనుగంగ ప్రాజెక్టు చేపట్టడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఇక చిన్న నీటి పారుదల సౌకర్యాల విషయానికి సంబంధించి తెలంగాణ ప్రాంతంలో మొత్తం లక్ష వరకు ఉండగా ప్రస్తుతం అవి ముప్పై వేల వరకు మాత్రమే ఉన్నాయి. చిన్న నీటిపారుదల వసతులు ఈ మేరకు తగ్గిపోవడం వల్ల తెలంగాణ ప్రాంతంలోని రైతులు అల్లాడుతున్నారు. కాబట్టి మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే, కనీసం ఇప్పుడైనా బడ్జెట్‌లో పది శాతం మేరకు నిధులు మైనర్ ఇరిగేషన్‌కు కేటాయించి మైనర్ ఇరిగేషన్ ప్రాధాన్యత పెంచాలని కోరుతున్నాను.

[*]శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్): అధ్యక్షా, మొట్టమొదట తమరు స్పీకర్‌గా ఎన్నికైనందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. తమరు స్పీకరుగా ఎన్నికైనప్పుడు ధన్యవాదాలు తెలపడానికి నాకు అవకాశం లభించలేదు. అందుకే ఇప్పుడు ఆ అవకాశాన్ని వినియోగించుకొని తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా భారీనీటిపారుదల శాఖామంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంటుపై మాట్లాడడానికి నాకు ఈ అవకాశం లభించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రధానంగా గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి సంబంధించి పూర్తిగా విఫలమైన స్థితిలో రైతాంగం ఆందోళన చెందుతూ ధర్నాలు స్ట్రైకులు రాస్తారోకోలు చేసినప్పటికీ గత ప్రభుత్వం రైతాంగాన్నిఏమాత్రం పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివచ్చింది కాబట్టి రైతాంగ సమస్యల పట్ల దృష్టి పెట్టవలసిన అవసరముంది. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారుసి.ఎల్.పి లీడరుగా ఉన్నప్పుడు గత సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో దాదాపు 1450 కి.మి రాష్ట్రమంతటా పాదయాత్రలు జరిపి రైతాంగ సమస్యలు తెలుసుకొని రైతులను ఏ విధంగానైనా సరే ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వారికి ఊరట కలిగించటంతో రైతులందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అదే విధంగా టి.ఆర్.ఎస్ ఉభయ కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసినందువల్ల వారిని గెలిపించడంతో ఇది రైతాంగ విజయమని చెప్పక తప్పదు. అలాంటి రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన వరం ఉచిత విద్యుత్తు. అదే విధంగా, దాదాపు 1100 కోట్ల రూపాయల మేర పాత విద్యుత్ బకాయిలు మాఫీ చేయడం ఇఅనేది రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. రాష్ట్రంలో దాదాపు 50 శాతం వ్యవసాయం విద్యుత్ మోటార్ల పైన సాగుతున్నది. అదే విధంగా రైతాంగానికి సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం భారీ మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో వచ్చే అయిదు సంవత్సరాలలో అత్యంత ప్రాముఖ్యత ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా రైతులందరి తరపున కృ తజ్ఞతలు తెలుపుతున్నాను. 21 ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యం పెట్టుకొని 41 లక్షల యాభై వేల ఎకరాలకు పైగా నీటిపారుదల వసతిని కల్పించడానికి తద్వారా రైతాంగానికి లాభం చేకూర్చే విధంగా చర్యలు తీసుకొని ప్రజలకిచ్చిన వాగ్దానాలను పూర్తి చేయడానికి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా పని చేయగలదని విశ్వసిస్తున్నాను. ముఖ్యంగా గత ప్రభుత్వం రైతులను మరచిపోయింది. కాని ఈ ప్రభుత్వంలో రైతుల విషయంలో అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి దాని కొరకు కృషి చేస్తున్నది. ఈరోజున కోపరేటీవ్ బ్యాంకు లోన్లపై మారటోరియం ప్రకటించి వారికి రిలీఫ్ ఇవ్వడానికి తద్వారా రైతులను ఆదుకోడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయం. అదే విధంగా రైతులను ఆదుకోడానికి ఎంతో మంచి అవకాశం గోదావరి నుండి దాదాపు మూడు వేల టి.యం.సిల నీరు సముద్రంలో వృథాగా పోకుండా తెలంగాణా ప్రాంతంలో ఎస్.ఆర్.ఎస్.పి రెండవ దశ చేపట్టడానికి అదే విధంగా వంశధార ఫేజ్ 1 ఆఫ్ స్టేజ్ 2, పోలవరం మొదలైన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి దాదాపు 15, 16 లక్షలకు అధనంగా సాగు నీటి సౌకర్యం కల్పించే అంశానికి ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. కృష్ణా నదిలో నీరు తక్కువగా ఉన్నందున, గోదావరి నీరు వృధాగా సముద్రంలో కలసిపోతున్నందున గోదావరి నీటిని ఉపయోగించి దేవాదుల ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని చెప్పి గత ప్రభుత్వం శిలాఫలకం వేసి ఇంతకాలమైనా దానిని చేపట్టడానికి ఇంతవరకు ముందుకు రాలేదు. ఈ ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడం చాలా సంతోషంగా ఉంది. పెద్ద ప్రాజెక్టులు చేపట్టడానికి ఎక్కువ సమయం, ఎక్కువ డబ్బు అవసరం కాబట్టి లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీముల మీదక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది. దీనివల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ వచ్చే అవకాశం ఉంది. ఎస్.ఆర్.ఎస్.పి మరియు చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టే అవకాశం ఉంది. అదే విధంగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్స్ చేపట్టినట్లయితే చిన్నకారు, సన్నకారు రైతులను ఆదుకునే అవకాశం ఉంది. అందువల్ల రైతులు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదే విధంగా రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరుగుతున్నందున లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కూడా ఉచితంగా విద్యుత్తు సరఫరా చేయాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి గారు రైతులకు ఉచిత విద్యుత్తు సరఫరా విషయంలో లిఫ్ట్ ఇరిగేషన్‌కి కూడా ఉచిత విద్యుత్ సరఫరా ప్రస్తావన తీసుకురాలేదు. రైతులందరూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు కూడా ఉచిత విద్యుత్ సరఫరా అందించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

---

[*] An asterisk before the name indicates confirmation by the Member

ఉ 10.20

గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు త్రీ ఫేజ్ కరెంటును 13 గంటల పాటు ఇస్తే, మొన్నటి వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు తొమ్మిది గంటలపాటు కరెంటు ఇస్తామని చెప్పారు, తర్వాత అది ఏడు గంటలకు వచ్చింది, ఆ తర్వాత కనీసం మూడు, నాలుగు గంటలు కూడా ఇవ్వలేదు. ఇది పూర్తిగా రైతులను నిరుత్సాహపరిచేదిగా ఉంది. వారి హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవీ పూర్తి కాలేదు. డైరెక్ట్‌గా సబ్‌స్టేషన్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు లైన్ వేసి 15 గంటల పాటు కరెంటు ఇస్తే అది సక్సెస్ అవుతుంది, అదనంగా ఆయకట్టు పెరగడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి రెండు, మూడు విషయాలు చెప్పదలుచుకున్నాను. ఈ రాష్ట్రం మొత్తం మీద ఆదిలాబాదు జిల్లాలోనే అత్యధిక రెయిన్‌ఫాల్ వుంది. యావరేజ్‌గా పదమూడు వందల మిల్లీమీటర్ల వర్షపాతం ఇక్కడ ఉన్నప్పటికీ అందులో కేవలం పదహారు శాతం మాత్రమే వ్యవసాయ నీటిపారుదల సౌకర్యానికి ఉపయోగపడడం జరుగుతోంది. అత్యధిక తక్కువ వర్షపాతం ఉన్న అనంతపురం జిల్లాలో కూడా 16 శాతం వ్యవసాయానికి ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఈ వర్షపు నీరంతా వృధాగా గోదావరిలో కలిసిపోతోంది కాబట్టి ఆదిలాబాదు జిల్లాలో చిన్నచిన్న ప్రాజెక్టులను ముందు చేపడితే నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకుని రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

పెనుగంగ జాయింట్ ప్రాజెక్టును టేకప్ చేసే విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినా ఇంతకు ముందున్న తెలుగుదేశం ప్రభుత్వం గాని, ముఖ్యమంత్రిగాని దాన్ని పట్టించుకోలేదు. పెద్దలు రామచంద్రారెడ్డిగారు, ఇతర శాసనసభ్యులు, రైతాంగం వెళ్లి అడిగినా, ఎన్ని సార్లు రెప్రజెంట్ చేసినా వారు మహారాష్ట్ర గవర్నమెంటును కలవలేదు, ప్రభుత్వం ఆదిశలో ఆలోచనే చేయలేదు, ఎటువంటి సహకారాన్ని అందించలేదు. ఆదిలాబాదు జిల్లాలో వరదలు వచ్చినప్పుడెల్లా రెండు, మూడు మండలాలు మునిగిపోతున్నాయి కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకుని ఈ పెనుగంగ జాయింట్ ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. అలాగే ఆశ్రఫాబాదులోని అడా ప్రాజెక్టు సర్వే పూర్తి అయి టేకప్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఇది పూర్తి అయితే 25 వేల ఎకరాల ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని టేకప్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. గోదావరి ముంపుకు గురైన ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్సును టేకప్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

సిర్పూర్ నియోజకవర్గం లోని చెన్నూరు ప్రాంతంలో ప్రాణహిత జాయింట్ ప్రాజెక్టు, అదే విధంగా అడా ప్రాజెక్టులను టేకప్ చేసి పూర్తి చేసినట్లయితే ఆ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంటుంది. ఇక్కడ ప్రాజెక్టులు లేకపోవడం వల్ల నీరంతా వృధా అవుతోంది కాబట్టి ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మత్తడి వాగు, యాపలగూడ ప్రాజెక్టు లు ఆదిలాబాదు జిల్లాలో ఎంతో ముఖ్యమైనవి, అవసరమైనవి కూడా. కావున వీటిని కూడా టేకప్ చేయాలి. సరస్వతి కెనాల్‌కు లైనింగ్ లేకపోవడం వల్ల నీరు వృధాగా పోతోంది. ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం చేసిన లైనింగ్ పూర్తిగా పాడై నీరంతా వృధా అవుతోంది. ఈ కెనాల్ లైనింగును కడెం ప్రాజెక్టు వరకు చేస్తే నీరు ఇంకా ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది కాబట్టి దీన్ని వెంటనే చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ఆదిలాబాదు జిల్లాలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నుంచి లెఫ్ట్‌సైడ్ వెళ్లే లక్ష్మి హైలెవెల్ కెనాల్‌కు సంబంధించి ఎస్టిమేట్స్ సర్వే చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎస్‌ఆర్‌ఎస్‌పి ఫ్లడ్‌ఫ్లో కెనాల్ టైప్‌లో ఈ హైలెవెల్ కెనాల్‌ను తీసుకుంటే దీని ద్వారా నీరు డ్రా చేసుకుని చెరువులు నింపుకోవడానికి, అవసరమైన గ్రామాలకు నీటిని అందించడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. పోయిన సంవత్సరం వరదలు వచ్చినపుడు సాత్నాల ప్రాజెక్టుకు గండ్లు పడి రైతాంగా చాలా నష్టపోయింది. ప్రభుత్వానికి ఎన్నిసార్లు

చెప్పినా పట్టించుకోలేదు. దాన్ని పూడ్చి మరమ్మత్తులు చేయడానికి రూ. 2 కోట్ల ఎస్టిమేషన్ వేస్తే, కేవలం రూ. 50 లక్షలు మాత్రమే ఇచ్చి, మిగతా రూ. 1.50కోట్లు ఇవ్వలేదు, ఆ పని అలాగే మిగిలిపోయింది. కాబట్టి సత్వరమే ఆ కార్యక్రమాన్ని చేపట్టి ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. కడెం ప్రాజెక్టు విషయంలో గాని, సరస్వతి కెనాల్ లైనింగ్ విషయంలో గాని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వాటిని టేకప్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. చీకుమాన్ ప్రాజెక్టు ఇంద్రవెల్లి ప్రాంతంలో వుంది. ఆ ఏరియా మొత్తం గిరిజన ప్రాంతం . ఇక్కడ చిన్న చిన్న ప్రాజెక్టులను టేకప్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. మందాకిని రెండవ కాలువకు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.టి. రామారావుగారు 1987 లో బెల్లంపల్లిలో శంఖుస్థాపన చేశారు. గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం దీన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ మందాకిని రెండవ దశను టేకప్ చేస్తే ఆ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది, అలాగే 300 లకు పైగా చిన్న చిన్న చెరువులను నింపుకోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తూ, ఆదిలాబాదు జిల్లాలోని ఈ పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ సత్వరమే పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం(ఖమ్మమం): అధ్యక్షా, ధన్యవాదాలు . చట్టసభలలో అంటే పార్లమెంటులో కొంత కాలం ఉన్నప్పటికీ మన శాసనసభలో ప్రవేశించడం ఇదే తొలిసారి . నా తొలి ప్రసంగానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు . ఇది చాలా ముఖ్యమైన అంశం . రాష్ట్రాభివృద్ధికి మూలమైన సాగునీటి ప్రాజెక్టులపై కొత్త ప్రభుత్వం డా. రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో కొన్ని సూచనలతో స్టేట్‌మెంటు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం . మొత్తం 26 ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు, ఈ ప్రాజెక్టులన్నింటినీ ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామన్నారు. ఆశ చిగురిస్తోంది, ఈ పని నిజంగా జరిగితే మాత్రం మళ్లీ వచ్చే ఎన్నికలలో బాబుగారికి నిరుత్సాహం తప్పదని చెప్పవచ్చు . ఈ ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఇంకా స్పష్టంగా, నిర్థిష్టంగా ఉండాలని చెప్పిన మిత్రుల సూచనతో నేను ఏకీభవిస్తున్నాను. బహుశా బడ్జెటులో మరింత నిర్థిష్టంగా ముందుకు వస్తారని నేను భావిస్తున్నాను. ఇక్కడ మా జన్మభూమి గురించి ఒక విషయం చెప్పాలి, అది చెప్పిన తర్వాత మిగతా విషయాలు చెబుతాను. ప్రతిపాదిత ప్రాజెక్టుల విషయంలో మా ఖమ్మం జిల్లా ప్రస్తావన లేదు, రాజశేఖర్‌రెడ్డిగారు మమ్ములను మరచిపోయినట్లున్నారు. భారీ నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారి జిల్లాకు ప్రక్కన ఉన్న జిల్లా మాది. ఆయన భారీ నీటిపారుదల శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే మొదట ఫోన్ చేసి కంగ్రాట్స్ చెప్పింది నేనే. అప్పుడే మాజిల్లాలోని దుమ్ముగూడెం, వారి జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టులను గుర్తు చేశాను. వాటిని మరచిపోను, తప్పకుండా టేకప్ చేస్తామన్నారు. కాని మరచిపోయారు, ఎందుకో తెలియదు. మనవాడు కదా, బంతిలో ఎక్కడ కూర్చున్నా మంచిగా వడ్డిస్తాడనుకున్నాను. కాని కొంతమందికి ముక్కలు వేశారు, నాకు మాత్రం బొక్కలు వేశారు. ఈ దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రిగారు, భారీ నీటిపారుదల శాఖా మంత్రిగారు మళ్లీ ఆలోచించాలి. దీనికి సంబంధించి టెక్నికల్ అభ్యంతరాలు గాని, ఇంకొక అభ్యంతరాలు గానీ ఏమీ లేవు. ఇప్పటివరకు ఐదుసార్లు సర్వే చేశారు. క్లియర్ ఎస్టిమేషన్ కూడా సిద్ధంగా ఉంది. దుమ్ముగూడెం గురించి మాట్లాడుతున్నానంటే అది కేవలం ఖమ్మం జిల్లాకు సంబంధించింది మాత్రమే కాదు, అది టోటల్‌గా రాష్ట్ర అవసరాలకు ఉపయోగపడే ప్రాజెక్టు . కృష్ణా జిల్లాకు అనుసంధానం చేయడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టు .

ఇక్కడ ప్రతిపాదించబడిన ప్రాజెక్టులలో ఒక ముఖ్యమైన విషయం మిస్ అయింది. దాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తాను, అదేమంటే, నాగార్జునసాగర్ దగ్గర టెయిల్ పాండ్. ఇది చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూర్చేది. ఆ టెయిల్ పాండ్ కనెక్షన్ దుమ్ముగూడెం నుంచి తీసుకొచ్చే అవకాశం ఉంది. దుమ్ముగూడెం ప్రాజెక్టును టేకప్ చేస్తే నాగార్జునసాగర్ నుంచి ఖమ్మం జిల్లాలోని ఒకటిన్నర, రెండు లక్షల ఎకరాలకు ఇస్తున్న నీటిని మిగులుబ్చుకుని పొదుపు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇంత ముఖ్యమైన ప్రాజెక్టును మరచిపోవడం ఎలా సాధ్యమైందో అర్థం కావడం లేదు. ఇటీవల కాలంలో జిల్లాలో చాలా పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. ప్రతిపాదనలు ఇలాగే ఉంటే, ఈ విధంగానే మరచిపోతే, ఆ ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రాజెక్టులంటే – నదులు, నీరు, ఆనకట్టలు, తూములు, వాటికి కేటా

యింపులు మాత్రమేనని అనుకుంటే చాలా పొరపాటు. ప్రాజెక్టులను కేవలం ఎకనామికల్‌గానే చూడకూడదు, వాటిని సోషియో ఎకనామికల్‌గా, సోషియో పొలిటికల్‌గా కూడా చూడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రాష్ట్రంలో అసమానతలకు, అవిద్యకు, అనాగరికతకు, వెనుకబాటు తనానికి కారణం పూర్వ అభివృద్ధి లేకపోవడం . కాబట్టి ఆ అభివృద్ధిపై స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ముందుకు పోవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వానికి ఆ విధమైన అవగాహన లేకుండా పోయింది. ఎంతో అభి వృద్ధి సాధించామని చెప్పుకున్నా ఏమీ జరుగలేదు. వ్యక్తులనెవ్వరినీ విమర్శించడం నా ఉద్దేశ్యం కాదు. నిజమైన అభివృద్ధి ఏమిటో వారు మరచిపోయారు. ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు లేకుండా ప్రపంచంలో ఎక్కడా కూడా అభివృద్ధి లేదు. అటువంటి అభి వృద్ధిని వారు మరచిపోయారు. రోడ్లు, ఫ్లై ఓవర్లు, బిల్డింగులు కడితేనే అభివృద్ధి అనుకున్నారు.

ఉ.10.30

రోడ్లు, ఫ్లైఓవర్లు వద్దని చెప్పడం లేదు. రంగు రంగుల చొక్కా వేసుకుంటే అభ్యంతరం లేదు. రంగు రంగుల చొక్కా వేసుకొని క్రింద లాగు లేకుంటే అసలు చూడలేము. అందుకే గతంలో చంద్రబాబు నాయుడుగారు వారి పార్టీ వాళ్లకి చొక్కాలు వేశారు కాని లాగులు మరచిపోయారు. ప్రాజెక్టులు, ఫ్యాక్టరీల పునరుద్దరణ లాంటి చర్యలు తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధించగలము. ఆ విధంగా సాధారణ ప్రజానీకం యొక్క ఆదాయాలు పెంచే అవకాశం వాటి ద్వారా మాత్రమే ఉంటుంది. ఆ విధంగా చేయకపోవడం వల్ల పొలిటికల్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. పవర్‌కు, ప్రాజెక్ట్సుకు చాలా అవినాభావ సంబంధం ఉంది. తెలంగాణా ప్రాంతంలో పవర్ ఉచితంగా ఇవ్వవలసి ఉంటుంది. కొన్ని ప్రాంతాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు తీసుకుని వచ్చారు, నీళ్లు ఇచ్చారు. దానివల్ల నీటి తీరువ పెరిగింది. తెలంగాణా ప్రాంతంలో వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టుల కొరకు ఖర్చు పెట్టలేదు. బోరు బావులకు మోటర్లు పెట్టుకొని వ్యవసాయం చేసే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం జరిగింది. ఎప్పటి నుండో పేద రైతులకు సహాయం చేయాలని చెబుతూ వచ్చాము. ఈ రకమైన అసమానతలు పొలిటికల్ ప్రాబ్లమ్స్‌కు దారి తీస్తున్నాయి. దాని వల్ల సెపరేట్ స్టేట్ అనే నినాదాలకు దారి తీస్తున్నాయి. అది మంచిది కాదని చర్చించడం లేదు. దాని వల్ల పొలిటికల్ ఇంపాక్ట్ వస్తుందని మనం గమనించవలసిన అవసరం ఉంది. వాటిని పరిగణనలోనికి తీసుకోవాలి. గోదావరి జలాలకు సంబందించి చాలా ముఖ్యమైన సమస్య. గోదావరి జలాలను అనేక సంవత్సరాలుగా గత ప్రభుత్వాలు అన్నీ నిర్లక్ష్యం చేశాయి. గోదావరి పైన ఉన్న ప్రాజెక్టులను కేవలం ఆర్థిక ఆనకట్టలుగా పరిగణించారు. అందుకే వాటిని టేకప్ చేయడం లేదు. గోదావరి పైన ఉన్న ఆనక్టటలు, ఎత్తిపోతలు కాని ఆర్థిక ఆనకట్టలు కాదు, అవి రాజకీయ ఆనకట్టలు. ఈ అర్థంలో చూస్తేనే తప్ప ప్రభుత్వం సరైన న్యాయం చేయడం సాధ్యం కాదు. గోదావరిపైన ప్రాజెక్టు కట్టాలంటే ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి? ఆ కోట్లు ఖర్చు పెట్టే శక్తి ప్రభుత్వానికి ఉందా, లేదా? వయబిలిటీ ఎంత? వాటి మీద టెక్నీషియన్స్ రకరకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు. వాటి మీద భిన్నాభిప్రాయంతో కాలం వెళ్లబుచ్చుతున్నారు, వాగ్దానాలు కురిపిస్తున్నారు. గోదావరి పైన సాధారణమైన నిర్మాణాలు చేపట్టాలనే బాధ్యతను మరచిపోయారు. ఇప్పటికీ ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం టేకప్ చేయలేదు. దేవాదుల ప్రస్తావన చేశారు. వీటన్నిటికి ఆర్థిక కారణాలు చెప్పవచ్చు. వాటిని కనుక ఆర్థికంగా చూస్తే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయలేము. ఖచ్చితమైన రాజకీయ చిత్తశుద్ధి ఉంటే తప్ప గోదావరి ప్రాజెక్టులు పూర్తి చేయడం సాధ్యం కాదు. ఆ రకంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం రు.46 వేల కోట్లు అప్పులు తెచ్చారు. వాటిని ప్రాజెక్టులకు ఖర్చు పెట్టలేదు. సాగునీటి ప్రాజెక్టులకు, పెద్ద ప్రాజెక్టులకు ఖర్చు పెట్టకూడదని ప్రపంచ బ్యాంకు షరతు పెట్టడం వల్ల గత ప్రభుత్వం ఖర్చు పెట్టలేక పోయిందని మేము వెల్లడి చేశాము. దానికి సంబందించి మేము చర్చించడానికి సిద్ధమైనా, గత ప్రభుత్వం చర్చలకు సిద్ధం కాలేదు. అది అయిపోయింది. గవర్నర్‌గారి ప్రసంగం విన్నాము. నిన్నటి డాక్యుమెంట్ చూశాము. ముఖ్యమంత్రిగారి మాటలు వింటున్నాము. ఈ రోజు ఇచ్చిన ప్రకటనలు చూశాము. గతంలో ముఖ్యమంత్రిగారు ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా, షరతులకు వ్యతిరేకంగా, దాని వల్ల వచ్చిన బాధలకు వ్యతిరేకంగా చాలా మాటలు చెప్పారు. ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత వాటి మాట లేదు. వాటి చర్యలను వెనుకకు తీసుకుంటామని చెప్పలేదు. ప్రపంచ బ్యాంకు గురించి వ్యతిరేకమైన మాట ఇంత వరకు

రాలేదు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రపంచ బ్యాంకు చెప్పిన కండిషన్సును ప్రక్కకు పెట్టి అప్పు తేవడం అనే మాట చెప్పడం అవసరమని చెబుతున్నాను. ప్రపంచ బ్యాంకు అంటే మాకు గుడ్డి వ్యతిరేకం ఏమి లేదు..........

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు: గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు విధించిన షరతులకు లోబడి గత ప్రభుత్వం పని చేసిందని, ఆ షరతుల వల్ల ఈ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టలేదని గత ప్రభుత్వం గురించి విమర్శించారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని అంటున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వంలో న్యాయం చేయడానికి ఏమి చేయాలో ముఖ్యమంత్రిగారు వైట్ పేపర్ విడుదల చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ టి. వీరభద్రం : రాజేశ్వరరావుగారి ప్రతిపాదనను సమర్థిస్తున్నాను. ఆయన మాతో కలసి కూర్చున్నప్పుడు జాయింట్‌గా డిమాండ్ చేశాము. ఐదు సంవత్సరాల తరువాత అయినా ఆ మాట మాట్లాడారు. చాలా సంతోషము. దాని వల్ల వచ్చిన నష్టాలు ఏమిటో ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలని, గత ప్రభుత్వం చెప్పిన నిజానిజాలు ఏమిటో తెలపాలని కోరుతున్నాను. రాజేశ్వరరావుగారు ఈ రోజైనా మాతో గొంతు కలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము. ప్రపంచ బ్యాంకు కండిషన్సు మన అభివృద్ధికి ఆటంకంగా ఉండకూడదని అంటున్నాము. ప్రపంచ బ్యాంకు అంటే వ్యతిరేకం కాదు. ప్రపంచ బ్యాంకు నుండి తీసుకువచ్చిన డబ్బును ప్రాజెక్టుల కోసం ఖర్చు పెడితే వి వెల్‌కమ్ దట్. ఆ అప్పును మేము స్వాగతిస్తాము. ప్రపంచబ్యాంకు నుండి తెచ్చిన డబ్బును ప్రజలకు అన్నం పెట్టడానికి, నీళ్లు ఇవ్వడానికి ఖర్చు పెట్టండి. ఉద్యోగాలు ఇవ్వడానికి ఖర్చు పెట్టండి, ఉద్యోగాలు తీసివేయడానికి, ప్రాజెక్టులు కట్టకుండా ఉండడానికి ఖర్చు పెట్టవద్దని మేము కోరుతున్నాము.

MR.SPEAKER: Please conclude as many other members have to speak.

శ్రీ టి.వీరభద్రం: కాబట్టి వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ఆ డబ్బును ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాలని నా రెక్వెస్ట్. నష్టాలు జరుగుతున్నాయి. నీళ్లు సముద్రంలో కలసిపోతున్నాయి. ప్రాంతీయ వైషమ్యాలు వస్తున్నాయి. ప్రొడక్షన్ లేదు, పేదరికం ఉంది, సాంఘిక అసమానతలు వస్తున్నాయి. హైదరాబాదుకు నీళ్లు లేవు. హైదరాబాదుకు సింగూరు జలాలు తెస్తున్నారు లేదా కృష్ణా జలాలు తెస్తున్నారు. అందువల్ల నల్గొండ జిల్లాకు నష్టం జరుగుతుంది. గోదావరి జలాలు తీసుకురావడంలో శ్రద్ధ చూపిస్తే తప్పకుండా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఆ దిశలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Please conclude as there is no much time. We have to take up other agenda. Please co-operate with the Chair.

శ్రీ టి.వీరభద్రం: నీళ్లు ఎలాగు లేవు, కనీసం టైమ్ అయినా ఇవ్వండి.

MR.SPEAKER: I have given you ample time. Please conclude.

శ్రీ టి.వీరభద్రం: ఖమ్మంజిల్లాలో 2,700 కి.మీ. కాలి నడకన నడిచాను. ప్రతి గ్రామం తిరిగాను. 1124గ్రామాలు అంటే 26 పంచాయితీలు కవర్ చేస్తూ 2,662 కి.మీ. వంద రోజులలో తిరిగాను. ముఖ్యమంత్రిగారు తిరిగిన దాని కంటే ఎక్కువ కి.మీ.లు తిరిగానని చెప్పడానికి కాదు. గవర్నరుగారికి మెమోరాండం కూడా సమర్పించాము. ప్రతి గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ఐటెమ్స్ చాలా మిగిలిపోయాయి. 1378 అంశాలు కేవలం రు.800కోట్లతో పది లక్షల ఎకరాల భూములకు సాగునీరు ఇచ్చే అంశాలున్నాయి. ప్రాజెక్టు అంటే పెద్ద పెద్ద పేర్లు, టిఎమ్‌సి ల లెక్కలు చెబుతున్నాము. ఎక్కడి నుండి ఎక్కడికో కనెక్షన్సు మాట్లాడుతున్నాము. ఎక్కువ లెక్కలు చెబుతున్నాము. కాని ఇందులో చాలా అయ్యేవి కాదు. కాని చిన్న కాలువకు రు.4 లక్షలు, చెక్‌డ్యామ్‌కు రు.5లక్షలు, చిన్న చెరువుకు రు.10 లక్షలు చొప్పున ఖర్చు పెడితే లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం

మన రాష్ట్రంలో ఉంది. గత కాలంలో 8 వేల చెరువులు పాడుపడిపోయాయి. కేవలం రు.300కోట్లు ఖర్చు పెడితే 8 వేల చెరువులు బాగుపడతాయి. దాని వల్ల పది లక్షల ఎకరాల భూమి సాగయ్యే అవకాశం ఉంది. ఒక పెద్ద ప్రాజెక్టుకు పెట్టే ఖర్చుతో కొన్ని చిన్న చిన్న ప్రాజెక్టులను చేపట్టినట్లయితే లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. ఖమ్మం జిల్లాకు సంబంధించి చాలా మోసాలు జరిగాయి. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడుగారు 1999 ఎన్నికల కంటే ముందు భద్రాచలంలో శంఖుస్థాపన చేస్తూ , దానికి సంబంధించి సభలో మాట్లాడుతూ ఒక మాట అన్నారు. నేను మరల అధికారంలోకి వస్తే వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ప్రాజెక్టులకు నీరు పారిస్తామని చెప్పారు. కాని ఏమి చేయలేదు. ఇప్పుడు మరల ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీడియమ్ ఇరిగేషన్ గురించి ఆలోచన చేయండి. నేలకోట, పాలెంవాగు, గుండ్లవాగు, మోడికుంట వాగు, మున్నేరు ప్రాజెక్టు, జాలిమూడి ప్రాజెక్టు మొదలైనవి రాష్ట్ర వ్యాప్తంగా చాలా ఉన్నాయి.ఈ ప్రాజెక్టులను చేపడితే లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. ఇవి సక్రమంగా అమలు జరగాలంటే రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రు.40 వేల కోట్లతో భారీ ప్రాజెక్టుల కోసం ఖర్చు పెడతామని చెప్పిన తరువాత రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. అదే సమయంలో కాంట్రాక్టర్లలో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. ఇది మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో మనకు కొన్ని అనుభవాలున్నాయి. ప్రాజెక్టులు కొట్టుకుపోయాయి. నిర్మాణం జరిగిన తరువాత ఇనాగరేషన్ కొరకు ముఖ్యమంత్రిగారి డేట్స్ కోసం తిరుగుతూ ఉండగానే అనంతపురం జిల్లాలో యోగి వేమన ప్రాజెక్టు కొట్టుకు పోయింది. మా జిల్లాలో గుండ్లవాగు ప్రాజెక్టు రు.7 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టారు. దానికి తొర్ర పడి నీళ్లు పోతున్నాయి. ఆ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరం కూడా సాగు కాలేదు.

ఉ.10.40

ఇట్లాంటి అవినీతికి ఆస్కారం లేని విధంగా ప్రాజెక్టుల నిర్మాణం జరగడం అవసరమని కోరుతున్నాను.

MR. SPEAKER: You please seek only clarifications.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, గత ప్రభుత్వ కాలంలో నీలకంఠ రంగారెడ్డి గారు, మిర్యాలగూడెం శాసన సభ్యులు నాగార్జున సాగర్‌కు నీళ్లు సక్రమంగా పంపిణీ చేయలేదని ఆమరణ నిరాహారదీక్షకు కూర్చున్నారు. గత మూడు సంవత్సరాలుగా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు నీళ్లు లేవు. కరువు, కాటకాలు వచ్చాయి. అవి రాని సమయంలో కూడా నీళ్లు సక్రమంగా పంపిణీ చేయడం లేదు. దానికి నీళ్లు సక్రమంగా పంపిణీ చేయమని మేము అడుగుతున్నాము. ఈ రోజున పాలేరు క్రింద వెయ్యి ఎకరాలు చెరకు ఎండిపోతున్నది. దానికి ఒక వారం రోజులపాటు 200 క్యూసెక్కుల చొప్పున నీళ్లు కావాలి. అవి తక్షణ ప్రమాదకర పరిస్థితులలో వున్నాయి. వాటిని పట్టించుకోవాలి. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కి ఇచ్చే నీళ్లు, రైట్ కెనాల్‌కి ఇచ్చే నీళ్లు నిష్పత్తి ప్రాతిపదికగా ఇవ్వండి. ఎన్ని ఎకరాలు వున్నాయి, ఎన్ని క్యూసెక్కుల నీళ్లు ఇస్తున్నారు? గట్టిగా అరిచే శాసనసభ్యులకు, అధికారుల మీద ప్రభావం చూపించేవారికి నీళ్లు ఇస్తున్నారు. నీరు వున్న వాడిదే రాజ్యం, కర్ర వున్న వాడిదే బర్రె అనే పద్ధతిలో కాకుండా సమాన న్యాయం జరగాలి. ఆ రకంగా వారికి సమాన న్యాయం కలిగించే విధంగా న్యాయం జరగాలంటే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ): భారీ నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్యగారు ఈ రోజున పెండింగ్ ప్రాజెక్టుల మీద స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డిగారి నాయకత్వాన గల రాష్ట్ర ప్రభుత్వం ఈరోజున సాగునీటి ప్రాజెక్టులకు, వ్యవసాయానికి వారు ఇతోధికమైన ప్రాధాన్యత ఇస్తారనడానికి ఈ స్టేట్‌మెంట్ ఒక తార్కాణమని చెప్పకతప్పదు. ఎందుకంటే ఈరోజున నూటికి 75 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రోజున వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే నీటిపారుదల రంగం మీద దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎంత నమ్మకంగా నీళ్లు పారితే అంతగా రైతులు పంటలు వేస్తారు. పంట దిగుబడి మిగిలిన రంగాలకు పెట్టుబడి

అవుతుంది. రైతులకు కొంచెం డబ్బులు మిగిలితే ఇతరత్రా వస్తువులు కొనుగోలు చేసే శక్తి పెరుగుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి పరోక్షంగా వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. అయితే ఈ విషయాన్ని గత ప్రభుత్వం విస్మరించడం వలన ఈరోజున రైతుల ఆత్మహత్యలు, ఆకలిచావులు పెరుగుతున్నాయి. వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడి పనులు లేక రైతులు పస్తులు వున్న పరిస్థితులు నెలకొనివున్నాయి. గ్రామీణ వ్యవస్థ పూర్తిగా ఛిన్నాభిన్నం అయిన పరిస్థితిని ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిందని చెప్పకతప్పదు. ఈ రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. కాని వారికి వ్యవసాయ రంగం గురించి, నీటిపారుదల రంగం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే గతంలో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఒకే ఒక్క రంగంలో తప్పించి మిగిలిన అన్ని రంగాలలో తమ ప్రభుత్వం విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. ఆ ఒక్క రంగం ఏమిటని విలేకరులు అడిగితే ఆ విధంగా మిగిలినది ఇరిగేషన్ రంగమని చెప్పిన సంగతిని నేను ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగంను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఈ రోజున దాని గురించి వారు మాట్లాడుతుంటే చాలా హాస్యాస్పదంగా వుందని మాత్రం చెప్పకతప్పదు. ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జవజీవాలు అందించే నీటిపారుదల రంగములో పెట్టుబడి పెట్టకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బాధ్యతారహితంగా నిర్లక్ష్యం చేసింది. 1995 – 2003 మధ్య కాలంలో ప్రభుత్వం నీటిపారుదలపై పెట్టుబడి కేవలం 8,179 కోట్ల రూపాయలు మాత్రమే. ఇది రాష్ట్ర ప్రభుత్వాం రెవిన్యూ ఆదాయంలో కేవలం మూడు శాతం మాత్రమే. 1983వ సంవత్సరం వరకు నీటిపారుదల రంగానికి 29 శాతం నిధులు కేటయిస్తే గత ఎనిమిది సంవత్సరాలలో మొత్తం ప్రణాళికలో కేవలం 9 శాతం నిధులు మాత్రమే కేటాయించడం చూస్తే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యం ఎంత ఘోరమైనదో ఈరోజున మనం అర్థం చేసుకోవచ్చు. డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ప్రజా ప్రస్థానం ద్వారా 1500 కిలోమీటర్లు ఈ రాష్ట్రంలో పాదయాత్ర చేసి, రాష్ట్రంలో గ్రామీణ వ్యవస్థ ఎంతగా ఛిన్నాభిన్నం అయిపోయిందో, ఎంత అతలాకుతలం అయినదో, దానికి ప్రధానమైన కారణాలు వ్యవసాయం, ఇరిగేషన్ రంగాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమేనని గ్రహించినారు. ఈ రోజున రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వున్నారంటే ఆ ఘోర పరిస్థితికి తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన స్థితిని వారు గమనించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వారు ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి కూడా ఇర్రిగేషన్ రంగంలో వున్న ప్రాజెక్టులను ఏవిధంగా పూర్తిచేయాలన్న తపన ఆయనలో కనిపిస్తున్న సంగతి మనం గమనించాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఈ రోజున వారు పెండింగ్‌లో వున్న 18 ప్రాజెక్టులను రాబోయే 5 సంవత్సరాలలో పూర్తి చేయాలనే సంకల్పముతో వున్నారు. అలాగే రెండు సంవత్సరముల కాలవ్యవధిలో 8 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని కూడా చెప్పడం జరిగింది. ఎందుకంటే ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం కొత్తగా ఇర్రిగేషన్ ప్రాజెక్టులను నిర్మాణం చేయకపోయినా వున్న ఇర్రిగేషన్ ప్రాజెక్టులన్నీ కూడా సక్రమంగా నీటి యాజమాన్యం చేయకపోవడం వల్ల అమలులో వున్న ప్రాజెక్టుల నిర్మాణం ఒకరికి మేలు చేకూర్చి, ఇంకొకరిని ఎండగట్టి ప్రాంతాల వారీగా, జిల్లాలవారీగా రైతుల మధ్య తంపులు పెట్టడానికి ప్రయత్నం చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. గత ఏడాది అన్ని ప్రాంతాలలో కూడా రైతాంగం ఉద్యమాలు మొదలుకావడానికి తెలుగుదేశం ప్రభుత్వ నిర్వాకం కారణమని చెప్పకతప్పదు. ప్రత్యేకించి 150 సంవత్సరాల ఘన చరిత్ర గల కృష్ణా డెల్టాను బీడు పట్టించే పరిస్థి తులు నెలకొనివున్న స్థితిలో ఈరోజున కృష్ణా డెల్టాకు సంబంధించిన వేలాదిమంది ప్రకాశం బ్యారేజి దగ్గర నీటి కోసం మూకుమ్మడి సత్యాగ్రహం చేసి, పోరాడిన సంగతి ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. 1855వ సంవత్సరంలో సర్ అర్థర్ కాటన్, కెప్టెన్ అరు మొదలైనవారు కృష్ణా ఆనకట్టను నిర్మాణం చేసి, తద్వారా అప్పటివరకు కరువుతో వున్న ప్రాంతం సస్యశ్యామలమై రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఈ రాష్ట్రానికి మంచి ఇతోధికమైన ఆర్థిక వనరులను అందించడానికి కృష్ణా డెల్టా రైతాంగం కృషి చేసిన సంగతి ఈరోజున గుర్తుచేసుకోవాలి. 1953లో ఆనకట్టలు పూడిపోయినప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు గారి పేరుతో కృష్ణా బ్యారేజీ నిర్మాణం చేయడం జరిగింది. దాని ద్వారా 13 లక్షల ఎకరాలకు ఈరోజున కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో పంటలు పండిస్తూ ఈ రాష్ట్రానికి దక్షిణ దేశ ధాన్యాగారమని పేరు తీసుకురావడానికి కృషిచేశారని ఈ సందర్భంలో చెప్పకతప్పదు. దాదాపు 50 లక్షల ప్రజలను పోషిస్తూ, ప్రభుత్వానికి క్రమమైన ఆదాయాన్ని అందజేస్తూ, తీర ప్రాంతాలకు ఆహారధాన్యాలను అందజేస్తున్న కృష్ణా డెల్టా క్షీణ దశకు వచ్చే విధంగా గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసిందని నేను మనవిచేస్తున్నాను. డెల్టా రైతాంగాన్ని

ఏవిధంగానూ ఆదుకోని పరిస్థితి వుందని నేను మనవిచేస్తున్నాను. పులిచింతల ప్రాజెక్టు దాదాపు 100 సంవత్సరముల క్రితం 1903వ సంవత్సరంలో ప్రతిపాదించిన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు 1962వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు శంఖుస్థాపన చేయడర జరిగింది. పులిచింతల ప్రాజెక్టుకు ఆనాడు అంచనా వేసిన వ్యయం దాదాపు 40 కోట్ల రూపాయలు. ఆ తరువాత మరలా 1988వ సంవత్సరంలో ఆప్పటి ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావుగారు మరలా శంఖుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు ఆనాడు 180 కోట్ల రూపాయలు వుండగా ప్రస్తుత వ్యయం 400 కోట్ల రూపాయలు అయింది. 1996వ సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతినిస్తే, ఆనాటి నుండి ఈనాటివరకు కూడా ప్రభుత్వం పెన్ను తీయకపోవడం జరిగింది. ఎన్నికల ముందు మరలా ఆ ఫైలు దుమ్ము దులిపి పులిచింతల ప్రాజెక్టు పూర్తిచేస్తామని కృష్ణా డెల్టా రైతాంగాన్ని మభ్య పెట్టడానికి ప్రయత్నం చేస్తే, వారు దానిని తిప్పికొట్టి, పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కేవలం డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో మాత్రమే జరిగి తీరుతుందని ఈ రోజున తీర్పు చెప్పారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కృష్ణా డెల్టా రైతాంగం ఈ విధమైన తీర్పు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. వారిచ్చిన తీర్పుకు అనుగుణంగా డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు పూనుకున్నారు. ప్రాతఃకాల స్మరణగా సర్ ఆర్థర్‌కాటన్‌ను కృష్ణా, గోదావరి ప్రజలు ఏవిధంగా కొలుచుకుంటున్నారో అదేవిధంగా రాజశేఖర్ రెడ్డిగారి పటం పెట్టుకొని పూజిస్తారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా పులిచింతల, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణములను పూర్తి చేయవలసిన అవసరముందని మా అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీగారు విజయవాడలో జరిగిన బహిరంగసభలో చెప్పారు. ఈ ప్రాజెక్టులను పూర్తిచేసి కృష్ణా, గోదావరి డెల్టాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా వాటిని పూర్తి చేసి తీరుతుందని, పులిచింతల, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాలను కూడా జరిపించాలని, దానికి తగిన విధంగా కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పి, గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.
ఉ. 10.50

అధ్యక్షా, కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా ప్రాంతాలే కాకుండా మిగతా ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాలన్న దృష్టితో ఉన్నాము, అదే భావనతో ముందుకు వెళ్తామని మనవి చేస్తున్నాను. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, అన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలని మేము కోరుకుంటున్నాము. ఆ విధంగా ఈరోజు రాష్ట్రప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రధమ ప్రాధాన్యత ఇస్తూ, మళ్లీ వ్యవసాయ రంగానికి జవజీవాలు పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే విధంగా చర్యలు చేపడుతున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. చిరస్మరణీయంగా రాజశేఖర రెడ్డి గారి నాయకత్వం చరిత్రలో మిగిలిపోతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కృష్ణా కెనాల్, గోదావరి కెనాల్స్ రెండలు ఏలూరు దగ్గర ఉన్నాయి. కాబట్టి, కృష్ణా కెనాల్, గోదావరి కెనాల్స్ రెండు కూడా అక్కడ అనుసంధానం చేసే విధంగా కట్టలను పటిష్టపరచినట్లయితే దాదాపు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీటి సమస్యలు పరిష్కారం అవడానికి అవకాశం ఉంటుంది. దానిని కూడా రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగాఆలోచన చేయాలి. ఏలూరు దగ్గర ఆ రెండింటిని అనుసంధానం చేసినట్లయితే, చాలా తక్కువ ఖర్చుతో రైతాంగాన్ని కాపాడటానికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఆ విషయమై, ఇంజనీర్లతో అలోచన చేసి దానిని కూడా పూర్తి చేసే కార్యక్రమాన్ని వెనువెంటనే చేయడానికి ఆస్కారం ఉంటుంది. అలాగే, ఇరిగేషన్ రంగంలో కాలువలను ఆధునికీకరణ చేయవలసిన అవసరం ఉంది. తూటిపేడి, గుర్రపుడెక్కలతో కాలువలు నిండి ఉన్నాయి. అవన్నీ పూర్తి చెసే విధంగా ఇరిగేషన్ శాఖామాత్యులు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అదే విధంగా, గతంలో ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి, ఒ.నెం. 236, 1.10.1989తేదీన ఇవ్వడం జరిగింది. ఖరీఫ్ సీజన్ మొదట్లో నలభై అయిదు రోజులకు అవసరం అయ్యే నీటిని ఇవ్వడానికి ఆ జి.ఒ విడుదల చేసారు. అదే విధంగా విద్యుత్ వినియోగాని ద్వితియ ప్రాధాన్యత ఇవ్వాలని, సాగునీటికి ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆ జి.ఒ పేర్కొనడం జరిగింది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ యం. బుద్ధప్రసాద్ : అధ్యక్షా, గతంలో ఉన్న ప్రభుత్వం ఆ జి.ఒను పట్టించుకోక, దానిని పక్కన పెట్టడంతో ఈరోజు డెల్టాలో సమస్యలు వచ్చాయి. కాబట్టి మళ్లీ ఆ జి.ఒను అమలు చేయాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా, కృష్ణా డెల్టా ఆధునికీకరణకు కూడా విజయ భాస్కర రెడ్డి గారి సమయంలో కొన్ని ప్రతిపాదనలు చేయడం జరిగింది. దానికి కూడా కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపడం జరిగింది కాబట్టి దానిని కూడా చేపట్టాలని కోరుతున్నాను. ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, మళ్లీ ఇరిగేషన్ రంగానికి జవజీవనాలు పోసి, సాగునీటి ప్రాజెక్టులన్నిటిని నిర్మాణం చేయించి, వ్యవసాయ రంగానికి ఇతోధికంగా ముందుకు తీసుకెళ్లాలని, ప్రజానీకానికి మేలు చేయాలనే తపనతో, రాజశేఖర రెడ్డి గారి వెనుక ఈ సభ మొత్తం వెన్నుదన్నుగా నిలవాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR. SPEAKER: Maruthi garu, you are an expert in irrigation. So please be specific and brief and complete in five minutes. సానా మారుతి: అధ్యక్షా, స్టేట్‌మెంట్‌లో మెన్షన్ చేసిన ప్రకారం 26 వర్క్స్ రెండేళ్లలో లేక అయిదేళ్లలో చేస్తామని క్యాటగిరైజ్ చేస్తామని చెప్పారు. It is also mentioned that the work started and languishing for various reasons including sub-optimal funds. ఒక ప్రాజెక్టు మొదలు పెట్టి, ఆలోచించుకొని, ఐడియా తీసుకొని, కాన్సెప్ట్‌వైజ్ తీసుకున్న తరువాత ఈ స్టేజ్‌కి రావాలంటే, ప్రాజెక్ట్ సైజుని బట్టి మినిమమ్ రెండుమూడేళ్లు పడుతుంది. So, that much of effort had gone when the Telugu Desam Party was in power. And now it is easy to continue them. కృష్ణా బేసిన్‌లో మనం మొత్తం వాడుకున్నామని మెన్షన్ చేసారు. కృష్ణాలో ఇప్పటికీ 300 టి.యం.సిల సముదాయానికి వెళ్తుంది. ఇప్పటికే, సెంచరీస్‌లో ఒకసారి రాని కరువు ప్రకృతి వైపరీత్యం వల్ల రెండేళ్లలో కృష్ణా బేసిన్‌లో వచ్చింది. దాని వల్ల రెండు సంవత్సరాలు కృష్ణా డెల్టాలో నీళ్లు ఇవ్వడం ఇబ్బంది అయింది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో అడుగున ఉన్నాయి. కాబట్టి వాటిని కొంతవరకు నింపడానికి మినిమమ్ 200 టి.యం.సిలు ఉంటే తప్ప నీళ్లు డెల్టాకు వదిలిపెట్టే పరిస్థితి లేదు. It may be delayed this year also. తెలుగు దేశం గవర్నమెంట్ అబ్జెక్ట్ చేసిందని, సుప్రీం కోర్టు వరకూ వెళ్తే మనం ఆపాము. ఇప్పటికీ మళ్లీ ప్రాజెక్టులు కడుతున్నారు. కృష్ణాలో వీటన్నింటికి ఏ విధంగా మనం సెటిల్ చేసుకుందామన్న యాక్షన్ ప్లాన్ ఉంటే బాగుంటుంది. స్టేట్‌మెంట్‌లో అది లేదు. How we are going to tackle that issue? లేకపోతే కృష్ణా డెల్టాకు ఇబ్బంది ఉంటుంది. Now, coming to Godavari basin, గోదావరిలో నీళ్లు, గోదావరీ పరివాహక ప్రాంతం దాటిన తరువాత ప్రాణహిత, ఇంద్రావతి కలిసిన తరువాత మనకు నీరు ఉంది. పై లెవల్‌లో లేదు. గోదావరి బేసిన్‌లో గోదావరి బేసిన్‌కి సంబంధించిన డిస్ట్రిక్ట్స్ మెదక్, నల్గొండ, అదిలాబాద్, కరీంనగర్ ఉన్నాయి, కొంత పోర్షన్ వరంగల్ ఉంటుంది. అయితే, ఇప్పుడు గోదావరి వాటర్స్ యుటిలైజేషన్‌లో మూడు వేల టి.యం.సిలు పోతుందని అనుకున్నాము. యాభై శాతం కన్నా యుటిలైజేషన్ లేదని అంటున్నాము, on-going and existing projects add చేస్తే 860 టి.యం.సిలు యుటిలైజ్ చేస్తున్నాము. కాకపోతే, మనకు అలాట్ అయ్యింది 1480 టి.యం.సిలు మాత్రమే. మిగతా వాటర్‌కి తెలుగుదేశం ప్రభుత్వం సమగ్రంగా ఒక ప్లాన్ తయారుచేసుకోవలసింది. ఇప్పుడు మనం పరివాహిక ప్రాంతం చూస్తే నిజామాబాద్‌లో we have got Lendi Project. ఆ లెండి ప్రాజెక్టు దాంట్లో మెన్షన్ కాలేదు. అది జుక్కల్ నియోజకవర్గంలో ఉంది, చాలా బ్యాక్‌వర్డ్ ఏరియా, ఇరవై అయిదు ఎకరాలు ఉంటుంది. దానిని గత సంవత్సరం 12.9 కోట్లు డబ్బు ఇచ్చి వాళ్లతో ఒప్పందం కుదుర్చుకున్నాము. ఎన్నేళ్ల నుండో పెండింగ్ ఉంది. దానిని స్టార్ట్ చేయడానికి వాళ్లు ముందుకు వచ్చారు, ఇప్పుడు రెడీ అయ్యింది. తరువాత, నిజామ్‌సాగర్ సంగతి తెలిసినదే. నిజామ్‌సాగర్ 1931లో స్టార్ట్ అయింది. అప్పుడు 58 టి.యం.సిల నీళ్లు వాడుకోడానికి కట్టారు. ఇప్పుడు ఏడు కాకపోయినా రెండు టి.యం.సిలు కూడా వాడుకోడానికి నోచుకోలేదు. ఇప్పుడది ఒక ఎగ్జిబిషన్ లాగ తయారయింది. దానికి గాను తెలుగుదేశం ప్రభుత్వంలో సింగిడామ్ రివర్ నుండి, కళ్యాణి రివర్ నుండి 1.5 టి.యం.సిలు అధనంగా సప్లై చేయడం జరిగింది. అదే కాకుండా ఎవరూ ఊహించని విధంగా పోచంపాడు ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నుండి దాదాపు 5 నుండి 10

టి.యం.సిలు లిఫ్ట్ చేయడానికి కూడా ప్రపోజల్ చేసి దానికి క్లియరెన్స్ గ్రాంట్ చేయడం జరిగింది. ఆ విషయం నిజామాబాద్ ప్రజలందరికి తెలుసు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును కట్టి నిజామ్‌సాగర్ ప్రాజెక్టును జీరో చేసాము. వాటర్ వదలడం లేదు, రావడం లేదు. అది అందరికి తెలుసు. ఇక అదిలాబాద్ విషయానికి వస్తే, అదిలాబాద్‌ను కంటిన్యూగా నెగ్లక్ట్ చేస్తూ వచ్చాము.

MR. SPEAKER: The House is looking for some suggestions through you.

శ్రీ సానా మారుతి(చొప్పదండి): ఒక్క SRSP తప్ప తక్కినవన్నీగోదావరి బేసిన్, కృష్ణా బేసిన్‌లోనే ఉన్నాయి. గోదావరి అప్పర్ బేసిన్‌కు లేవు. గోదావరి బేసిన్‌లో కరీంనగర్, మెదక్, నల్గొండ, అదిలాబాద్ ఉన్నాయి.

ఉ.11.00

అవన్నీ టేకప్ చేయాలి. మందాకిని కెనాల్ వుంది. కరీంనగర్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్ వన్ ఏ దశలో వుందో తమకు తెలుసు. వెయ్యి కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంక్ లోన్ తెచ్చి , ముఖ్యంగా కాకతీయ కెనాల్ కెపాసిటీ 3500 టియంసి కంటే ఎక్కువ వుంటే, అది ఎక్కడ తెగిపోతుందో అనే భయం వున్నా ఆ కెనాల్‌ను 9200 టియంసి కెపాసిటీ వరకు తెచ్చాము. That is the major achievement in S.R.S.P. I am proud to say that. మనం ఎలైన్‌మెంట్ చేసి ప్రతి కెనాల్‌కు సంబంధించి టెయిల్ ఎండ్ భూములవరకు నీరు వెళ్లేటట్లు చేసి, నీటిని ఆదా చేయాలి. ఈరోజు శ్రీరాంసాగర్ స్టేజ్ వన్ క్రింద 9.6 లక్షల ఎకరాలకు నీరు యిచ్చే పరిస్థితిని కల్పించాము. ఇదివరకే యిచ్చారు. డోర్నకల్ వరకు యిప్పుడు యిస్తున్నాము. పూర్తి ఏరియాకు పొటెన్షియల్ క్రియేట్ చేయడం జరిగింది. 1996లో రెండున్నర లక్షల ఎకరాల భూమి సాగు అవుతూ వుండగా యిప్పుడు రెండు పంటలు తీసుకుంటే మొత్తం 12 లక్షల ఎకరాల భూమి సాగు అవుతోంది. ఈ గణాంకాలతో ఎగ్రికల్చర్ ప్రాజెక్ట్స్ ఎఫెక్ట్ తెలియదు. ఎగ్రికల్చర్ మార్కెట్ యార్డ్స్‌కు వెళ్లి 1996లో వున్న ఎగ్రికల్చర్ ప్రొడ్యూస్ ఎంత , యిప్పుడు ఎంత వుందనేది చూడాలి. కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి మన గణాంకాలు సరిగా లేవు. ఫిగర్స్ సరిగా లేవు. ఐడి ప్రాజెక్టులకు సంబంధించి 10 లక్షల ఎకరాలు అని లక్ష్యం పెట్టుకుంటాము. వెట్ కల్టివేషన్ చేస్తారు, అది 5,6 లక్షల ఎకరాలు వుంటుంది. Full utilisation of water is there. ఇరిగేషన్ ట్యాంక్స్‌కు సంబంధించిన గణాంకాలు కూడా సరిగా లేవు. కొన్ని ట్యాంక్స్‌కే యిరిగేషన్ సెస్ వుంటుంది. ఐదు నెలలు ఫుల్ ఫ్లో వాటర్ వుంటే ఆ ట్యాంక్స్‌కు వాటర్ సెస్ వుంటుంది. అటువంటివి 12 వేల ట్యాంక్స్ వున్నాయి. ఇరిగేషన్‌కు సంబంధించి 86 వేలు పంచాయతీరాజ్ ట్యాంక్స్ వున్నాయి. ఇటువంటి వాటికి ఎవరి దగ్గర ఎకౌంట్ వుండదు. వాటర్‌సెస్ కలెక్ట్ చేసే ట్యాంక్స్ కొన్ని మాత్రమే వుంటాయి. గణాంకాలు కూడా కరెక్ట్‌గా లేవు. కరీంనగర్ జిల్లాకు వస్తే శ్రీరాంసాగర్ స్టేజ్ వన్ అయిందండీ. దానికి అప్‌ల్యాండ్ ఏరియా చాలా వుంది. గోదావరిలో యస్ఆర్‌యస్‌పి దగ్గర నీరు తగ్గింది. అంతకుమించి మాకు అవకాశం లేదు. ఎల్లంపల్లిలో నీరు వుంది. దానికొరకు శాస్త్రీయంగా వాటర్ బ్యాలెన్స్‌ను స్టడీ చేయడం జరిగింది. అక్కడ 65 టియంసి వాటర్ ఎవైలబుల్‌గా వున్నట్లు నిర్ధారణ అయింది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా అదిలాబాదు జిల్లాలోని మందాకిని కెనాల్‌కు నీరు యివ్వవచ్చు. ఇటు యన్‌టిపిసికి 10 టియంసి నీరు యిస్తూ, ఐదు టియంసి నీటిని సేవ్ చేసి అలీసాగర్, గుత్పాకు కూడా వాడుకుందాము. యన్‌టిపిసికి యిచ్చేది యిస్తూనే నీటిని ఆదా చేసి , గోదావరి నుండి డైరెక్ట్ లిఫ్ట్ యిచ్చి నిజమాబాద్ డిస్ట్రిక్ట్‌కు తరువాత కరీంనగర్‌లో కొంత ప్రాంతానికి యివ్వవచ్చు. గత నాలుగు సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లా మెట్టప్రాంతాల వారు కరువుకాటకాలతో చాలా అల్లాడుతున్నారు. డ్రింకింగ్ వాటర్ లేదు. కరీంనగర్‌లో ముఖ్యంగా జగిత్యాల్ కాన్‌స్టిట్యుయెన్సీ, చొప్పదండి కాన్‌స్టిట్యుయెన్సీ, సిరిసిల్లా, నేరెళ్ల, ఇందుర్తి, హుజూరాబాద్, ఈ మొత్తం ఏరియాలకు, యిన్‌క్లూడింగ్ సిద్దిపేట్ ఆరు లక్షల ఎకరాలకు సరిపోయే నీరు అక్కడ వుంది.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎస్. మారుతి: దానిని గురించి కూడా స్టడీ చేయడం జరిగింది. వాటర్ ఎలకేషన్ కూడా చేశాము. ఎల్లంపల్లి నుండి ఏ ఏరియాలకు యివ్వాలనేది, గోదావరి నుండి లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా ఏ ఏరియాలకు యివ్వాలనేది , దీనికి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఇంటిగ్రేట్ చేసి ఆలోచన చేయడం జరిగింది. ఎందుకంటే ఫ్లడ్ ఫ్లో కెనాల్ అపనమ్మకమైంది. అది డీప్‌గా పోతుంది కాబట్టి చొప్పదండి, జగిత్యాల్ ఏరియాలకు చుట్టుపక్కల వాటర్ టేబుల్ తగ్గే అవకాశం వుంది. అందువల్ల అది బెనిఫిట్ కాదు. మిడ్ మానేర్ వచ్చిన తరువాత క్రింది వారికి లాభం చేకూరవచ్చు కాని అప్ టు మిడ్ మానేర్ వాటర్ టేబుల్ తగ్గే అవకాశం వుంది. అందువల్ల ఈ వాటర్‌ను యింటిగ్రేట్ చేసి సమన్వయంతో మెట్ట ప్రాంతాలలో ఐదారు లక్షల ఎక రాలకు నీరు యిచ్చే అవకాశం వుంది. దానికొరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆల్‌రెడీ ఇంటిగ్రేటెడ్ సర్వే చేయడం కోసం ఆదేశాలను ఛీఫ్ ఇంజనీర్, జియల్‌ఐయస్ కి యివ్వడం జరిగింది. అది దీనిలో యిన్‌క్లూడ్ చేయలేదు. ఎల్లంపల్లిని మెన్షన్ చేశారు. ఎల్లంపల్లికి యింటర్ స్టేట్ యిస్యూ లేదు. మన క్యాచ్‌మెంట్ ఏరియా వాటరే వుంది. ఎల్లం పల్లిని ఫైవ్ యియర్స్‌లో కాకుండా టు యియర్స్‌లో పూర్తి చేసే విధంగా పెట్టుకుంటే బాగుంటుంది. ఆనరబుల్ ఎండోమెంట్స్ మినిస్టర్ గారు మాట్లాడినప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టును మొదటి దశలోనే తీసుకుంటామని హామీ యిచ్చారు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎస్. మారుతి: దుమ్ముగూడేనికి సంబంధించి ఎస్టిమేట్ అయింది, ప్లాన్ అయింది. ఇంటర్ స్టేట్ యిస్యూ కూడా లేదు. దాన్ని యిమీడియేట్‌గా టేకప్ చేయవచ్చు.

మిస్టర్ స్పీకర్: బడ్జెట్ సెషన్‌లో యివన్నీ మాట్లాడవచ్చు. ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎస్. మారుతి: ఇచ్చంపల్లి, పోలవరం రెండూ వున్నాయి. 1997 నుండి, పోలవరం ప్రాజెక్ట్, ఇచ్చంపల్లి తీసుకోవాలనే వుద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు ప్రైమ్ మినిస్టర్‌తో కలిసి, సిడబ్ల్యుసిలో పెండింగ్ వుంది కాబట్టి , మనం పంపుతే వంద ఆబ్జర్వేషన్స్ సిడబ్ల్యుసి నుండి వస్తాయి కాబట్టి, అందుకు టైమ్ చాలా పడుతుంది కాబట్టి హైలెవెల్ కమిటీ ఒకటి వేయించి వారి ద్వారా మాట్లాడి చేస్తే బాగుంటుందనే వుద్దేశంతో అపోజిషన్ పార్టీస్‌తో కూడా మీటింగ్ పెట్టుకోవడం జరిగింది. తమ ప్రాంతం ముంపుకు గురవుతుందనే వుద్దేశంతో ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కు ఎట్టి పరిస్థితుల్లోను ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. 112.77 మీటర్లు ఎత్తు వున్న దాన్ని 95 మీటర్లకు తగ్గించడానికి మనం ఒప్పుకున్నాము. మహరాష్ట్ర వారు ఒప్పుకున్నారు. కానీ ఛత్తీస్‌ఘడ్ వారు స్ట్రెయిట్ ఎవే అపోజ్ చేస్తున్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ త్వరలో వచ్చే అవకాశం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలతో మాట్లాడినప్పటికీ, అక్కడ ముంపుకు అవకాశం వున్నందున వారు ఎట్టిపరిస్థితుల్లోను ఒప్పుకోవడం లేదు. కట్టలు కట్టి నీరు రాకుండా చేస్తామన్నా, ముంపు భూములన్నింటికి నష్టపరిహారం యిస్తామన్నా వారు ఒప్పుకోవడం లేదు. దానికి ఆల్టర్‌నేటివ్‌గా మనం డిజైన్ మార్చుకొని వారి ఏరియాలో ముంపు లేకుండా మన ప్రాజెక్ట్‌ను మనం నిర్మించుకుందామనే వుద్దేశంతో మరలా కొత్తగా ప్రపోజల్స్ నాలుగు నెలల క్రితం సిడబ్ల్యుసికి పంపించాము. ఇది గోదావరి బేసిన్‌లో ముఖ్యమైంది. ఇచ్చంపల్లి నిర్మాణం లేట్ అవుతున్నది కాబట్టి as per Tribunal we will ask and Andhra Pradesh can use the water. అందుకని గోదావరి లిఫ్ట్ యిరిగేషన్ పేరు పెట్టాము.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం): త్రాగడానికి నీరు లేదని వారికి ఈరోజు జ్ఞాపకం వచ్చింది. అక్కడ ఇంజనీర్‌గా వుండి ఏ పనీ చేయనందుకు మీకు టికెట్ యిచ్చారు.

శ్రీ యల్. రాజారావు(పాడేరు): అధ్యక్షా, ముందుగా బియస్‌పి పార్టీ తరపున, నా తరఫున, నా ప్రజల తరఫున మీరు సభాపతిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గౌరవ భారీ నీటి పారుదల శాఖామాత్యులు ఐదు సంవత్సరాల కాలంలో సుమారు 26 ప్రాజెక్టులను నిర్మిస్తామని అంటున్నారు. మాది గిరిజన ప్రాంతం అయినందున, ఈ ప్రాజెక్టుల నిర్మాణం వలన , ఈ ప్రాజెక్టుల పరిధిలో వున్న 23 జిల్లాలలోని గిరిజన ప్రాంతాలకు చెందిన భూములకు నీటి సదుపాయాలు ఏమయినా కల్పించడతాయా? ఎందుకంటే గిరిజన ప్రాంతం ప్రత్యేకమైనది. అక్కడి జీవన విధానం ప్రత్యేకమైనది.

ఉ.11.10

అక్కడ భౌగోళిక పరిస్థితులు ప్రత్యేకమైనవి. ఈ ప్రాజెక్టులు నిర్మించడం వల్ల కుడా అక్కడ నీటి సదుపాయాలు అందే అవకాశం లేదు. గతంలో కూడా మైదాన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సదుపాయాలు అందచేయడానికి రిజర్వాయర్స్ ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాలకు దాని వల్ల ఉపయోగం జరగలేదు. అదే పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలకు కరెంటు సదుపాయం కాని, తాగడానికి మంచినీటి సదుపాయాలు కాని అందలేదు. కనుక గిరిజన ప్రాంతాల తరఫున మేము కోరేది, తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వచ్చేది ఏమంటే రాబోయే 5 సంవత్సరాలలో మొత్తం 26 భారీ ప్రాజెక్టులను నిర్మించే తరుణంలో ఈ ప్రాజెక్టుల పరిధిలో గిరిజన ప్రాంతాలకు చెందిన సాగునీరు భూములు ఎన్ని ఉన్నాయి, ఎక్కడున్నాయి అన్నది ఆలోచన చేసి నిర్మించాలి. ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంతాలలో ఎన్ని ఎకరాలకు సాగునీటికి సదుపాయం కలుగుతుంది, వ్యవసాయ భూములు ఎన్ని ఉన్నాయి అన్నది ఆలోచన చేసి ఆలోచించి ఈ భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం కేటాయించే నిధులలో గిరిజన ప్రాంతాలకు ఏ మేరకు కేటాయిస్తారు, ఏ మేరకు ఉపయోగపడుతుంది అన్న సమాచారం కావాలి. గిరిజన ప్రాంతాలు ప్రత్యేకమైనవి. అక్కడి పరిస్థితులు ప్రత్యేకమైనవి. ప్రత్యేకమైనవి అని ఎందుకు చెబుతున్నానంటే ఈ మైదాన ప్రాంతాలలోని రైతులు అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక చనిపోతున్నారు. ఇక్కడ మా ఏజెన్సీ ప్రాంతంలో తిండి లేక చిన్న చిన్న జబ్బులతో ప్రజలు చనిపోతున్నారు. అందుకని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వ్యాధుల మూలంగా ఇక్కడి ప్రజలు చనిపోతున్నారు అంటే తిండి లేక సరైన ఆహారం లేక ఆకలి చావులు జరుగుతున్నాయి. ఆకలి చావులుగా వీటిని గుర్తించాలి. ఇక్కడి చావులను ఆకలి చావులుగా గుర్తించి మైదాన ప్రాంత రైతులు అప్పులు తీర్చలేక చనిపోతుంటే ఏ విధంగా మీరు ఆర్థిక సహాయం అంద చేస్తున్నారో అదే విధంగా గిరిజన ప్రాంతంలోని వారికి ఈ ప్యాకేజీని వర్తింప చేయాలి. సరైన వైద్య సదుపాయం లేక చనిపోతున్న గిరిజన ప్రాంత ప్రజలకు, రైతులకు ఇదే ప్యాకేజీని వర్తింప చేయాలని కోరుతున్నాను. అక్కడ జరుగుతున్న పరిస్థితులు హెల్త్‌కి సబంధించినవి. సబ్జెక్టు ఇక్కడ అది కాకపోయినా కూడా చెప్పవలసిన అవసరం ఉంది. 1999 లో చాలా మంది తిండిలేక చనిపోయారు. వ్యాధుల ద్వారా వేలాది మంది చనిపోతున్నారు. మలేరియా వల్ల 300 మంది చనిపోయారు. చలి జ్వరం వచ్చిన రెండు మూడు రోజులలో చని పోతున్నారు. నిన్న చూసిన మనిషి ఈ రోజు ఉండడం లేదు. అంటే అక్కడ మా గిరిజన ప్రాంతంలో ఉన్న వారికి సంపద ఈ చావులే. దాని నుంచి బయట పడలేకపోతున్నారు. కనుక ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని ఆలోచన చేయాలి. మైదాన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే నిర్ణయాలు తీసుకుంటే సరైన పద్ధతిలో న్యాయం జరగదు. గిరిజన ప్రాంతాల యొక్క భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, వాటిని అర్థం చేసుకుని అక్కడున్న అవసరాలకు అనుగుణంగా నిధులను కేటాయించినప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. మా ప్రాంత అవసరాలను దృష్టిలో పెట్టుకుని మినీ రిజర్వాయర్లను, చెక్ డ్యామ్స్‌ను నిర్మించాలని కోరుతున్నాను. దానికి తగిన విధంగా నిధులను కేటాయించవలసిన అవసరం ఉంది. మినీ రిజర్వాయర్లు, చెక్ డ్యామ్స్ నిర్మించినట్లయితే సాగునీరు అందడానికి అవకాశం ఉంటుంది. భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి మైదాన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయిస్తున్నారు. గిరిజన ప్రాంతాలకు ఒక్క రూపాయి అందడం లేదు. చెక్ డ్యామ్స్ వల్ల గిరిజన ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. కనుక గిరిజన ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకట్ రెడ్డి(మునుగోడు):- అధ్యక్షా, ఈ నూతన ప్రభుత్వం సాగునీటి వనరులు కల్పించడానికి భారీ ప్రాజెక్టులు రాబోయే 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని సంకల్పం చేయడం చాలా హర్షించదగిన విషయం. ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల మన రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు వారు ప్రారంభించిన ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడానికి ఆలోచన చేసే దశలో ఉన్నాము. నిజంగా అవి పూర్తి అయి ఉంటే గోదావరి జలాల మీద కేంద్రీకరిస్తే, ఇవ్వాళ మన రాష్ట్రం అంతా సర్వతోముఖాభివృద్ధి జరిగి ఉండేది. ఏది ఏమైనా ఇవ్వాళ ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్ ఆలోచించి రెండు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు, మొత్తం 5 సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామనడం చాలా సంతోషకరమైన విషయం. చాలా రోజుల నుంచి శంకుస్థాపన చేయబడి నిర్లక్ష్యానికి గురయ్యి, వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయి. అందువల్ల ఇవ్వాళ ప్రాధాన్యతా క్రమంలో తెలంగాణా, రాయలసీమ, ఉత్తర ఆంధ్ర అన్ని ప్రాంతాలకు చెందిన ప్రాజెక్టులను కూడా అందరికీ ఉపయోగపడే విధంగా అఖిలపక్ష సమావేశం నిర్వహించి అందులో ఈ ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను తీసుకుని పూర్తి చేస్తే బాగుంటుందని నా సూచన.

అలాగే ఇవ్వాళ మనం గోదావరి కృష్ణా జలాలను అనుసంధానం చేయవలసిన అవసరం ఉంది. వీటి గురించి ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచన చేస్తున్నారు. ఇంతకు ముందు గౌరవ శాసన సభ్యులు అనేకమంది వెలిబుచ్చినట్లు ఎల్లంపల్లి, దుమ్ముగూడెం ప్రాజెక్టులను చేపట్టి గోదావరి జలాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే, కృష్ణా జలాల మీద కొంత వత్తిడి తగ్గడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ఇవ్వాళ నల్గొండ జిల్లాలో ఎస్.ఎల్.బి.సి టనెల్ ద్వారా రావాలని ప్రభుత్వ ఆలోచన ఉంది. గత ప్రభుత్వం తాత్కాలికంగా ఎత్తిపోతల పథకం పూర్తి చేసి తరువాత టనెల్ చేపడతామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ విఫలం అయ్యి ఎత్తిపోతల పథకాలు పూర్తి కాలేదు. రాబోయే 5 సంవత్సరాలలో నల్గొండ జిల్లాలో తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడే ప్రమాదం ఉంది. దయచేసి ఈ ప్రభుత్వం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టును రాబోయే రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అలాగే నాగార్జున సాగర్ ఎడమ కాలువ పూర్తి చేయడం వల్ల విద్యుత్ కొరత ఏర్పడకుండా భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే నాగార్జునసాగర్ ఎడ మ కాలువ, ఎస్.ఎల్.బి.సి, మునుగోడు పూర్తి చేయాలి. దేవరకొండ నియోజక వర్గం శాశ్వతంగా ఎడారిగా ఉండే ప్రమాదం ఉంది. అందువల్ల కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని నల్గొండ జిల్లాకు పొడిగించడం ద్వారా దేవరకొండ నియోజక వర్గం సగ భాగం తాగునీరు రావడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారు ఇవన్నీ ఆలోచన చేయాలి. భారత దేశం మొత్తం మీద ఇక్కడే ఫ్లోరిన్ పీడిత గ్రామాలు ఉన్నాయి. భారత దేశంలో ఉన్న జిల్లాల్లో రికార్డయిన జిల్లా కాబట్టి ఇక్కడ తాగునీటి సమస్య పరిష్కారం కావాలి. సాగునీరు పరిష్కారం అయితే తప్ప తాగునీరు సమస్య తీరే అవకాశం లేదు. అందువల్ల దీనికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి జిల్లాలో నిర్మాణంలో ఉన్న చిన్న, మధ్య తరహా ప్రాజెక్టులు పూర్తి చేసినట్లయితే లిఫ్ట్ ద్వారా సాగు చేయడానికి అవకాశం ఉంది. దాని ద్వారా బోర్లు, బావులు తవ్వుకోవడానికి అవకాశం ఉంటుంది. మానేరు డ్యామ్ ద్వారా కరవు పీడిత ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించడానికి అవకాశం ఉంటుంది. ఇవన్ని కూడా పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆలోచన వచ్చినందుకు అభినందిస్తున్నాను. అఖిలపక్ష కమిటీ ద్వారా టాప్ ప్రయారిటీ తీసుకుని ఇచ్చిన మాట నిలబెట్టుకుని 5 సంవత్సరాల కాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.11.20

శ్రీ యస్. గంగారాం (జుక్కాల్): అధ్యక్షా, ఏకగ్రీవంగా సభాధ్యక్షునిగా ఎన్నికైనందుకు మిమ్ములను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. ' లెండి' ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ మరియు మహరాష్ట్ర మధ్య నెలకొని వున్న అంతర్‌రాష్ట్రీయ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి 6.10.1975 నాడు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్ట్ నాందేడ్ జిల్లా , మొఖేడ్ తాలూకాలోని గోసెల గ్రామంలో వుంది. ఈ ప్రాజెక్ట్ 20.46 కిలోమీటర్స్ వద్ద విడిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా జుక్కల్‌కు అంటే నా నియోజకవర్గానికి

వచ్చిన తరువాత, 35 కిలోమీటర్ల కాలవ ద్వారా 35 గ్రామాలలోని సుమారు 22 వేల హెక్టార్ల భూమికి సాగునీటిని అందిస్తోంది. గ్రౌండ్ వాటర్ ద్వారా 2.43 టియంసి నీరు లభ్యం కాగా, సుమారు 5,709 ఎకరాల భూమికి సాగునీరు లభ్యం అవుతోంది. ఇది మూడు సంవత్సరాల్లో పూర్తి కావలసిన ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహరాష్ట్రకు 62 టియంసి, ఆంధ్రకు 38 టియంసి వాటర్ రావలసి వుంది. 1999 – 2000 సంవత్సరం నాటికి ఈ ప్రాజెక్ట్ యొక్క నిర్మాణ వ్యయం రు. 275.83 కోట్లు. ఇప్పుడు లెక్క చూసినట్లయితే అంచనా వ్యయం యింకా పెరుగుతుంది. 18.11.03 తేదీనాడు మన ప్రభుత్వం రు. 18.98 కోట్లు మహరాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది. ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్ 1986 – 87లో ప్రారంభమైనప్పటికీ యిప్పటికీ అదే దశ వుంది. మేము చెప్పడం బాగుండదేమో గాని, గత ప్రభుత్వంలో గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలకు , ఎన్నికలకు ముందు అప్పటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రచారం కోసం హెలికాప్టర్‌లో వచ్చి ప్రారంభించారు. ఐదు సంవత్సరాల కాలం పూర్తి అయినప్పటికీ అక్కడ ఎలాంటి పనులు జరగలేదు. మా జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావుగారు భారీ నీటి పారుదల శాఖా మంత్రిగా వున్నప్పుడు కేవలం ప్రచారానికి పని చేశారు తప్ప అక్కడి రైతులకు పని కల్పించలేకపోయారు. ఈనాడు మా నాయకుడు రాజశేఖరరెడ్డి గారు ముఖ్య మంత్రిగా ఏ మాట చెప్పినా అది నెరవేర్చుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలమేరకు ఆయన రైతులకు విద్యుత్ బకాయిలను మాఫీ చేశారు. అంతే కాకుండా వారికి ఉచిత విద్యుత్‌ను యివ్వడం తామంతా కూడా చూశారు. గౌరవ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ మీడియా ద్వారా ' కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ వుండదు. బల్బ్ వెలగదు. విద్యుత్ వైర్ పట్టుకుంటే షాక్ కూడా కొట్టద ని అన్నారు. ఈ నాడు గౌరవ ప్రతిపక్షనాయకులు వున్నారు. ఎందరో ఓడిపోయిన ఎంఎల్ఏలు వున్నారు నా జిల్లాలో. ఈనాడు మేము రైతులకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాము. వారు బల్బ్‌కు సంబంధించిన మెయిన్ వైర్ పట్టుకుంటే బాగుంటుందని కోరుతూ ఈయొక్క ప్రాజెక్ట్‌ను యిన్‌క్లూడ్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: This is one sector on which there is consensus among all political parties about its importance. No doubt, irrigation is the lifeline of the farmers. About 40 per cent of the State's gross cropped area is irrigated and irrigation's contribution to State agricultural production is about 60 per cent. It is in irrigated areas where the bulk of agricultural growth has occurred.

Sustained development of irrigation facilities in the backward and drought prone regions such as Telangana and Rayalaseema in the State is necessary. Proper development of irrigation Sector would help alleviation of poverty in the upland and backward areas by providing sustained income to farmers, increase in wage employment and availability of water for human and cattle consumption and industrial activities.

According to estimates, the total cultivable land in the State is 393 lakh acres out of which 293 lakh acres is being cultivated at present. The total irrigation potential in the State is 217 lakh acres but the irrigated area at present is only 153 lakh acres. The total river availability is 2,764 tmc and about 1800 tmc is being utilized. The balance of 964 tmc needs to be utilized through the projects under implementation as well as those proposed to be taken up.

The successive governments claimed to have accorded highest priority for the complementation of on-going irrigation projects and to secure clearances for the pending projects. In the election manifestos for the recent elections, both the Congress and Telugu Desam Party promised to expedite the work on all the ongoing projects and complete them within the next five years.

While the Congress assured to complete all the ongoing and new projects with a massive outlay of Rs. 46,000 crore to create additional irrigation potential of 65 lakh acres in the five year time-frame, the Telugu Desam too had promised to complete all ongoing projects to create irrigation facility for 25 lakh acres at an outlay of Rs. 30,000 crore.

However, the people particularly the faring community that suffered hardships in the nine years of Telugu Desam rule, believed the Congress promises rather than reposing their faith again in the TDP which failed to fulfill their aspirations during its two terms in power.

Though as much as Rs. 2,500 crore was spent on Neeru-Meeru programme for recharging the groundwater table in the last five years in the State, the impact has been anybody's guess. Similarly, the expenditure of Rs. 1,000 crore on watershed development programme in recent years has not yielded commensurate returns.

Work was started on several new projects during the TDP rule during 1983-89 and again during 1994-2004 but these projects are yet to be completed. Only Jurala has been partially completed while projects such as Telugu Ganga, Srisailam right branch canal, A Madhava Reddy canal, Somasila, Vamsadhara Stage-II and Tungabhadra high level canal stage-II have been languishing all these years.

Even on the new projects work has proceeded on a snail's pace, particularly on Sriramsagar Stae-II, flood flow canal, Bhima, Galeru Nagari, Nettampadu, Kalvakurthy, Veligonda, Handri Neeva canal which are expected to benefit the parched lands in ther backward Telangana and Rayalaseema regions. Polavaram project to benefit the costal belt has remained on paper. Godavari lift irrigation project, too has not been taken up so far though the foundation stone was laid for its post-haste in a bid to score a political point after the Telangana Rashtra Samithi was launched in 2001.

I do not want to dwell so much on what the previous government did or did not do. Perhaps, if the TDP had completed the irrigation projects on a war-footing, it would not have been occupying the opposition benches today. I may add a word of caution to the new Congress as well. If you do not keep your promise on the irrigation front, you may have troubled times five years hence.

In the Governor's address, the Congress government has outlined its priorities and the statement made by the government for today's debate on the irrigation projects also underscores the importance attached to this critical sector. Certain milestones have also been fixed for the completion of projects such as SRBC and KC canal modernization project. All the ongoing projects as well as new projects on the river godavari would need to be completed, as promised, within five years.

The people in Telangana have suffered gross neglect due to the under-exploitation of the vast potential available in the river Godavari. With a view to ensuring full utilization of the waters of Godavari for the development of backward areas of Telangana and north coastal Andhra the previous government had set up the Godavari Water Utilization Authority in April 1999.

ఉ.11.30

The previous Government set up Godavari Water Utilisation Authority way back in 1999. Can anybody explain what is the purpose served by this Authroity in the last five years apart from being an ornamental body? The Congress Government's action plan for irrigation sector requires a huge outlay of Rs.46,000 crores over the next five years, i.e.,Rs.9,200 crores every year till the financial year 2008-2009. Will the Hon'ble Minister concerned or the Hon'ble Chief Minister take the House into confidence and explain in detail as to how the Government proposes to raise the resources of this magnitude? We were told by the previous regime that Australian Government has agreed to extend financial assistance for taking up four projects on River Godavari, including Godavari Lift Irrigation, Polavaram, Yellampally projects. What is the status of negotiations on this front? I hope the Hon'ble Chief Minister or Hon'ble Minister for Irrigation will clarify these issues. We have seen lot of lethargy on the issues of irrigation projects earlier. What is needed is urgent action. People want no excuses as of now.

I thank you very much for giving me this opportunity.

మిస్టర్ స్పీకర్ : మిగతా సభ్యులకు క్లారిఫికేషన్స్ అడిగేందుకు అవకాశం ఇవ్వబడుతుంది. ఇప్పుడు మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారి రిప్లయ్.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం): అధ్యక్షా, నాకు రెండు నిమిషాల టైమ్ ఇవ్వండి....

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, వెనుకబడిన మా మహబూబ్‌నగర్ జిల్లా గురించి చెప్పవలసి ఉంది.

మిస్టర్ స్పీకర్ : సమయం లేదు. నాకు కూడా కొన్ని లిమిటేషన్స్ ఉన్నాయి. నర్సిరెడ్డిగారూ రెండు నిమిషాల్లో ముగించండి.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, భారీ నీటిపారుదల శాఖామాత్యులు రైతు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని స్టేట్‌మెంట్‌ను సభలో పెట్టడం చాలా సంతోషం . మీరు తక్కువ సమయం ఇచ్చారు. కాబట్టి అందులోనే పూర్తి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది, అయితే అవి అమలుకు నోచుకోకుండా ఉన్నాయి, ఈ ప్రాజెక్టులపై పెట్టుబడులు అతి తక్కువ స్థాయిలో ఉండటం, గతంలో ఈ ప్రాజెక్టుల పనితీరు సంతృప్తికరంగా లేదని చెప్పారు అధ్యక్షా. ఏ కారణం చేత ప్రాజెక్టులు పూర్తికాలేదో ఆ కారణాల గురించి చెప్పలేదు.

మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు ఉంది. దాని యొక్క పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 17.84 టిఎంసిలు కాగా, కేవలం 10 టిఎంసిల నీటిని నిలువ చేసే విధంగా మాత్రమే రిజర్వాయర్ నిర్మించడం జరిగింది. 17.84 టిఎంసిలకు బదులుగా 10 టిఎంసిలకు కుదించడం చాల అన్యాయం . కరవుకాటకాలతో అల్లాడే మా మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకొనే ఈ జూరాల ప్రాజెక్టుకు కేటాంచిన పూర్తి నీటి సామర్థ్యాన్ని కుదించడం చాల గొప్ప అన్యాయం . ఈ ప్రాజెక్టును 1981 సంవత్సరంలో ప్రారంభించారు. అంటే దాదాపు 23 సంవత్సరాలైనా ఈ రోజు వరకు పూర్తి కాలేదు. 10 టిఎంసిల నీటి సామర్థ్యంతో నిర్మించినా, అందులో కేవలం 6 టిఎంసిల నీటిని మాత్రమే నిలువ చేస్తున్నారు. ఆ విధంగా నిలువ చేసిన నీటిలో తిరిగి కేవలం రెండు టిఎంసిల నీరు మాత్రమే రైతులకు ఉపయోగపడుతున్నది. ఈ ప్రాజెక్టు కింద 1,02,000 ఎకరాల ఆయకట్టు ఉంటే, ఈ రోజున అతి కష్టం మీద 10,15 వేల ఎకరాలకు కూడా నీరు అందడం లేదు. దీనికి కారణం ఏమిటంటే, ఈ రిజర్వాయర్‌లో ఆరు టిఎంసిల కంటే ఎక్కువగా నీటిని నిలువచేస్తే పైన ఉన్న కర్ణా టకలోని కొన్ని గ్రామాలు ముంపుకు గురవుతాయి. కర్ణాటకలో ముంపుకు గురయిన గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది. పాత ప్రభుత్వం దానిని చెల్లించలేదు. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఆ నష్టపరిహారం చెల్లించాలి.......

డా.ఎన్. జనార్ధనరెడ్డి : 20 కోట్ల రూ.లు ఇచ్చాం .....

శ్రీ సి. నర్సిరెడ్డి : చేస్తే నీరు రావాలి కదా ! ఆ కర్ణాటక వాళ్లు ఆదేశిస్తున్నారు ఆరు టిఎంసిల కంటే ఎక్కువ నీరు నిల్వ చేయవద్దు, మా గ్రామాలు మునిగిపోతాయంటున్నారు. దానివల్ల రిజర్వాయరులో అతి తక్కువగా నీటిని నిలువ చేస్తున్నారు. అది రైతులకు ఏ మాత్రం ఉపయోగంగా లేదు. ప్రాజెక్టు పూర్తయినా, ఆ మేరకు రైతులకు లాభం కల్గడం లేదు.

అదే విధంగా భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. దానిని కూడా కరవు కాటకాలకు గురయ్యే ప్రాంతంలో నిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దానికి అన్ని క్లియరెన్సులున్నాయి. .......

మిస్టర్ స్పీకర్ : మీరు ఎక్కువ మాట్లాడితే, మినిస్టర్‌గారికి తక్కువ టైమ్ దొరుకుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి : అధ్యక్షా, దానికి అన్ని క్లియరెన్సులున్నాయి. దయచేసి ఆ ప్రాజెక్టును వెంటనే చేపట్టినట్లయితే, తరుచు కరవు కాటకాలకు గురయ్యే ప్రాంతానికి, రైతాంగానికి చాలా సహాయంగా ఉంటుంది. దానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఉంది. నీటి కేటాయింపు ఉంది. ఎలాంటి అభ్యంతరాలు లేవు. కాబట్టి దానికి వెంటనే ప్రాధాన్యత ఇచ్చి, దానిని పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి : నాకు రెండు నిమిషాలివ్వండి అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను కదా, క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇస్తాను. వారి సమాధానం అయిన తరువాత ....ప్లీజ్ ...

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇది ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న విషయము. దానిని గుర్తించినందువల్లే ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈనాడు ఈ చట్టసభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. బహుశా ఈ అంశం యొక్క ప్రాధాన్యతను అటు ప్రజలు, ఇటు ఈ సభలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా గుర్తించారని భావిస్తున్నాను.

ఈరోజున ఈ స్టేట్‌మెంట్ మీద 11 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. నాగం జనార్దనరెడ్డిగారు, ముకుందరెడ్డిగారు, ఇంద్రకరణ్‌రెడ్డిగారు, వీరభద్రరావుగారు, బుద్ధ ప్రసాద్‌గారు, మారుతిగారు, రాజారావుగారు, వెంకటరెడ్డిగారు, గంగారామ్‌గారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు, నర్సిరెడ్డిగారు మాట్లాడారు.

ప్రజల అవసరాలను గుర్తించడం, గుర్తించడమే కాకుండా, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం ప్రభుత్వాల లక్ష్యంగా రాజకీయ పార్టీల ఎన్నికల మ్యానిఫెస్టోలుగా రూపొందించడం మనం చూస్తూ ఉన్నాం . కాని ఆ మేరకు అభివృద్ధి జరిగిందా అనే విషయాన్ని ఒకసారి సమీక్షించుకోవాలంటే, అభివృద్ధి నిర్వచనం, అభివృద్ధికి గల కొలమానాన్ని మరొక్కసారి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. దానిని ఈ ప్రభుత్వం గుర్తించింది. ఈ రాష్ట్రంలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను కలుపుకుని 70 శాతం ప్రజలు ఆధారపడ్డారు. అందుకే ఈ రంగానికి ఊతం ఇవ్వడానికి, కొత్త రూపు కల్పించడానికి ఈ రంగం అభివృద్ధి చెందితేనే తప్ప అభివృద్ధికి నిర్వచనం కాని, కొలమానం కాని లభించదని గుర్తించే ఈ రోజున ఈ ప్రభుత్వం నీటిపారుదల రంగానికి పెద్ద పీట వేస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా ఈ వ్యవసాయ రంచ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు మొట్టమొదట రైతులకు ఎత్తు ప్రాంతాల్లో ఉండే రైతుల్ని ఆదుకోవడానికి గాను రైతాంగానికి ఉచిత విద్య ప్రకటించడమే కాకుండా, బకాయిలను కూడా మాఫీ చేయడమే కాకుండా, బీడు వారిన భూములను సస్యశ్యామలం చేయడానికి ఒక మహత్తర, బృహత్తర ప్రయత్నాన్ని ఈ చట్ట సభ ద్వారా వారి ఆదేశాల మేరకు, వారి ఆలోచనల మేరకు, వారి ముందు చూపుమేరకు ఈ కార్యక్రమం తీసుకుంటున్నామని సభకు చెప్పదలచుకున్నాను.

ఉ. 11.40

మిత్రులు చాలా మంది చర్చలో పాల్గొంటూ కొన్ని విషయాల మీద క్లారిఫికేషన్సు కావాలన్నారు. మొట్టమొదటగా జనార్దనరెడ్డి గారు మాట్లాడుతూ యాక్షను ప్లాను గురించి చెప్పారు. ఏమైనా ఉన్నాయా అని అడిగేరు. స్పష్టత లేదని స్టేట్‌మెంట్‌లో అన్నారు. ఏ రకంగా బాండ్సు తీసుకుంటున్నారని, ఫైనాన్షియల్ టై అప్ ఎట్లా ఉందని అన్నారు. ఏఐబిపి కింద గాని, బ్యాంకు లోన్సు కింద గాని ఏఏ కార్యక్రమాలు తీసుకుంటున్నారని అడిగేరు. కొత్తదనం లేదని అన్నారు. కొత్తదనం ఉందో లేదో రాబోయే రోజులలో ప్రజలే గుర్తిస్తారని, ప్రజల ఆకాంక్షల మేరకు ఆశల మేరకు ఈ ప్రభుత్వం పని చేస్తోందో లేదో ప్రజలే చెబుతారని, గుర్తిస్తారని

ఆశిస్తున్నాను. వారు అడిగిన దానిలో action plans are being prepared for each project. ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ శాఖ మీద రెవ్యూ చేస్తూ, ఆయా ఉన్నతాధికారులతో సమావేశమై ప్రతి ప్రాజెక్టు విషయంలో యాక్షను ప్లాను తయారు చేయమని కోరడం జరిగింది. As far as AIBP, Bank loans, వీటి గురించి మొన్ననే ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సుతో, ఇతర కంపెనీలతో డిస్కషన్స్ ప్రారంభమయ్యాయి. ప్రిలిమినరీ టాక్సు అవుతున్నాయని మేము ప్రచారంలోకి తీసుకురాదలచుకోలేదు. చిత్తశుద్ధితో పూనుకున్నాము. ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి. అవి ఆశాజనకంగా ఉన్నాయి. నిన్న బ్యాంకర్సు, ఇతర ఇనిస్టిట్యూషన్సు 4 వేల నుంచి 5 వేల కోట్లతో ప్రతి సంవత్సరం వస్తామని పర్టిక్యులర్‌గా ఆశ కల్పించారు. వస్తున్నారు. మారిన పరిస్థితులలో ఫైనాన్సు మార్కెట్‌లో ఇంట్రెస్టు రేట్సు తగ్గిన ఈ రోజులలో కొత్త ఇన్‌స్ట్రుమెంట్సు, ఫైనాన్షియల్ మెథడ్స్ తీసుకురావాలని కన్‌స్ట్రక్షన్ కంపెనీలు, ఇనిస్టిట్యూషన్సు ముందుకు వస్తున్నాయి. దానిని ఆధారం చేసుకుని వాటిని ఉపయోగించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. We are confident of raising these funds as the response from the financial institutions is very good. That's all I can say at present. బడ్జెట్‌లో ఏ మేరకు పెడుతున్నారని అడిగేరు. బడ్జెట్ ప్రపోజల్సు తయారు అవుతున్నాయి. బడ్జెట్ ప్రొవిజన్సు పెట్టేముందు ఏ మేరకు పెడుతున్నామో ఈ సభలో చెప్పడం సబబు కాదు. Pease wait for the budgetary allocations for all these projects.

ఇంద్రకరణ్ రెడ్డి గారు కూడా ఈ బడ్జెట్ ప్రొవిజన్సు గురించి అడిగేరు. We will be in tune with our promises. బేసికల్‌గా మా చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టుల మీద, ఈ రంగం మీద ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దృష్టి సారించిందని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా వీరభద్రం గారు అనేక విషయాల మీద మాట్లాడేరు. ఆశ చిగురిస్తోందని అన్నారు. అది వాస్తవం. గతంలో ఆశలు కూడా పెట్టుకోలేమేమో అన్న బాధతో రైతాంగం ఉంది. కాని ఈ ప్రభుత్వంపై తప్పనిసరిగా ఆశలు చిగురిస్తున్నాయి. ఆశలు చిగురిస్తున్నాయని అంటే కూడా బాధ పడితే నేనేమీ చేయలేను. ప్రాధాన్యతలను గుర్తించి, మా ఎన్నికల మ్యానిఫెస్టో ముసాయిదాలో పెట్టాము. ఆశలు చిగురిస్తున్నాయన్నారు, సంతోషం. ఆశలు చిగురింప చేయడానికి మాత్రమే ఆశలు పెట్టదలచుకోలేదు. అందుకే ప్రభుత్వం ప్రారంభించిన మొట్ట మొదట యాక్షను ప్లాను ఈ కార్యక్రమాల మీద ఈ ప్రాధాన్యతా రంగంలో చేస్తున్నదని గుర్తుంచుకోవాలి. ఆశలను నమ్ము చేయమని చెబుతున్నాను. గత 10 ఏళ్లలో ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల మీద ఎంత పెట్టిందనే వివరాలు మీ వద్ద, మా వద్ద ఉన్నాయి. నేను విమర్శలు చేయదలచుకోలేదు. ఈ రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకోడానికి నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చే మంచి ఉద్దేశంతో కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. పెంట తవ్వితే పెంకాసులు పెడతాయి. పెంకాసుల సంగతి నేను చెప్పడం లేదు. మనకు రాబోయే రోజులలో ఈ కార్యక్రమాలు పూర్తి చేయడానికి ఈ చట్ట సభలో ఉన్న అందరు సభ్యుల సహకారం తీసుకుంటాము. అందరు సభ్యులతో సమీక్షలు జరుపుతాము. ఏఏ ప్రాజెక్టులకు ఏఏ సూచనలు ఇచ్చారో, ఎక్కడెక్కడ లోపాలున్నాయో, కెపాసిటీలు ఎక్కడ పెంచాలని చెబుతున్నారో వాటి మీద చర్యలు తీసుకోడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. సమీక్షలు చేస్తాము. పారదర్శకంగా ఉంటాము. చేయదలచుకున్నది చెబుతాము. ఆందోళన అవసరం లేదు. గతంలో ఇది ప్రాధాన్యత సంతరించుకోలేదు కాబట్టి ఇప్పుడు సంతరించుకుంటోంది కాబట్టి మీకు ఏమైనా ఆవేదనలు ఉంటే నేనేమీ చేయలేను. ఆ విషయాల జోలికి నేను పోవడం లేదు.

(అంతరాయం)

మారుతి గారు చక్కని ఇంజనీరు. ఆ విషయం వారు చెప్పారు. ఈ రోజు ఈ ప్రాజెక్టు ఈ దశలో ఉండడానికి గత 2 సంవత్సరాలలో మా ప్రభుత్వం చేసినది అనే మాట చెప్పారు. ఆ ప్రభుత్వంలో 2 సంవత్సరాలు అడ్వయిజర్‌గా ఉన్నారు. అంతకుముందు ఇఎన్‌సి గా ఉన్నారు. గత 10 సంవత్సరాల నుంచి తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంత ప్రాధాన్యత కలిగిన

రంగానికి వారు ఇంజనీర్‌గా, ఇఎన్‌సిగా, అడ్వయిజర్‌గా ఉంటూ ప్రభుత్వ దృష్టిని మార్చడానికి చేసిన ప్రయత్నం 8 సంవత్సరాల తర్వాత పెట్టారు. చాలా సంతోషం. దానికి అభినందిస్తున్నాను. అందుకే ఈ కార్యక్రమాలు తీసుకోడానికి చాలా సమయం పడుతుందని గుర్తించే, ఏ మాత్రం సమయం వేస్టు కాకుండా ఈ ప్రభుత్వం వెంటనే అధికారంలోకి రాగానే ఈ కార్యక్రమాలపై దృష్టి సారించింది. అందుకు అభినందించాలి. ఒక నిపుణుడు, మంచి ఇంజనీరు గుర్తించి, 2 సంవత్సరాల కాలం తర్వాత ఈ ప్రాజెక్టులు ఈ స్టేజిలో ఉన్నాయని చెబుతున్నారు. అందుకే ముందు చూపుతో ఈ రంగంలో దృష్టిని పెట్టి ఎక్కువ ప్రాధాన్యత కలిగించి, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం తీసుకున్నాం. వారు డాక్టర్. He knows the pulse of the people. He knows the trend of the area. He knows the priorities. That is the reason why we have this as priority sector. We have lot of problems. We have lot of job to do. We are at it. We are on the job. Please bear with us. We assure you that we will try to sort out all the problems. అందుకే వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర ప్రజానీకానికి కావలసిన అవసరాలు కాబట్టే ఈ ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ నాగం జనార్దన రెడ్డి :– రెండేళ్లలో పూర్తి చేయండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :– చేస్తాం. రెండేళ్లలో పూర్తి చేయాలనే ఆలోచన కూడా చేయలేదు మీరు. బుద్ధ ప్రసాద్ గారు మంచి సజెషన్సు ఇచ్చారు. It is a good suggestion on Krishna linkage. We will get it technically examined in the next six months. అట్లాగే మారుతి గారు మాట్లాడుతూ లెండి ప్రాజెక్టు గురించి చెప్పారు. అలాగే గంగారాం గారు దీనిని గురించి మాట్లాడేరు. It will be taken up in the inter State agreement with Maharastra. త్వరలోనే కంక్లూడ్ కావలసిన అవసరం ఉంది..... It is already concluded. It will be taken up at the earliest opportune time. There is a meeting betwen Maharastra State and our State and it will be taken up. It is already concluded. Godavari project will be given top priority.

ఉ 11 . 50

ఇకపోతే వెంకట రెడ్డిగారు ఎఎం ఆర్ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ వర్క్స్ గురించి మాట్లాడారు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ సబ్జక్టు నాకంటె మీకే బాగా తెలుసు . లెండి ఇంటర్‌స్టేట్ ఒప్పందం ఉన్న ప్రాజెక్టు . ఇవన్నీ ఫైనాన్స్ అయ్యాము, ఏ విధంగా ఇంటరెస్ట్‌తో సహా పే చేయడానికి అగ్రిమెంట్ అయ్యాము . ఇది ఎలాబరేట్ సబ్జక్టు దీనిపై 5రోజులు చర్చ జరిగింది . ఇప్పుడు నేను వారి దగ్గర నుండి ఇంకా ఎక్కువగా ఎక్స్‌పెక్ట్ చేయడంలేదు . ఇంకా బాగా స్టడీ చేసుకుని ప్రాక్టికల్‌గా వచ్చి ఉంటే బాగుండేది కాని తొందర పడుతున్నారు . మీరు చెప్పినట్లు ఏ ఏ ప్రాజెక్టులు ఉన్నాయో ప్రయారిటి లిస్ట్ స్టడీ చేస్తే బాగుంటుంది . మీకు తెలుసు ఇది మీ జిల్లాలో ఉంది, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలం దీనికి ఎగ్రిమెంట్ అయ్యాము .

శ్రీ పి లక్ష్మయ్య : అధ్యక్షా, రు . 12 కోట్ల ర్చు కాబోయే పనులకు గాను నిన్న, మొన్న స్టాండింగ్ కమిటీ మీటింగ్ జరిగింది . It has already been concluded. అయినా ఒకటి చెప్పలేకపోతున్నాము . ఇది స్టడీ చేసి స్టాండింగ్ కమిటీలో కూడా చెప్పడం జరిగింది . So, it is a mistake. స్టడీ చేయలేకపోయామని కాదు . ఇంకా స్టడీ చేయవలసి ఉందని ఒప్పుకుంటున్నాను . ఏ ఎం ఆర్ ప్రాజెక్టు 3, 4 సంవత్సరాలలో పూర్తిచేసే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు అరచేతిలో స్వర్గం చూపించే అలవాటు లేదు . మీరు అడిగినట్లు సంవత్సర కాలంలో పూర్తి చేసే అవకాశం లేదు . సిపి ఐ నుండి వెంకట రెడ్డిగారు మినీ రిజర్వాయర్స్ గురించి , మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలు, ట్రైబల్ ప్రాంతాలలో ఉన్న డ్యాముల గురించి అడిగారు . అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. With regard to extension of Kalwakurthy Scheme, we would get it investigated.

గత 7, 8 సంవత్సరాలుగా విప్‌గా పనిచేసిన దయాకరరావుగారు వరద కాలువ గురించి అడగడం చాలా సంతోషం . దుమ్ముగూడెం ప్రాజెక్టుకు కూడా అంతా క్లియర్‌గానే ఉంది . ఒవైసీగారు ఆస్ట్రియా ప్రపోజల్ గురించి అడిగారు. The team is coming from Austria on 16th of this month for further investigations and discussions. Tentatively they have agreed on our project for funding. At the right time, after the discussions, we will come before this House. ఇంకా అనేక విషయాలు సభలో ప్రస్తావించారు . ఒకటి స్పష్టంగా చెప్పాలి . ఇందులో రెండు సంవత్సరాలకాల పరిమితికి మించని ప్రాజెక్టులు మాత్రమే వున్నాయి . మిగతా ప్రాజెక్టులకు చాలా సమయం పడుతుందని కాకుండా సాధ్యా సాధ్యాలను పరిశీలించి 5 సంవత్సరాలని చెప్పిన ప్రాజెక్టులు కూడా త్వరితగతిన పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం పనిచేస్తుంది అని చెబుతూ, మీ అందరి సూచనల మేరకు ఈ చర్చలో పాల్గొన్న మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి (ఇందుర్తి): గోదావరి జలాలకు సంబంధించి తెలంగాణా నుండి గోదావరి జిలాలు పోతున్నా గత ప్రభుత్వం ఉపయోగించుకోలేక నిర్లక్ష్యం చేసింది . ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి దుమ్ముగూడెం లాంటి ప్రాజెక్టులకు తప్పనిసరిగా ప్రయారిటీ సెక్టారు పెట్టాలి . ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఎన్ని వున్నాయో వాటిపై ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి నిర్మాణం చేపట్టాలి .

శ్రీ జి కిషన్ రెడ్డి : సర్, మాకు అవకాశం ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ ...........వారి తరువాత మీకు ఇస్తాను .

శ్రీ జి కిషన్ రెడ్డి : క్లారిఫికేషన్స్ అన్నీ ఐ పోయిన తరువాత మాకెందుకు ? మాది జాతీయపార్టీ . ఇంత నిర్లక్ష్యం చేయడమా ?

డా. నాగం జనార్ధన రెడ్డి : వారు జాతీయ ప్రతిపక్షంగా వున్న బిజెపి కి అవకాశం ఇవ్వాలి . మా తరువాత వారికి ఇవ్వండి

శ్రీ జి కిషన్ రెడ్డి : దేశంలో ప్రధానప్రతిపక్షంగా వున్న మాపార్టీకి చర్చలో అవకాశం ఇవ్వనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము .

( బిజెపికి చెందిన గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

డా. నాగం జనార్ధన రెడ్డి : మేము స్పెసిఫిక్‌గా అడిగాము, గవర్నరుగారి ప్రసంగంలో ఈ 26 ప్రాజెక్టుల గురించి మెన్షన్ చేయడం జరిగిందా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఉదయం నుండి చూస్తున్నాను . ఈ హౌస్‌లో మీరు రెండు విధాలుగా ఆలోచించాలి . ఎలక్షన్లకు ముందు ఎలయన్స్ పెట్టుకుని మనం పోటీ చేశాము . అలాగే బిజెపి, టిడిపి కూడా ఎలయన్స్ పెట్టుకుని వెళ్లాము, వారికి రెండు సీట్లు వచ్చాయి . నేషనల్ లెవెల్లో మేజర్ అపోజిషన్ పార్టీగా వున్న వారికి కనీసం ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోతే బయట రాంగ్ సిగ్నల్స్ వెళతాయి . రాబోయే రోజులలో ఆవిధంగా కాకుండా చూడాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : గతంలో ఉన్న విధానాలనే ఇప్పుడు కూడా అనుసరించడం జరుగుతున్నది . దీనికి టైం లిమిటేషన్ ఉంటుంది . ఫ్లోర్ లీడర్స్‌కు గానీ, ఎవరికెంత సమయం కేటాయించారు అనే విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చేస్తున్నాను .

అపోజిషన్ లీడర్ మంచి సజెషన్ ఇచ్చారు. I have well taken note of it. ఈ శాసనసభలో సుమారు 10 పొలిటికల్ పార్టీలు ఉన్నాయి కాబట్టి ... we have time limitations. But I will try level best to accommodate all the political parties.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అదే అసెంబ్లీలో పోయినసారి సిపి ఐ 2 ఉన్నాయి, ఎం ఐ ఎం 4 , పీపుల్స్ డెమొక్రసీ పార్టీ నుండి గుమ్మడి నరసయ్యగారు ఒక్కరే వున్నా , మీరు కూడా అసెంబ్లీలో వున్నారు, ప్రతి ఒక్కసారి అవకాశం ఇస్తున్నారు . కాంగ్రెస్, మిగిలిన పార్టీలు ఒక అలయెన్స్ క్రింద, టిడిపి, బిజెపి ఒక అలయెన్స్ క్రింద పోటీ చేశాము . ఈరోజు సంఖ్యాబలం ఉండవచ్చు . 96లో 26 మంది కాంగ్రెస్ గెలిచినా ఇదేవిధంగా అపోజిషన్‌కు సమయం ఇచ్చాము . రెండవ విషయం కూడా గుర్తు చేసుకోవాలి . ఎలక్షన్స్ ముందు ఏవిధంగా అయితే పోటీ చేశారనేది దృష్టిలో పెట్టుకోకపోతే టిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేయడమే కాకుండా గవర్నమెంట్‌లో చేరే పరిస్థితి వున్నవారికి అపోజిషన్‌తో సమానంగా అవకాశం ఇవ్వడం కరక్టు కాదు . ఆ విధంగా ఆలోచించుకుని అపోజిషన్ వాయిస్ ప్రజలకు వినిపించాల్సిన అవసరం ఉంది . ప్రతిపక్షంలో వున్నపుడు ఏ విధంగా సమయం ఇచ్చారో ప్రొసీడింగ్స్ వున్నాయి . ఇవన్నీ స్టడీ చేసి న్యాయం చేయాలని కోరుతున్నాను .

మ.12.00

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.వీరభద్ర స్వామి (విజయనగరం): అధ్యక్షా, మీరు రాజకీయ పార్టీలనే గుర్తిస్తున్నారు. ఒకే సభ్యుడు గెలిచిన రాజకీయ పార్టీలను కూడా మీరు గుర్తించారు. మేము ఇండిపెండెంట్స్‌గా వచ్చాము. అందువల్ల మాకు కూడా అవకాశం ఇవ్వవలసిన బాధ్యత మీ మీద వుంది. ప్రజలు ఓట్లు వేసినపుడు ఈ వ్యక్తి గెలిస్తే ఈ నియోజక వర్గానికి ఉపయోగపడతాడు, ఈ నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతో ఓట్లు వేసారు తప్ప ఈ పార్టీ గెలిస్తే ఈ నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతో ఓట్లు వేయలేదు కాబట్టి ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులను కూడా మీరు కన్సిడర్ చేసి మాకు కూడా మాట్లాడేందుకు అవకాశాలను ఇవ్వాలని నేను కోరుతున్నాను.

MR. SPEAKER : Your suggestion is also well taken. We have to look into the precedents also.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : సర్, ఒక నేషనల్ పార్టీ వారు వాకౌట్ చేసి వెళ్లిపోయారు, మీరు ఇండిపెండెంట్లకు కూడా అవకాశాలు ఇస్తామని అంటున్నారు. వారికి కూడా అదే విధంగా అవకాశం ఇస్తే బాగుంటుంది. ఇక సబ్జక్ట్‌లోకి వస్తే, మంత్రిగారు మాట్లాడుతూ మాకు చిత్తశుద్ధి వుందని అన్నారు. దానిని నిరూపించుకోవలసిన బాధ్యత వారి మీద వుంది.

( అంతరాయం )

MR. SPEAKER : Please bear with me. I will also be happy if most of the Members will speak on this subject. But we got time limitation. I will try to accommodate as many Members as possible. The Leader of the Opposition has given some very good suggestions. They were also very well taken note of. I will try to accommodate most of the political parties. Definitely I will try to do my level best.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మేము ఒకటే రిక్వస్ట్ చేసాము గవర్నమెంట్‌ను. మీరు 2 సంవత్సరాలలో 8 ప్రాజక్ట్‌లను, 5 సంవత్సరాలలో 18 ప్రాజక్ట్‌లను పూర్తి చేస్తామని చెప్పారు. నేను ఒకటే క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మీరు ఏ ఏ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి ఎంతెంత మొత్తాలను సేకరించి ఏ ఏ ప్రాజక్ట్‌లకు ఎలోకేట్ చేస్తారు, ఏ ఏ సంవత్సరాలలో వాటిని పూర్తి

చేస్తారు, మీకు వున్న ప్లాన్స్ ఏమిటని అడిగితే అధికారులు ఇంకా ఆలోచిస్తున్నారని చెబుతున్నారు, ఆశాజనకంగా వుంటాయని చెబుతున్నారు. ఇక్కడ ఒక వైపున గవర్నర్ ప్రసంగంలో అన్నీ జొప్పించారు. వాటినన్నింటినీ ప్రక్కన పెట్టి ఇంత హడావిడి చేయడానికి అంత తొందరేమి వచ్చింది ? ఏ ఇయర్‌లో ఏ ప్రాజెక్ట్‌కు ఎంత కేటాయిస్తున్నారనేది చెప్పాలి.

MR. SPEAKER : Now, he is explaining the things. Let him first complete his speech.

డా. ఎన్.జనార్ధన రెడ్డి : ఈ బడ్జెట్ సెషన్‌లో ఆల్‌రెడీ 4 రోజులైపోయాయి. మనకు ఇంకా చాలా సమస్యలున్నాయి. నేను స్పెసిఫిక్‌గా అడిగేది, బ్యాక్‌వర్డ్ ఏరియాలలో వున్న అన్ని ప్రాజెక్ట్‌లకూ ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను. కృష్ణా జలాల విషయంలో అవుట్‌సైడ్ సెటిల్‌మెంట్ ఏమైనా చేసుకుంటారా అని పలుమార్లు గతంలో రాజశేఖర రెడ్డి గారు అడిగారు. ఈ రోజు కర్ణాటకలో, మహారాష్ట్రలో, కేంద్రంలో, ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నాయి, కృష్ణా జలాల గురించి ఏ రకమైన నిర్ణయాలను తీసుకుంటారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.సంతోష్ రెడ్డి : అధ్యక్షా, నేను కేవలం క్లారిఫికేషనే అడుగుతాను. నేను ఏ సభ్యుని హక్కుకో భంగం కలిగించడమో, లేక ఎవరికో అడ్డం తగలడమో నా అభిమతం కాదు. కాని ఉదయం జనార్ధన రెడ్డిగారు మాట్లాడుతూ, చాలా తీవ్రంగా స్పందించారు. ఒక పాలసీ ప్రకటన చేసేటపుడు దాని పూర్వాపరాలు ఏమిటో ఆలోచించకుండా చిత్తశుద్ధిని శంకించడం న్యాయం కాదు. బహుశ ఆయన మరచిపోయినట్లున్నారు. పాపం, నిన్నటి వరకూ అధికారంలో వుండి, 5 సంవత్సరాల క్రితం నిజామాబాద్ జిల్లాలో గుత్పా ఎత్తిపోతల పథకానికి, ఎన్నికలకు ముందు గౌరవనీయులైన నేటి ప్రతిపక్ష నాయకులైన చంద్రబాబు నాయుడు గారు, ఆనాటి ముఖ్యమంత్రిగా వుండగా శంకుస్థాపన చేసారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఆనాడు ఎన్నికలలో ఓట్లు దండుకోడానికి చేసిన కార్యక్రమమది. మేము 5 సంవత్సరాలు సఫర్ అయ్యాము. ఆచరణ సాధ్యం కాని ప్రాజెక్ట్‌ల గురించి అర్రులు చాస్తూ, శంకుస్థాపనలు చేస్తూ అభాసుపాలు కావద్దని కూడా మేము చెప్పడం జరిగింది. అయినా, ఆ 5 సంవత్సరాలు అలాగే ఒదిలేసి గత ఎన్నికలలో రు.7 కోట్లకు టెండర్లు పిలిచి కంటి తుడుపుగా రు.4.5 కోట్లకు పనులు చేపట్టి, రు.2.5 కోట్లకు పనులు చేసి రు.2 కోట్లకు ఎల్.ఒ.సి.లేదని, పనులు ఆపిన ప్రభుత్వం మీది. మీకు దీని గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని చెబుతున్నాను. ఈ రోజు 2 సంవత్సరాలలో ఆ ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామని చెప్పినందుకు వారిని అభినందించవలసింది పోయి నోటికొచ్చినట్లుగా మాట్లాడ కూడదు.

నేను ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. దయచేసి పోయిన ప్రభుత్వంలాగ కాకుండా మీరు అన్న విధంగా పూర్తి చేయండని కోరుతున్నాను. నేను ఇందాక ముఖ్యమంత్రి గారిని అడిగాను. గుత్ప ఎత్తిపోతల పథకాన్ని 2 సంవత్సరాల కాలంలో పూర్తి కాకపోతే 3 సంవత్సరాలలో పూర్తి చేయండని అంటే, ఆయన కాదు, 2 సంవత్సరాలలోనే పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : Kindly allow him to seek the clarification. You have already been given the opportunity.

శ్రీ ఎస్.సంతోష్‌రెడ్డి ః నేను మంత్రిగారిని అడుగుతున్నాను. 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. పోయిన ప్రభుత్వంలాగ చేయరని నాకు నమ్మకం వుంది. ముఖ్యమంత్రిగారు వస్తూ వస్తూనే వారు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుని, మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా అందరూ వారిని అభినందిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు. ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేసారు, బకాయిలను మాఫీ చేసారు కాబట్టి వారిని అందరూ అభినందిస్తున్నారు. నేను అడిగిన దానికి సమాధానం ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు : Sir, I am on a Point of Order.

MR. SPEAKER : Explain your Point of Order.

SRI Y. RAMAKRISHNUDU : సంతోష్ రెడ్డి గారు మాట్లాడడానికి మీరు పర్మిషన్ ఇచ్చారు కాబట్టి ఆయన ఏమి మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. ఆయన అభిప్రాయాలను ఆయన చెప్పవచ్చు. మాట్లాడినపుడు అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించకూడదు. ఎందుచేతనంటే, 'నోటికి వచ్చినట్టు మాట్లాడారు' అని మాట్లాడకూడదు. దయచేసి ఆ మాటలను విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః సర్, ఆ మాటలను మీరు ఎక్స్‌పంజ్ చేస్తున్నారా ?

MR. SPEAKER : If it is found to be unparliamentary, it should be expunged.

శ్రీ జి.దేముడు (చింతపల్లి)ః అధ్యక్షా, ఎప్పటినుండో కమ్యూనిస్ట్ పార్టీలు పెండింగ్‌లో వున్న ప్రాజక్ట్‌లను పూర్తి చేయమని కోరుతున్నాయి. ఈ ప్రాజక్ట్‌లను పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినందుకు భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు ఇచ్చిన డాక్యుమెంట్‌లో ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దమ్ముగూడెం, పోలవరం అనే ప్రాజక్ట్‌లకు అంతర్రాష్ట్ర సమస్యలు వున్నాయి, టెక్నికల్ ప్రాబ్లమ్స్ వున్నాయని చెప్పారు. నా క్లారిఫికేషన్ ఏమిటంటే, పోలవరం ప్రాజక్ట్‌కు సంబంధించి 1970 నుంచీ ఎటువంటి ఆటంకమూ లేదు.

మ.12.10

ఇది విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి త్రాగునీరు, సాగునీరుకి సంబంధించింది. అలాగే నదుల అనుసంధానం చేస్తే, మద్రాసు నుండి విశాఖపట్టణం వరకూ ఏజెన్సీ బార్డర్‌ని కలుపుతూ ఈ ట్రాన్స్‌పోర్ట్‌కిగానీ, అలాగే ఎక్కడ ఆ ప్రాజెక్ట్ నుండి కట్టామో, 80 టియంసి నీరు కృష్ణా నదికి తీసుకువస్తే శ్రీశైలం ప్రాజెక్ట్ నీరు రాయలసీమవారు వాడుకోవచ్చు. గోదావరి నదిపై ఎత్తిపోతల పథకాలు పెట్టుకునే ఉద్దేశ్యంతో 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్యగారు శంఖుస్థాపన చేశారు. ఇది బహుళార్థసాధక ప్రాజెక్ట్. ఇక్కడ పవర్ ప్రాజెక్ట్ కడితే 770 టియంసితో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని చేశారు. ఇటువంటి ప్రాజెక్ట్‌కి ఇప్పుడు కట్టబోయే ప్రాజెక్ట్‌లో ఫస్ట్ ప్రియారిటి ఇస్తారా, లేదా?

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ)ః పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తామని చెప్పారు. కానీ పులిచింతలకన్నా ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మాత్రమే అక్కడ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి ఆ సంధర్భంగా స్టేజ్ 1 ప్రాజెక్ట్‌నిర్మాణం

చేస్తామని చెప్పారు. ఇంతవరకూ అది నిర్మాణం చేయలేదు. అది చేయకుండా పులిచింతల ప్రాజెక్ట్ సాధ్యం కావడం అన్నది ఎలా? ఆ ప్రాంతంలో ప్రాంతీయ సమస్యలు వస్తున్నాయి, దానితోబాటు ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని సూచన చేస్తున్నాము. దుమ్ముగూడెం ప్రాజెక్ట్ విషయంలో మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. దానికి ఉన్న ఆటంకాలు ఏమిటి? దానిని ఎందుకు దృష్టికి తీసుకురావడం లేదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈవాటర్ మేనేజ్‌మెంట్‌ని ట్రాన్స్‌కోవారు మేనేజ్ చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ మొత్తం ట్రాన్స్‌కో వారు మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. ఇది చాలా అన్యా యం. ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులు మేనేజ్‌మెంట్ చేయాలి. ట్రాన్స్‌కోకి ఏమి సంబంధం, కాబట్టి దీనిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలి. ఎస్ఎల్‌బిసి వరద కాలువ విషయం కూడా లేదు.

( అంతరాయం )

కాబట్టి ఎస్ఎల్‌బిసి వరద కాలువ విషయం పూర్తి చేయవలసిన అవసరం ఉంది. 80,000 ఎకరాలకు సంబంధించింది. ఆ విషయం కూడా పరిశీలించాలి. ఎడమ కాలువపైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఉంది. 42 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. అవన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, పూర్తి స్థాయిలో నడుపుతామని గత ప్రభుత్వం చెప్పింది ఆచరణలో అమలుచేయలేదు. ఈ ప్రభుత్వమయినా ఆ 42 స్కీమ్స్‌ని పూర్తిగా ప్రభుత్వం నడపడానికి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరావుః మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో ఆన్‌గోయింగ్ స్కీమ్స్ పూర్తిచేస్తామన్నారు. ఈ లిస్ట్‌లో కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గంలో తారకరామారావు ఎత్తిపోతల పథకం 1987లో రామారావుగారు శంఖుస్థాపన చేశారు. కొంతవరకే జరిగింది. ఆ ఆన్‌గోయింగ్ స్కీమ్స్ పూర్తి చేయాలి. దీనిని కూడా అందులో ఇన్‌క్లూడ్ చేసి సాధ్యమైనంత త్వరలోపూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డిః ఎస్.ఆర్.బి.సికి కూడా దాదాపు రు.1200 కోట్లు ఖర్చు పెట్టి ఈ రోజువరకూ ఒక చుక్క నీరు పారించే దుస్థితిలో మనం లేము. ఎస్.ఆర్.బి.సిలో 18 టియంసి నీరున్నా ఇంతకు ముందున్న ప్రభుత్వం మాకు నీరు పారించలేదు. పోతిరెడ్డిపాడు దగ్గర రెగ్యులేటర్ గేటు ఎత్తకుండా మా ప్రాంతానికి అన్యాయం చేయడం జరిగింది. ఎస్.ఆర్.బి.సికి రు.1200 కోట్లు కేటాయించి కట్టించిన ఎస్.ఆర్.బి.సి. కెనాల్ కేవలం అలంకారప్రాయంగా నిరుపయోగమేతప్ప రైతుకు ఏ మాత్రం ఉపయోగపడే విధంగా లేదు. రాయలసీమ ప్రాంతాన్ని శాశ్వతంగా అన్యాయం చేయడానికి గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేసిన ఉత్తర్వు వల్ల రాయలసీమ ప్రాంతానికి పూర్తి అన్యాయం జరిగింది. కాబట్టి అటువంటి ఉత్తర్వులను రద్దు చేయాలి. వారు సర్వనాశనం చేశారు. మాకు ఉండే హక్కును కూడా మా ప్రాంతాల రైతులకు ఉండే హక్కులను సర్వనాశనం చేశారు. 19 టియంసి నికర జలాలు ఉంటే వాటిని వాడుకోవడానికి అవకాశం లేకు ండా చేయడం అన్యాయం. ఈనాడు ఆ ప్రాంతాలకు అన్యాయం చేయడం జరిగింది. ఎంత మొత్తుకున్నా నీరు వదలకుండా ఉన్నారు. ఆ ప్రాంతంలో టెండర్స్ పిలవడం జరిగింది. కేవలం ఆ ప్రాంతంలో పనులు జరగకుండా చేయాలనే ఉద్దేశ్యంతో పంట కాలువలకు టెండర్స్ పిలవడం జరిగింది. 40 కి.మీ. పొడవు ఉండే కాలువలు చిన్న కాలువలు. ఏ విధంగా మిషన్లతో ఆ పనులను చేయగలరో ఒక్కసారి ఆలోచించాలి. కేవలం మ్యాన్‌పవర్‌తో చేయడం జరుగుతుంది. కాబట్టి ఎస్టిమేషన్‌ని రివైజ్ చేసి మరల టెండర్స్ పిలవమనండి ఆ కాంట్రాక్టర్స్ ముందుకు రావడానికి ఉంటుందితప్ప కేవలం ఒక ప్రాంతంలోఅన్యాయం చేయడం జరిగింది. కాబట్టి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి మళ్లీ టెండర్స్ రివైజ్ చేసి పిలచవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ)ః 5 సంవత్సరాలలో పూర్తి చేయబడే ప్రాజెక్టలలో హంద్రీనివసుజలస్రవంతి గురించి మంత్రిగారు చెప్పారు. దానిని పూర్తి 40 టియంసి సామర్థ్యంతో చేపడుతున్నారా, లేదాఅనేది స్పష్టంగా చెప్పాలి. గత ప్రభుత్వంలో పిఏబిఆర్

రెండవ దశ గురించి మంత్రిగారు క్లియర్‌గా చెప్పవలసిన అవసరం ఉంది. త్రాగునీటి అవసరాల కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 5 టియంసి కేటాయించారు. ప్రస్తుతం సాగునీటి అవసరాల కోసం 10 టియంసి నీరు కేటాయిస్తారా, లేదాఅనేది స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. రాయలసీమలో అత్యంత కరువుపీడిత ప్రాంతమయిన అనంతపురం జిల్లాకి ఇది చాలా కీలకమయినది. ఇప్పుడు కేటాయించిన 5 టియంసి కాక 10 టియంసి కేటాయిస్తారాఅనేది స్పషం చేయమనండి. ఈ రాష్ట్రం ముందున్న మరొక పెద్ద సమస్య కృష్ణావాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్. దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. దీని మీద ప్రభుత్వ వైఖరి ఏమిటనేది స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి(అదిలాబాద్): రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల లోపల 8 ప్రాజెక్ట్‌లు, 5 సంవత్సరాల లోపల 18 ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తామన్నారు. ఇందుకుగాను గౌరవ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖామాత్యులను అభినందిస్తున్నాను. ఈ రోజు ఆదిలాబాద్‌లో 1100 మి.మీ వర్షపాతం ఇక్కడ ఉంది. త్రాగునీరు మాత్రమే ఉంది. అంటే ఇక్కడ 16 శాతం వర్షపాతం ఉంది. అనంతపురం జిల్లా వర్షపాతం లేకున్నా అక్కడ వారికి 16 శాతం ఇరిగేషన్ ఉంది. ఆదిలాబాద్‌లోనూ 16 శాతం ఉంది. ఇక్కడ జాయింట్ ప్రాజెక్ట్ గోదావరి పరీవాహకం 250 కి.మీ .బాసర నుండి చెన్నూరు వరకూ ఉన్న ప్రాంతాన్ని నెగ్లెక్ట్ చేయడం జరిగింది. ఈనాడు ఆదిలాబాద్‌లో ఉన్న లోయర్ పెనుగంగ , ప్రాణహిత మిగతా 100 పెరినియల్ రివర్స్ గురించి పట్టించుకోవడానికి ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చిస్తారాఅనేది అడుగుతున్నాను.
మ.12.20

మిస్టర్ స్పీకర్ :- నీటి పారుదల చర్చలో చాలా మంది పాల్గొనాలని అనుకొంటున్నారు. ఈ అంశంపై చర్చించాల్సిన ప్రాధాన్యత ఉన్నా, బడ్జెటు డిస్కషన్ వచ్చినప్పుడు అందరూ ప్రస్తావించవచ్చు. ఇప్పుడు మంత్రి గారు క్లారిఫికేషన్స్‌పై సమాధానాలు ఇస్తారు.

**SRI M. SHASHIDHAR REDDY:** Speaker sir, I would like to draw the attention of the Hon'ble Minister for Major Irrigation. It is mentioned in the statement that 3000 TMC of Godavari Waters is going waste into the sea. That is not right because our allocation itself is 1480 TMC. I do not know as to how 3000 TMC of waters has figured in this statement.

I would like to go back to the Governor's Address, where there is a reference of surplus water referring to Godavari. I think the officers have to be more careful while preparing a note on the subject. Then I would like to seek one clarification on Devadula Project. I would like to know as to whether this Godavari L.I.S., Devadula would be completed in two years because a lot has been discussed and said about it. I would like to request the Hon'ble Minister for Major Irrigation to place a white paper on the table of the House, especially about the status of the project because promisees were made by the then Chief Minister stating that this project would be completed by 2003. 2003 నాటికే ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఎందుకు ఈ విధంగా జరిగింది. దీని విషయమై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరుతున్నాను. మీరు రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తారన్న మాట. I once again express my doubts about this.

SRSP Stage II క్రింద మాట్లడడం జరిగింది. SRSP Stage I ఏ స్టేజీలో ఏ విధంగా ఉన్నాము. SRSP Stage I I లో నీరు ఎక్కడ ఉంది? What is the capacity of SRSP? Are we going to take up SRSP Stage-II in the form, in which it is originally envisaged? Or is it going to be integrated with the L.I. Scheme? I would like to draw the attention of the Hon'ble Minister to clarify on this atleast in the next session because a lot of information need to be supplemented.

శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్ అన్నారు. Where is Left Bank Canal? The Srisailam Left Bank Canal is ultimately being referred to as Alimineti Madhava Reddy Left Bank Canal and we are going to draw water from Nagarjunasagar. శ్రీశైలం లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్‌కి, టనెల్ నిమిత్తం గతంలో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ వచ్చింది. వచ్చినా కూడా It would facilitate gravity irrigation. అది లేకుండా జరిగింది. దీనిపైన కూడా స్పష్టంగా వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం) :- అధ్యక్షా, విజయనగరం జిల్లాలో జంఝావతి ప్రాజెక్టు విషయంలో ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్ ఉంది. మా నాయకులు దానిపైన పూర్తిగా కాన్‌సన్‌ట్రేట్ చేయడం వల్ల మూడు నాలుగు గ్రామాల వరకు వచ్చింది. పనులు జరుగుతున్నాయి. మంత్రి గారు రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ఈ సభలో చెప్పడం జరిగింది. వెనుకబడిన జిల్లా అయిన విజయనగరం జిల్లాని అభివృద్ధి చేయుటకు గాను వెంటనే దీనిని పూర్తి చేసి ఆదుకోడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, చాలా మంది సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగారు. ఈ ప్రభుత్వ ప్రాధాన్యతలను చెప్పడానికే ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. బడ్జెటు సమావేశాల్లో సుదీర్ఘంగా చర్చించడానికి, క్లారిఫికేషన్స్ తీసుకోడానికి, అవసరమైన మేరకు చర్యలు, మార్పులు చేసుకోడానికి అవకాశం ఉంటుంది. తప్పక మీ సలహాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొంటుంది.

సభ్యులు శ్రీ కేశవ్ గారు హెచ్.ఎన్.ఎస్.ఎస్. పై 40 టి.ఎమ్.సి. తీసుకొంటారా లేదా, అని అడిగారు. ఇది 40 టి.ఎం.సి.లతో తీసుకొంటాము. దీంట్లో ఇరిగేషన్‌కి, డ్రింకింగ్ వాటర్‌కి పొందుపరుస్తామని చెపుతున్నాను. ఎస్.ఆర్.బి.సి. పైన రాంభూపాల్‌రెడ్డి గారు, గోరకల్లు రిజర్వాయర్ ని తొందరగా తీసుకొంటామని చెపుతున్నాను. మైక్రో నెట్ వర్క్‌కి టెండర్స్ 50 లక్షలకి సంబంధించిన will be issued once again అని వారికి చెపుతున్నాను. మిత్రులు వెంకటరావు గారు తారకరామ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు. వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తి చేయడానికి ప్రభుత్వం సన్నద్ధమౌతోందని తెలియజేస్తున్నాను. దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి అడిగారు. ఈ ప్రాజెక్ట్ రిపోర్టు తయారు చేయబడింది. ఫైనాన్షియల్ టై అప్ అయిన తరువాత వచ్చే సంవత్సరం లోపు గ్రౌండ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. దానికి ఆస్ట్రియా గవర్నమెంట్ టెంటెటివ్‌గా ఫైనాన్షియల్ హెల్ప్ అందిస్తామని చెప్పింది. సాధ్యాసాధ్యాలు పరిశీలించి మీరన్నట్లు త్వరలో పూర్తి చేసే కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నాను.

టెయిల్ పాండ్, నాగార్జునసాగర్ గురించి అడిగారు. దీని ఇన్‌వెస్టిగేషన్ త్వరలో చేయించి we will explore the possibility tale pond of NSP అనే మాట చెపుతున్నాను.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఎన్.ఎస్.పి. క్రింద 41 స్కీమ్ రిహాబిలిటేట్ చేయబడింది. ఈ సంవత్సరం నీరు విడుదల చేస్తామని తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు పై మాట్లాడిన కొందరు సభ్యులు, ఇంకా ఎందుకు మొదలు కాలేదని అడిగారు. ఒరిస్సా, చెత్తీస్‌ఘడ్‌లు మొదటి నుండి అభ్యంతరాలు తెలియజేస్తున్నాయి. ఈ స్పిల్ వే రివైజ్ చేసి ఈ సబ్‌మెర్షన్ లేకుండా, అభ్యంతరాలు లేకుండా క్లియరెన్స్ తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 విషయంలో చెప్పారు. ఇవి త్వరలో పూర్తిచేయడానికి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదనలకు సంబంధించిన సమాధానం చెప్పేటప్పుడు చెపుదామని భావిస్తున్నాను.

కాసీపేట లింగయ్య గారు, గంగారెడ్డి గారు, బి. గోవర్ధన్ గారు, సుదర్శనరెడ్డి గారు అప్పర్ మానేరు, అలిసాగర్, గుత్పా ప్రాజెక్టులకు ఎక్కువ నిధుల కేటాయింపుల గురించి అడిగారు. మర్రి శశిధర్ రెడ్డి గారు ఆర్.డి.ఎస్. గురించి కూడా అడిగారు. దీని విషయంలో The Government is very clear and we will be concentrating on that project అని చెపుతున్నాను.

గోదావరి నదిలో మూడు వేల టి.ఎమ్.సి.ల నీరు పోతోందని అధికారులు చెప్పిన విషయం తప్పని సభ్యులు అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఈ ఫ్లడ్ ఆవరేజీ 3000 టి.ఎమ్.సి. which is going into the sea అని సభ్యులకు తెలియజేస్తున్నాను. 1480 టి.ఎమ్.సి. లు మాత్రమే అలకేషన్ this is about 75 percent dependability అని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇంకా మిగతా విషయాల్లో తప్పని సరిగా కార్యక్రమాల్లో భాగం పంచుకొనే విధంగా చేస్తానని తెలియజేస్తున్నాను.

జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ, ఇ.ఎన్.సి. ల ప్రమోషన్స్ విషయంలో ఏదో పత్రికల్లో వచ్చిన వార్తల గురించి అడిగారు. ఈ ప్రమోషన్స్ are strictly based on the seniority approved by the Departmental Promotion Committee, headed by the Chief Secretary అనే మాట స్పష్టంగా చెపుతున్నాను. ఇది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కాలేదు. డి.పి.సి. మీటింగ్స్ గతంలో జరిగాయి. There are no charges pending on any of the promotees అని సభ్యులకు చెప్పడం జరుగుతోంది.

MR. SPEAKER : Now, tea break for ten minutes.

(Then the House adjourned at 12.29 p.m., for ten minutes tea break.)

( టీ విరామానంతరం శాసన సభ మధ్యాహ్నం . 12.46 నిమిషములకు సమావేశమైనది. )

( సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## గవర్నరుగారి ప్రసంగంపై కృతజ్ఞతలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

MR. SPEAKER: Now discusssion on Motion of thanks on Governor's Address. sri N. Kiran Kumar Reddy will continue.

**శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా,** గవర్నర్ గారి ప్రసంగంలో కొన్ని అంశాలు నిన్న, ఈరోజు చర్చలలో కవర్ అయ్యాయి. కాబట్టి వాటి జోలికి నేను పోను. మేజర్ ఇష్యూలు ప్రాజెక్ట్‌లు, ఆత్మహత్యలు. మిగతా అంశాలలోకి వస్తే , కాంగ్రెస్ విధానం రైతులకు మేలు చేయడం . రైతులకు మేలు చేయాలి, రైతు రాజ్యం స్థాపిస్తామని స్వయానా ముఖ్య మంత్రి గారు నిన్న ఎనౌన్స్ చేశారు. అది చాలా సంతోషకరమైన ప్రకటన . ఇదివరకటి (ముందరి ) ముఖ్య మంత్రి మాదిరిగా వ్యవసాయమే వృధా, వ్యవసాయం కంటే వేరేది మేలనే దాని నుంచి మారి , ఇప్పుడు ఈ ప్రభుత్వం ఇది రైతు రాజ్యం, రైతు రాజ్యాన్ని మేము స్థాపిస్తామని అనడం చాలా సంతోషకరమైన వార్త. ముఖ్యంగా మనం రైతులకు కావలసిన వసతులు చూసినట్లైతే ఒకటి క్రాప్ లోన్స్‌ను రైతులకు తక్కువ వడ్డీతో ఇప్పించడానికి పూర్తిగా ప్రయత్నం చేస్తామని, ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. అదే విధంగా కాంప్రెహెన్సివ్ ఇన్‌ష్యూరెన్స్ రెండు విధాలుగా వర్తింప జేయాలని అంటున్నారు. అవి ఒకటి క్రాప్ ఫేయిల్యూర్‌కు, రెండవది క్రాప్ రేట్ తగ్గినట్లైతే . ఫలానా దానికి గవర్నమెంట్ ఇన్‌టర్‌వెన్షన్ అయినా లేదా ఇన్సూరెన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి డబ్బు ఇచ్చే పద్ధతి అయినా ఉండాలని కోరుతున్నాను. ఫ్రెష్ లోన్స్ , లాంగ్ టర్మ్ లోన్స్ రూ. 11 వేల కోట్లు, షార్ట్ టర్మ్ లోన్స్ రూ. 7 కోట్లు ఇస్తున్నామని ఎనౌన్స్ చేశారు. వీటితోబాటు ఇన్‌ట్రెస్ట్ రిబేట్ 6 శాతం ప్రభుత్వం నుంచి ఇస్తున్నారు. అది రైతులకు చాలా ఉత్సాహకరమైనదిగా ఉంటుంది. వీటితోబాటు పోయిన సంవత్సరం చిత్తూరు జిల్లాలో ప్రత్యేకంగా ఆయిల్ సీడ్స్ కంపెనీ నుంచి వేరు సెనగ విత్తనం సరఫరా చేయబడింది. అది ఫెయిల్ అవడం మూలంగా రైతులు పూర్తిగా నష్టపోయారు. వారికి క్రాప్ లాస్ వచ్చింది. కాబట్టి ఖచ్చితంగా వారికి కాంపెన్‌జేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటి వరకు రైతులకు పవర్ నిమిత్తం రూ. 1120 కోట్లు మాఫీ చేశారు. అయితే వాటిలో పవర్ తెఫ్ట్ చేశారనీ, లేదా హెచ్.పి ఎక్కువ పెట్టారనీ గత ప్రభుత్వం రైతులపై క్రిమినల్ కేసులు రిజిష్టర్ చేసి , వారిని కోర్టులకు, పోలీస్ స్టేషన్స్‌కు త్రిప్పుతున్నారు. వాళ్లను గుండాలగా, క్రిమినెల్స్‌గా కేసులు పెట్టారు. ఆ కేసులన్నిటినీ ప్రభుత్వాన్ని ఎత్తి వేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మనం ఉచిత కరెంటు చేశాము. కాబట్టి రిజిష్టర్ చేసిన పవర్ అంతా కూడా రెగ్యులరైజ్ అయింది. కాబట్టి క్రిమినల్ కేసులలో ఉన్న పది, పదకొండు వేల మంది పైన కేసులు ఎత్తివేయాలి. రైతు రాజ్యం వచ్చింది కాబట్టి ఆ కేసులను ఖచ్చితంగా ఎత్తి వేయాలి. నిజానికి వారెవరూ క్రిమినెల్స్ కారు. కాబట్టి ఆ రైతుల పై ఉన్న కేసులను ఎత్తి వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గవర్నర్స్ ఎడ్రస్‌లో హేబిటేషన్స్ ఎలక్ట్రిసిటీ గురించి మూడు సంవత్సరాలలో చేస్తామని చెప్పారు. 2005 సంవత్సరానికి 24 గంటల పవర్ రూరల్ ఏరియాలలో ఇస్తామని చెప్పారు. దానికి సంబంధించి తెలియ జేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఈ విషయంలో ఇంతకు ముందు ప్రభుత్వం ఫెయిల్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబట్టి దాని బాగోగులను చూసి ఖచ్చితంగా కొనసాగించే విధంగా చేయాలి. రూరల్ ఏరియాలలో ఇళ్లకు లైటింగ్ ఇవ్వడానికి, రైతాంగానికి పవర్ 24 గంటలు ఇవ్వడానికి ఖచ్చితమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

మ.12.50

వచ్చే 4 సంవత్సరాలలో 4,110 మెగావాట్లు విద్యుత్‌ను అదనంగా ఉత్పత్తి చేస్తామని చెప్పారు చాలా సంతోషకరమైన నిర్ణయం . రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి ఈ రాష్ట్ర ప్రజల మేలు కోసం పని చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. నాబార్డు, సెంట్రల్ గవర్నమెంటు నుంచి రావలసిన ఫండ్సు మ్యాగ్జిమమ్ తేవలసిన అవసరం ఎంతైనా వున్నది. రాష్ట్రీయ సేవా వికాస్ యోజన, ప్రొవిజన్ ఫర్ అర్బన్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్, వీటి అన్నిటికి ఫండ్సు మ్యాగ్జిమమ్ కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకునిరావాలి. డ్వాక్రా, వెలుగు పథకాలకు తక్కువ వడ్డీకి అప్పుడు ఇప్పించాలి. వారు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెట్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. పంచాయితీరాజ్ సంస్థలకు గత ప్రభుత్వం వారికి అధికారాలు లేకుండా విగ్రహాలు

మాదిరిగా తయారు చేయడం జరిగింది. పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన సీనరీస్, సేల్సు ట్యాక్సీ వసూలు చేసిన 1700 కోట్ల రూపాయలు వాళ్లకు ఇవ్వకుండా ప్రభుత్వమే ఖర్చు పెట్టుకోవడం జరిగింది. 11వ ఫైనాన్సు కమీషన్ నేరుగా మండలాలకు, జిల్లా పరిషత్తులకు , పంచాయితీలకు ఇవ్వవలసిన 350 కోట్ల రూపాయాలు ప్రభుత్వమే డైవర్టు చేసి ఖర్చు పెట్టడం జరిగింది. వాటికి చెందాల్సి న డబ్బును ప్రభుత్వాలే ఖర్చు పెట్టుకుంటే అవి సక్రమంగా ఫంక్షన్ అవుతాయో ఆలోచన చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. దీనిని రెక్టిఫై చేసే దానికి ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. నోడల్ వ్యవస్థను రద్దు చేసి పూర్తి అధికారాలను జిల్లా పరిషత్తులకు, మండలాలకు, పంచాయితీలకు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వున్నది. వీటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున స్కామ్‌లు జరిగాయి. సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఎస్.సి., ఎస్.టి., బి.సి.స్కూల్సు లేనివి ఉన్నట్లు చూపించి 42 కోట్ల రూపాయాలను బయటపెట్టడం జరిగింది. హౌస్ కమిటి ఒకటి వేశారు తరువాత అసెంబ్లీ రద్దు అయినది కాబట్టి దానిని ఏవిధంగా రికవరీ చేస్తారో అనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసిన అవసరం వున్నది. అది ప్రభుత్వ ధనం, చాలా మటుకు ఫైనాన్సు శాంక్షన్ లేకుండానే కోట్ల రూపాయలు డ్రా చేయడం జరిగింది. ఈ డబ్బును ఏవిధంగా తీసుకొని వస్తామో ఖచ్చితంగా ఆలోచన చేయాలి. ఇజ్రాయిల్ టెక్నాలజీ పేరుతో ఒక వ్యక్తికి కన్సల్‌టేషన్ ఫీజ్ క్రింద 25 నుంచి 30 కోట్ల రూపాయలు ఇచ్చారు, దీని మీద ప్రభుత్వం ఎంక్వైరీచేయాలి. ఎలక్షన్ రిజల్టు వచ్చే రోజు కూడా హైద్రాబాదు నుంచి ఒత్తిడి పెట్టి మా చిత్తూరు జిల్లాలో 1.5 కోట్ల రూపాయలు డ్రా చేశారు. హౌసింగ్ ప్రోగ్రామ్ పెద్ద ఎత్తున తీసుకొనివచ్చి టైమ్‌బౌండ్ పెట్టి పూర్తి చేయవలసిన అవసరం వున్నది. కర్పషన్ ఫ్రీ పైన ప్రభుత్వ ఇప్పటికే ఈ హౌస్‌లో చర్చ జరిగింది. హౌసింగ్‌లో ఒక్కో మండలానికి కోటి రూపాయలు తినివేశారు. మా జిల్లాలో నాలుగు మండలాలలో 1.6 కోట్ల రూపాయలు బయట పడింది ఇది నా రిపోర్టు కాదు కలక్టర్‌గారి రిపోర్టు. ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఎవరికైతే హౌసింగ్ ప్రవైడ్ చేస్తున్నామో వారికి చేరేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. అది ఖచ్చితంగా నెరవేర్చాలి . పేద వారికి యూనివర్శల్ హెల్తు ఇన్‌సూరెన్సు స్కీమ్, హెల్తు ఇన్‌సూరెన్సు స్కీమ్ ఆలోచన చేశారో అది అమలు అయ్యేటట్లుగా చూడాలి. హెల్తు కేర్ వుంది పేదవారికి చెందేటట్లుగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇలట్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రామ్ కూడా పెద్ద ఎత్తున తీసుకోవాలి. కొత్త ఎడ్యుకేషన్ పాలసీ గురించి కూడా మాట్లాడారు దానిని తొందర్లో అమలు చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టాండర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. రిజిష్టర్డు అన్‌ఎంప్లాయిస్ 35 లక్షల మంది పైన ఉన్నారు. దానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి ఉద్యోగ అవకాశలు కల్పించేందుకు ఖచ్చితంగా ఆలోచన చేసుకోవాలి. 2 ½ లక్షల ఖాళీలను భర్తీ చేసేదానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగాలే కాదు ప్రయివేటు రంగంలో కూడా క్లోజ్డు ఇండస్ట్రీస్ వాటిని ఎట్రాక్టువ్ ప్యాకేజి ఇచ్చి వాటిని రివైవ్ చేస్తే ఇన్‌వెస్టుమెంటు బ్లాక్ అయినది కాబట్టి ఎంప్లాయిమెంటు జనరేషన్ వస్తుంది. తక్కువ రేటుతోనే మనం ఉత్పత్తి సాధించే ఆస్కారం వుంది, ప్రభుత్వం దానిపైన ఖచ్చితంగాస్ట్రెస్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. గవర్నర్ అడ్రస్‌లో కూడా వుంది, రాష్ట్రంలో ముఖ్యమైన ఇండస్ట్రీస్ ఫార్మాసిటికల్, బయోటెక్నాలాజీలో, జువలరీ మేకింగ్, ఫుడ్ ప్రాససింగ్‌లో , వీటిపైన ప్రభుత్వం స్ట్రెస్ పెట్టి వాటిని ఎంకరేజి చేయవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. వీటిలో ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టు్స ఉన్నాయి, రోడ్సు, ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్సు, ఇతర ఎయిర్ పోర్ట్సు, యుద్ధ ప్రాతిపదికపైన పూర్తి చేయలసిన అవసరం ఖచ్చితంగా వుంది. గవర్నర్ స్పీచ్‌పైన మేము చెప్పిన రోడ్సు కూడా ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. వేరే ప్రభుత్వం వస్తే రోడ్లు ఏమైన తవ్వివేస్తారా? గవర్నర్‌గారి అడ్రస్‌లో కరప్టు ఫ్రీ, ట్రాన్సుపరెంటు గవర్నమెంటు అని చెప్పడం జరిగింది. ఎన్ని స్కామ్‌లు జరిగాయే నేను చెప్పవలసిన అవసరం లేదు. గవర్నర్‌గారి అడ్రస్‌లో కన్‌క్లూజన్‌లో చూపించారు. ఇవి అన్ని అమలుచేస్తారు, ఒక పేర గ్రాఫ్ ఇవ్వడం జరిగింది , వాటిలో ప్రియాంబల్‌లో గవర్నర్‌గారి అడ్రస్‌లో చెప్పినట్టు "my Government pledges to follow the pro-poor and pro-friendly policy to eradicate poverty, hunger, illiteracy and disease and will provide efficient, honest, responsive and transparent administration and will focus on the development of remote and backward areas and will also increase the educational standards, health and employment opportunities". ఇవి అన్ని ఖచ్చితంగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపైన తీసుకొని

వస్తుంది. కాంగ్రేస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇతర అంశాలు కూడా ఉన్నాయి, వీటిని బడ్జెటులో ఖచ్చితంగా అమలుపరుస్తారు. ఈ అవకాశం ఇచ్చిన దానికి మరొకమారు గవర్నరు గారికి ఈ సందేశం మన హౌస్‌కి ఇచ్చిన దానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ(విశాఖపట్నం-1): అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా గవర్నరుగారి తాలుకు ప్రసంగం సంక్షిప్తంగా, ఆచరణ సాధ్యంగా ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సమాజాన్ని కలవరపెడుతున్నటువంటి రైతాంగ సమస్యను అత్యధికమైన ప్రాధాన్యత ఈ ప్రభుత్వం కల్పిస్తున్న విషయాన్ని గవర్నరుగారి ప్రసంగంలో స్పష్టీకరించడం జరిగింది.

మ.1.00

ఈ సభ ఒక చారిత్రకమైన పరిస్థితుల్లో ఏర్పడింది. ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికలు జరిగాయి. ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు. ఆ తీర్పును అనుసరించి ప్రతిపక్షంగాని, స్వపక్షంగాని ప్రజల తాలూకా సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచటానికి మరియు ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషిచేయవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈరోజు విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులో లేవనే విషయం తమకు తెలుసు. ఎవరైనా ఒకరికి రోగం వస్తే అది పెద్దవాడికైనా ఒక రకమైన వైద్యమే, పేదవాడికైనా ఒక రకమైన వైద్యమే చేయాలి. కాని పేదవారు కార్పొరేట్ హాస్పటల్స్‌కు వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేరు. అన్నింటికంటే నాకొక విషయం బాధనిపిస్తోంది. వెనుకబడిన ప్రాంతాలని చెప్పేప్పుడు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను మాత్రమే ప్రతిఒక్కరూ ఉద్ఘాటిస్తున్నారు. కాని వాటితోపాటు అనేక రకాలుగా వెనుకబడిన ప్రాంతం ఉత్తరాంధ్ర. ఒక్క విశాఖ నగరాన్ని తీసుకుని ఇదెంతో సుందరమైన నగరమని, అదేవిధంగా మూడు జిల్లాలు ఉన్నాయనుకుంటే అది పొరపాటని మనవిచేస్తున్నాను. వంశధార రెండవ దశ, జంఝావతి, పోలవరం ప్రాజెక్ట్‌లన్నీ ఈ ప్రభుత్వం చేపడుతుందని గవర్నర్ ప్రసంగంలో ఉద్ఘాటించినందుకు నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కాని ఇవన్నీ దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలు. వంశధార శ్రీకాకుళం జిల్లా ప్రజల పాలిట జీవనధార. పోలవరం ప్రాజెక్ట్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్. ఇది చాలా లాభదాయకమైన ప్రాజెక్ట్. దాదాపు 14 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది, 750 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతోంది. అదేవిధంగా విశాఖనుండి చెన్నై వరకు నావిగేషన్ కల్పించటానికి వీలుపడుతుంది. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రాజెక్ట్‌లు చేపట్టినట్లయితే ఈ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేది. గోదావరి జలాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని బి.జె.పి.వారు రాష్ట్రం అంతటా పర్యటన చేశారు. ఈ గోదావరి జలాల వినియోగానికి ప్రధానమైన పోలవరం, ఇచ్చంపలి, దుమ్ముగూడెంవంటి ప్రాజెక్ట్‌లు చేపట్టినట్లయితే, గోదావరి మిగులు జలాలు కృష్ణా నదిలో చేరినట్లయితే ఈనాడు కృష్ణా డెల్టాకు ఇటువంటి దుర్గతి పట్టేది కాదు.

ఏ రాష్ట్రం ప్రగతి సాధించాలన్నా నాలుగు రంగాల మీద ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, నీటిపారుదల రంగాలపై ప్రగతి ఆధారపడి ఉంటుంది. దురదృష్టవశాత్తు ఈ రంగాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఏ కారణంవల్లనైనా కానీయండి, రైతులు పండించిన పంట చేతికి అందకపోవటం ఒక కారణమైతే, పండించిన పంట చేతికి అందిన తరువాత సరైన గిట్టుబాటుధర లేకపోవటం మరొక కారణం. వ్యవసాయం కోసం రైతు ఋణం తీసుకుని అది తీర్చలేక తన ప్రాణం పిండుకుంటున్నాడు. విద్యుచ్ఛక్తి సంక్షోభంలో ఉన్నది. నీటిపారుదల పథకాలను చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అన్నట్లుగా ఈ రంగం ఉన్నది. ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదిస్తే తప్ప వంశధార రెండవ దశకు

పరిష్కార మార్గం లేదు. వివాదరహిత ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్. ఇది కేవలం ఉత్తరాంధ్ర ప్రాంతానికే కాదు, కృష్ణా జిల్లాలో ఉన్న మెరక ప్రాంతాలను మరియు పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న మెరక ప్రాంతాలను కూడా సస్యశ్యామలం చేయటానికి ఉపయోగపడుతుంది.

మన కళ్ల ముందు మనకు ఉపయోగపడే కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిపోతోంది. ఈ పరిస్థితులను చక్కదిద్దాలనే భావన ఈనాడు ఉన్న ప్రభుత్వానికి ఉందనే విషయం గవర్నర్‌గారి ప్రసంగంలో కన్పిస్తోంది. ఇరిగేషన్ మినిష్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ కూడా ఇదే భావన ఉన్నది. ప్రజలకు మనం చేసిన వాగ్దానాలను నెరవేర్చటానికి సరైన కాల నిర్ణయం కావాలి. అది లేకుండా కేవలం మనం ప్రకటనలకు, కాగితాలకే పరిమితమైతే ప్రజలు క్షమించరని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వాన్ని విమర్శించాలన్నది నా ఉద్దేశ్యం కాదు గాని వారు ఉత్తరాంధ్రపట్ల నిర్లక్ష్యం చూపించారనటంలో ఎటువంటి సందేహం లేదు. విశాఖపట్టణం ప్రాంతానికి చెందిన పెద్దలు చాలామంది ఉన్నారు. విశాఖపట్టణంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేవలం విశాఖ నగరానికో, ఉత్తరాంధ్ర జిల్లాలకో పరిమితం కాదు. ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలకు కూడా ఉపయోగపడే హాస్పటల్ అది. దానిని సూపర్ స్పెషాలిటీగా చేయాలని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నప్పటికీ, గత ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో విశాఖపట్టణంలో హామీ ఇచ్చినప్పటికీ అది ఈరోజుకు కూడా నెరవేరలేదని చెప్పటానికి నేను చాలా చింతిస్తున్నాను. విశాఖపట్టణానికి భవిష్యత్తు ఉంది. శరవేగంగా పెరుగుతోన్న నగరం అది. అయితే ఈనాడు అక్కడ అనేక భారీ పరిశ్రమలు మూతపడుతున్నాయి. కొన్ని వేలమంది కార్మికులు బజారునపడుతున్నారు. ఈ పరిస్థితులన్నీ అధ్యయనం చేయాలి. ఉపాధి లేక లక్షలాదిమంది యువకులు పెడదారిపడుతున్నారు. ఇందుకు ఎంతో బాధపడుతున్నాము. ఉపాధి కల్పించే పథకాలు అమలుచేయాలి. గ్రామ స్థాయిలో కుటీర పరిశ్రమలు, చిన్నచిన్న పరిశ్రమలు పెట్టి ఆ పరిశ్రమలద్వారా ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని చేపట్టాలి. చాలా విచారించదగిన విషయం ఏమంటే విశాఖపట్టణం అంతటి నగరంలో గవర్నమెంట్ కాలేజ్, వి.ఎస్. కృష్ణ కాలేజ్ ఒక్కటే ఉన్నది. నగరంలో లక్షల జనాభా పెరుగుతోంది, పట్టణ విస్తీర్ణం పెరుగుతోంది, మురికి కూపాలు పెరుగుతున్నాయి. వాటికి అతీగతీ లేని పరిస్థితి ఏర్పడింది.

ఈనాడు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు కేవలం గదుల్లో కూర్చుని చేసిన ప్రకటనలు కావు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలు చేశారు. ప్రజల సమస్యలు, ఆయా ప్రాంతాల సమస్యలు ఆకళింపు చేసుకుని వాటికి అనుగుణంగా ఈ ప్రభుత్వ పథకాలు రూపుదిద్దటం జరిగింది. గదుల్లో కూర్చుని ఊహాజనితమైన నిర్ణయాలు చేసి వాటివల్ల ప్రయోజనం ఉంటుందనుకుంటే అది సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. ఏది చేయగలమో, ఏది చేయలేమో; ఏది సాధ్యమో, ఏది అసాధ్యమో ఆలోచించాలి. మనకు మేధావులకు లోటు లేదు, సాంకేతిక పరిజ్ఞానానికి లోటు లేదు. మనకు ఎన్నో వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోవటానికి సరైన పథకాలు లేక రాష్ట్రం ఇన్నాళ్లు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఇది క్రొత్త సంసారము. నెల రోజులు మాత్రమే అయినది. ఈ సంసారంగురించి ఒకసారి ఆలోచిస్తే చేట, చీపురు తప్ప మరేమీ మిగలలేదు. గతంలో రాష్ట్రాన్ని ఏ దిశలో ప్రయాణం చేయించారు? దీన్ని ఈ రోజు ఏ దిశకు తీసుకెళ్లాలి ?

నీటి వనరులు ప్రధానమైన సమస్య. వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ, తెలంగాణాలకు ప్రత్యేకంగా ఒక ప్యాకేజ్ ఏర్పాటుచేయాలి. ఉత్తరాంధ్రనుండి జనాభా వలసపోతున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం నుండి పశ్చిమగోదావరి జిల్లాకు వలసపోతున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో స్వర్గీయ వెంగళరావుగారు కేంద్ర పారిశ్రామిక మంత్రిగా ఉండగా బొబ్బిలిలో ఒక ఇండస్ట్రియల్ జోన్‌ను ఏర్పాటుచేశారు. అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్న చందంగా తయారైనది. వెనుకబడిన జిల్లాగా దానిని ప్రకటించి రాయితీలు ఇస్తామన్నారు. కాని పరిశ్రమలు ముందుకురావటంలేదు. దానికి కారణం ఏమిటి? సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవటమే దానికి కారణం. ఎన్నో

ప్రాజెక్ట్‌లు వస్తాయి, కార్ల ప్రాజెక్ట్‌లు వస్తాయి, ఆర్టిలరీ ప్లాంట్‌లు పెడుతున్నామనే ప్రకటనలు చూసి చాలా ఆనందించాము. కాని అవి కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యాయి. పుస్తకాల్లో వ్రాసిన వ్రాతలు మానవుని మస్తిష్కంలో ప్రవేశించాయి తప్ప అవి కార్యరూపం దాల్చలేదని మనవిచేస్తున్నాను.

మ. 1.10

ఈవేళ గ్రామ పాలనా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. there is a lot of voccume between village administration and district administration. విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల వ్యవస్థను రద్దు చేశాం . గ్రామ కార్యదర్శులను అపాయింట్ చేసుకున్నాం . సర్‌ప్లస్ స్టాఫ్ పేరుతో బోర్ మెకానిక్‌లను కూడా గ్రామ కార్యదర్శులుగా అపాయింట్ చేశాం. వారికి అటు రెవిన్యూ నాలెడ్జ్ లేదు. ఇటు పంచాయితీరాజ్ నాలెడ్జ్ లేదు. అసలు బోర్లు రిపేర్ చేయడం కూడా సరిగా రాని వాళ్లను తీసుకొచ్చి గ్రామ కార్యదర్శులుగా నియమించడం వల్ల ఎక్కడ పడితే అక్కడ భూములు కబ్జా అయిపోతున్నాయి.ఎన్నో అరాచకాలు జరుగుతున్నాయి. వీటన్నిటినీ అరికట్టడానికి సరియైనఒక గ్రామీణ వ్యవస్థ లేదు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులున్నారు. వారికి సరియైన చదువు లేకపోయినా స్థానిక సంస్థల్లో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం కల్పించడం ద్వారా రిజర్వేషన్లు కల్పించి వారిని ఎన్నుకుంటున్నాం. అలాంటి చదువులేని వారికి సరియైన గైడెన్స్ ఇవ్వాలంటేచదువుకున్న, సరియైన మరియు సమర్థవంతులైన గ్రామ కార్యదర్శులుండాలి. బోర్ మెకానిక్ పని చేసే వాళ్లు సరియైన గైడెన్స్ ఎలా కల్పించగలరో ఆలోచించాలి. అందువల్ల ఎన్నికైన సర్పంచులు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నారు. జిల్లా ప్రణాళికా బోర్డులను ఏర్పాటు చేయాలని మనం రాజ్యాంగ సవరణలో పొందుపరచుకున్న మేరకు గత ప్రభుత్వం DDRC లను రద్దు చేసి జిల్లా ప్రణాళికా మండళ్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది కాని అదిఇంతవరకు నెరవేరనేలేదు. సర్పంచులకు అధికారాలు కావాలి కాని నిధులు అక్కర లేని అధికారాలు ఏం చేసుకోవడానికి? కాబట్టి వారికి విధులతో పాటు నిధులు కూడా కల్పించి గ్రామీణవ్యవస్థను పటిష్టపరచడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఈ రోజు పారిశ్రామిక రంగం బాగా వెనుకబడి వుంది.గతంలో విశాఖ నగరం పారిశ్రామికంగా ఎంతో ప్రాముఖ్యత పొందిన నగరం . కాని ఈనాడు ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి. ఉదాహరణకు బేస్. ఇది డిఫెన్స్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన పరిశ్రమ. డిఫెన్స్ పరికరాలను తయారుచేసే ఈ పరిశ్రమ మూతపడి కార్మికులు రోడ్డున పడ్డారు. కాబట్టి మూతపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించి పారిశ్రామిక రంగాభివృద్ధికి కృషి చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఒకవైపు వ్యవసాయ రంగం, మరొకవైపు విద్యుచ్ఛక్తి రంగం ఈ రెండూ కూడా అటు రైతులకు ఇటు పారిశ్రామికులకు ఎంతో ప్రధానమైన రంగాలు. ఈ రెండు రంగాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణంగాఅభివృద్ధి చెందినట్లుగా భావించాలి. ఒకప్పుడు సస్యశ్యామలంగా విలసిల్లిన ఉత్తరాంధ్ర ఈనాడు బీడువారి పోయింది. విశాఖ జిల్లాలో మూడోవంతు ప్రాంతాలకు కూడా సాగు నీరు అందుబాటులో లేదు. దీనిని దృష్టిలో పెట్టుకునే పోలవరం ప్రాజెక్టు చేపట్టడానికి గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తూనే వున్నా అది ఇంకా ఆచరణలోకి రావడం లేదు. కాబట్టి ఇప్పటికైనా జాప్యం లేకుండా పోలవరం ప్రాజెక్టును సత్వరమే చేపట్టినట్లయితే విశాఖ జిల్లాకు మాత్రమే కాక దాని మిగు లు జలాలు మొత్తం ఉత్తరాంధ్ర ప్రాంతానికి కూడా తరలించడానికి వీలవుతుంది. కాబట్టి పోలవరం ప్రాజెక్టును సత్వరమే చేపట్ట వలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. పార్లమెంటు సభ్యునిగా అనేక సార్లు నేను ఈ ప్రాజెక్టు నిర్మాణం గురించి ముఖ్యమంత్రులకు విన్నవిస్తూనే వున్నాను. దీనిని

తెలుగుగంగ ప్రాజెక్టు కంటే ముందే మొదలుపెట్టవలసిన అవసరముంది. ఎందుకంటే ఇది ఒక బహుళార్థ సాధక ప్రాజెక్టు. దీనితో పవర్ జనరేషన్, నేవిగేషన్ మరియు ఇరిగేషన్ సాధ్యపడడమే కాక మొత్తం 400 గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నవిశాఖ నగరానికి అవసరమైన నీటి సౌకర్యం కూడా కలుగుతుంది. దీనికి అసరమైన సాంకేతిక అమోదం వెంటనే సాధించి దీనిని తక్షణమే ప్రారంభించవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఇక నీటి తరువాత ముఖ్యమైనవి విద్య, వైద్య రంగాలు. ముఖ్యంగా విశాఖ నగరంలో రెండుప్రధానమైన మరియు చరిత్రాత్మకమైన ఆసుపత్రులున్నాయి. ఒకటి విక్టోరియా ఆసుపత్రి. ఇది కేవలం మహిళల ఆసుపత్రి. మరొకటి కింగ్ జార్జ్ ఆసుపత్రి. ఇది బ్రిటిష్ పాలకులైన భార్యాభర్తల పేరుపెట్టినటువంటిది. ఈ రెండు ఆసుపత్రులు కేవలం విశాఖ నగర ప్రజలకే కాకుండా మొత్తం ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పేద మరియు మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులో వుండి ఎంతో ప్రయోజనకరంగా వున్నాయి. అలాంటి ముఖ్యమైన ఈ ఆసుపత్రులు ఇంకా పురాతన భవనాల్లోనే,ఆధునిక సౌకర్యాలు లేకుండానే కొనసాగుతున్నాయి. వాటిని ఆధునీకరించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా తీర్చిదిద్దవలసిన అవసరముంది. ఇక విశాఖ జిల్లాలో మత్స్య పరిశ్రమ ప్రధానమైనది. రైతులసమస్యల తరువాత మత్స్య కార్మికుల సమస్యలు కూడా ప్రధానమైనవి.రైతులు ఆహారాన్ని పండిస్తారు. మత్స్య కార్మికులుకూడా మనుషులకు ఆహారంగా వుపయోగపడే చేపల్ని సముద్రంలో వేటకు వెళ్లి రోజుల తరబడి వేటలోనే తమ జీవితాలను గడిపి ఒక్కొక్కసారి ఆ వేటలోనే ప్రమాదవశాత్తూ మరణించిన సంఘటనలు కూడా జరుగుతుంటాయి. ముఖ్యంగా కోస్టల్ ఏరియాలో కొన్ని లక్షల కుటుంబాలున్నాయి. వీరు సామాన్య బోట్లు, వలలతో చేపల వేటకు వెళుతుంటారు. కాని ఈనాడు ఈ పరిశ్రమలో పెద్ద చేపలు రంగప్రవేశం చేశాయి. పెద్ద చేపలకు చిన్న చేపలను ఎరగా వేసినట్లు ఈ రంగంలో పెద్ద చేపలు రంగప్రవేశం చేయడంతో చిన్న చిన్న మత్స్య పారిశ్రామికులకు ఉపాధికరవైంది. వారికోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారు కాని అవి ఆచరణలోకి రాలేదు. ఏ పథకమైనా ఎవరికోసం ఉద్దేశింపబడిందో అలాంటి నిజమైన వర్గాల వారికి ఆ ఫలాలు అందితేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందని విశ్వసించే మనిషిని నేను. గృహనిర్మాణ పథకాలు చూస్తే అవి నిజంగా అర్హులైన వారికి చేరనే లేదు. పక్కా ఇళ్ల నిర్మాణం పేరుతో పశువుల కొట్టాలు నిర్మించుకున్న సంఘటనలున్నాయి. ప్రభుత్వ పథకాలకు రాజకీయ కళంకం వుండకూడదని ఆకాంక్షించే మనిషిని నేను. గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఒక పక్కకే చేరుకున్నాయనేది ప్రజల్లో గూడుకట్టుకున్న అభిప్రాయం . అలాంటి అభిప్రాయాలు ప్రజల్లో చెలరేగకుండా నిజమైన, అర్హులైన వారికే ప్రభుత్వం యొక్కఅభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు తెలంగాణా ప్రాంతం వెనుకబడిందని అంటున్నారు. రాయలసీమ ప్రాంతం కూడా వెనుకబడిందని అంటున్నారు. ఏ ప్రాంతం వెనుకబడినా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరముంది. నిర్లక్ష్యపు నీడల్లో నిర్లక్ష్యపు కోరల్లో చిక్కుకుని విశాఖ జిల్లా మరియు ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడినప్పటికీ దురదృష్టవశాత్తూ దానిని ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల సరసన చేర్చి దాన్ని కూడా అభివృద్ధి చెందిన జిల్లాగా భావిస్తున్నారు. పేరుకు మాత్రమే ఇది సిటీ ఆఫ్ డెస్టినీ. లోతుగా చూస్తే అసలు విషయం బయటపడుతుంది. ఇంటి పేరు కస్తూరి వారు, ఇంటిలోకి వెళితే గబ్బిలాల వాసన అన్నట్లు ఈ జిల్లా వెనుకబడి వుంది. విశాఖను టూరిజమ్ కేంద్రంగా చేస్తామంటున్నారు. వుయ్ వెల్‌కమ్ ఇట్. ఆరకంగా చేసినట్లయితే పదిమందికి ఉపాధి అయినాకలుగుతుంది. చాల సంతోషం . జిల్లాలో మూడోవంతు గిరిజన ప్రాంతం . అలాంటి గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి ITDA వుంది. కాని గిరిజనులు అనారోగ్యం పాలైతే వారేం చేస్తున్నారు?

గిరిజనులు తగిన వైద్య సౌకర్యం లేక అనేకమంది మృత్యుముఖం పాలవుతున్నారు. వారిని గురించి పట్టించుకునే నాథుడు లేడు. పాడేరులో చనిపోతే పోస్ట్‌మార్టం కోసం చోడవరం తీసుకెళ్లాలి. అదేవిధంగా అరకులో చనిపోతే శృంగవరంకోటకు పోస్ట్‌మార్టం కోసం తీసుకెళ్లాలి. ఇంకా ఇలాంటి ప్రాక్టికల్ డిఫికల్టీస్ వుండటం దురదృష్టకరం . ఇలాంటి ప్రాక్టికల్ డిఫికల్టీస్ ప్రజలను కలవరపెడుతున్న విషయం ప్రభుత్వం గమనించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రజలను కలవరపెడుతున్న ఇలాంటి సంఘటనలద్వారా వారిలో మానసిక రుగ్మతలు కలుగకుండా ఎప్పటికప్పుడు వాటిని నిర్మూలించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం దృష్టిసారించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

మ 1.20

రోజూ ఎంతమంది గిరిజనులు చనిపోతున్నారో మనం పత్రికలలో చూస్తున్నాం . చాలా హీనాతిహీనమైన పరిస్థితిల్లో వాళ్లు న్నారు. ప్రభుత్వం డబ్బు ఇస్తోంది, కాని ఆ డబ్బు ఏమవుతోంది? ఒకవైపు జిసిసి, మరొక వైపు ఐటిడిఏ వుంది. గిరిజనులు పండించిన పంటకు మార్కెటింగ్ లేదు. దళారులు అక్కడ దోచుకుంటున్నారు. గిరిజనులకు ఒకేఒక ప్రధానమైన సంత అక్కడ వుంది. అక్కడికి కూరగాయలు తీసుకొచ్చి అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తే, సాయంకాలం వరకు ఎవ్వరూ కొనకుంటే, విశాఖపట్నానికి అక్కడి నుంచి వ్యాన్లలో వెళ్లి రాత్రి వరకు అక్కడే ఉండి గతిలేక ఆ కూరగాయలను అమ్ముకుంటే వారికి సరైన ధర ఇవ్వకుండా దళారీలు దోపిడీ చేస్తున్నారు. These are all practical difficulties. ఈ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఉంది. నాకైతే ఆ నమ్మకం ఉంది. ప్రజలు ఏదైతే ఆశించారో, ప్రజలకు ఏవైతే వాగ్దానాలు చేశామో, ప్రజలు ఏవిధంగానైతే మనల్ని నమ్మారో, అటువంటి వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చేసిన వాగ్దాలన్నింటినీ ఖచ్చితంగా అమలు చేసి తిరిగి ప్రజల మన్నన పొందడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనే విశ్వాసాన్ని నేను ఈ సందర్భంగా వ్యక్తపరు స్తున్నాను. ఒకరోజు, రెండు రోజులు, మూడు రోజలు కాదు, చాలా కాలం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారిలో ఆవేశం పెరిగిపోతోంది. ఈరోజు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఈ మూడు జిల్లాల్లో వున్న రైతులు, రైతు కార్మికులు ఒక్కటే. కనీసం 40, 50 ఎకరాల భూమి ఉన్న కామందు ఒక్కరూ కూడా లేరు. తన వ్యవసాయం తను చేసుకుని, తర్వాత మరొకరికి కూలీకి వెళ్లే పరిస్థితి ఉంది. రైతు వేరు, రైతు కూలీ వేరని కాదు. వాళ్ల పరిస్థితులు మెరుగు చేయడానికి, దానికి తగిన విధంగా ఈరోజు విధానాలను రూపకల్పన చేసి, చిన్న చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తా మంటోంది ఈ ప్రభుత్వం . ఈ ప్రభుత్వం ఆవిధంగా ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కాని పెద్ద ప్రాజెక్టులైన ఇచ్చంపల్లి, పోలవరం వంటి వాటిని టేకప్ చేసి గోదావరి జలాలను పుష్కలంగా ఉపయో గించుకున్నట్లయితే ఈ రాష్ట్రం సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంది. అలాగే భారీ పరిశ్రమలు పెట్టకుండా స్థానికంగా లభ్యమయ్యే రా మెటీరియల్‌ను ఆధారంగా చేసుకుని పరిశ్రమలు పెట్టినట్లయితే అవి నిలబడడానికి అవకాశం ఉంటుంది, పది మందికి ఉపాధి దొరుకుతుంది. విశాఖపట్నం స్టీలు ప్లాంటు విషయంలో ఆనాడు 40 వేల కుటుంబాలను అక్కడి నుంచి తర లించారు. అయితే కనీసం పదివేల మందికి కూడా అక్కడ ఉద్యోగాలు దొరకలేదు. స్టీలు ప్లాంట్ నిర్వాసితులు మొదటి నుంచీ కూడా మాకు పునరావాసం కల్పించండి, మాకు పునరావాసం కల్పించండని గోల పెడుతున్నారు. వారికి ఏ రకమైన పునరా వాసం కల్పించగలిగాం? దానికి అనుబంధ పరిశ్రమలు వచ్చి ఉన్నట్లయితే అందులో కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఏర్పడి ఉండేది. కాని ఈరోజు ఆ రకమైన పరిస్థితి లేదు. దీన్ని అధ్యయనం చేయాలి. ఈరోజు గవర్నర్ ప్రసంగంలో వ్రాశారు – వ్యవసాయోత్పత్తులను పెంచడం కోసం ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన సాంకేతికమైన ఒక కమిటీని ఏర్పాటు చేయబో తున్నామన్నారు. గతంలో ప్రభుత్వం ' గ్రో మోర్ ఫుడ్ ' అనే నినాదంతో అధికోత్పత్తి సాధించడం కోసం బీడు భూములు, బంజరు భూములకు సంబంధించి పేదలకు పట్టాలిచ్చి, వాళ్లకు తక్కావి రుణాలిచ్చి ప్రోత్సహించిన విషయం నాకు జ్ఞాపకం ఉంది. మంచి సాంప్రదాయాలను కొనసాగిద్దాం, చెడు సాంప్రదాయాలను వదలేద్దాం . మా తాతగారు ఉప్పు నీరు త్రాగేవారు, అదే ఉప్పునీటిని త్రాగుతామనే రోజులు పోయాయి. రిగ్గులు వేసి కొన్ని వందల అడుగులలో ఉన్న భూగర్భ జలాలను బయటకు తీసి మంచినీటిని ఇచ్చే పరిణామ దశలో ఉన్నాం . భూమి సాగు చేసుకుంటున్న రైతు ఎవరైతే ఉన్నారో అతనికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్ర క్చర్ బండెద్దులు గాని, ట్రాక్టర్ గాని ఇతర సౌకర్యాలన్నీ కల్పించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ప్రాధాన్యతా రంగాలలో రైతుకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి , రైతులు తమ ప్రాణాలు పిండుకోకుండా ఉండేందుకు ఈరోజు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వాళ్లకున్నటువంటి బాధలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదనే నినాదంతో గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ముందుకు పోతోంది. మీకోసం ఈ ప్రభుత్వం ఉంది, మిమ్ములను ఈ ప్రభుత్వం ఆదు కుంటుందనే భావన కల్పించడానికి గ్రామ స్థాయిలో వాళ్లను చైతన్యపరచవలసిన అవసరం ఉంది. ఆ దిశలో అన్ని స్థాయిల్లో ప్రయత్నం జరుగుతోంది. ఇది చాలా దారణం, పది మందికి తిండి పెట్టగల రైతు తన నిండు ప్రాణాలను పిండుకుంటున్నాడంటే

దానికి మనం సిగ్గు పడాలి, బాధ పడాలి.    నేను గ్రామ స్థాయి నుంచి వచ్చిన వాణ్ణి.    ఒక సామాన్య రైతు పది మందిని పోషి స్తాడు.   కమ్మరి,కుమ్మరి, వడ్రంగి, చేనేత, పురోహితుడు – వీళ్లందరినీ పోషించే వాడు ఒక్కడే .  తనకు తిండి వున్నా లేకున్నా పది మందికి తిండి పెట్టగలిగేటటువంటి ఉదారత్వం గల వాడు ఎవరైనా ఈ సమాజంలో ఉంటే, అది రైతుకే చెల్లుతుంది. అందుకే ఒక కవి చెప్పాడు – కొక్కొరకో అని కోడి కూసే ముందే నాగలి పట్టిన రైతన్న వాడు అని.     తెల్లవారు జామున లేచి , కండలు కరిగించి, కష్టించి పంట పండించి ఈ దేశానికే ఆహారాన్నందించే రైతు ఈరోజు ఈవిధమైన దుర్గతి పాలవుతున్నాడంటే సభ్య సమాజంలో మనం తల దించుకుని బాధపడే పరిణామ దశలో ఉన్నాం .   ఈ విధమైన మరణాలకు బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో మనం ఆలోచన చేయాలి.  దేని వల్ల ఈ మరణాలు సంభవిస్తున్నాయో మనం విశ్లేషించాలి.

ప్రతి పథకాన్ని తప్పుదారి పట్టించే శక్తులు ఆ పక్కనే ఉంటాయి.  మనం అప్రమత్తంగా ఉండాలి.  వాస్తవంగా రైతు తన పంటను పండించుకోలేక, ఆ పంట కోసం చేసిన అప్పులు తీర్చలేక చనిపోయినపుడు అతనికి సహాయం చేయవలసిన అవసరం వుంది.    ఇందులో మరొక విషయం వుంది.   ల్యాండ్ రీఫార్మ్స్ వల్లో, లేకపోతే రెవెన్యూ ఎబాలిషయన్ యాక్ట్ వల్లనో ఈనాడు సాగు చేసుకునే కౌలుదారీ పేరు వ్రాయడం లేదు.  ఆవిధంగా కౌలుకు తీసుకున్న రైతుకు మనం న్యాయం చేయాలి.  భూమి ఒకరి పేరు మీద ఉంది, సాగు మరొకరు చేస్తున్నారు.   ఆవిధంగా సాగు చేస్తున్న రైతు అప్పుల పాలవుతున్నాడు ఆ రైతుకు మనం ఏదైనా సహాయం చేయాలి తప్ప ఆ భూకామందుకు కాదని మనవి చేస్తున్నాను.  ఈ విషయంలో మనం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి, అధికారులకు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని మనవి చేస్తున్నాను.    కారణమేమంటే, సాగు చేస్తున్న వాడికి ఎక్కడ భూమి స్వాధీనం చేయబడుతుందోననే భయంతో కౌలు పత్రాలు వ్రాసుకునే పద్ధతి ఏనాడో పోయింది.  కాని ఈనాడు నిజంగా సాగు చేస్తున్న వాడు పంట పండించడానికి నానా కష్టాలు పడుతున్నాడు.   ఆవిధంగా కష్టపడుతున్న వాడు కౌలుదారు. అందుకే మొన్న జిల్లా కలెక్టర్ మీటింగులో – ఈ కౌలుదారులందరికీ ఐడెంటిటీ కార్డులు ఇమ్మని చెప్పాను.  అతను నష్టపోతే అత నికే నష్టపరిహారం చెల్లించాలే తప్ప భూకామందులకు ఇవ్వకూడదు.

అధ్యక్షా, ఈరోజు విశాఖపట్నంలో 107 మురికి కూపాలున్నాయి.    సరైన రోడ్లు, డ్రైనేజీ వంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అక్కడ ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది.   దానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వుంది.  కేవలం కార్పొరే షనే చేసుకోవాలంటే అది వారికి సాధ్యపడదు.  విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది.  హైదరాబాదుకు గత వైభవం ఉంటే, విశాఖపట్టణానికి ఉజ్వల భవితవ్యం ఉంది.  దాన్ని ఒకప్పుడు పారిశ్రామిక కేంద్రమన్నాం .  ఈ రాష్ట్రానికి విశాఖ పట్నం ఇండస్ట్రియల్ కేపిటల్.  కానీ భారీ పరిశ్రమలైన బిహెచ్‌పివి వంటి అనేక పరిశ్రమలు మూత పడే ప్రమాదం ఏర్పడింది. కావున ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి సక్రమమైన కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.  ఈ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తాలూకు విశ్వాసాన్ని పొంది అధికారంలోకి వచ్చింది. మనకు న్యాయం జరుగుతుంది, ఈ రాష్ట్రం సర్వతోముఖంగా ముందుకు సాగుతుంది, మన కష్టాలు తీరుతాయనే నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు.  దానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కార్యక్రమాలు రూపొందించింది. దీన్ని ఎప్పటికపుడు రెవ్యూ చేస్తూ, లోపాలుంటే సరిదిద్దుకుంటూ, సరిగా అమలవుతున్నాయా లేదో సమీక్ష చేసుకుంటూ, అందుకు తగిన అధికార యంత్రాంగాన్ని సమాయత్తపరచి ఈ కార్యక్రమాలన్ని ంటిని కూడా అమలు చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ ఆఖరిసారిగా మరొక విషయం చెప్పదలుచుకున్నాను.

గ్రామ స్థాయిలో సామాన్యుడికి వైద్య సదుపాయాలు కల్పించే అవకాశం లేకుండా పోయింది.   ఒకనాడు గ్రామంలో నాటు వైద్యుడు గాని ఆర్ఎంపి గాని ఎవరో ఒకరుండే వారు.   ఈరోజు ఆ పరిస్థితి లేదు.   తినే ఆహారం, పీల్చే గాలి, త్రాగే నీరు అన్నీ కూడా కలుషితమై పోయి రకరకాల రోగాలతో సామాన్యులు సతమతమైపోతున్నారు.   ఎక్కడికి వెళ్లాలో తెలియని పరి స్థితిలో ఉన్నారు.   అందుచేత ఈరోజున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లను అప్‌గ్రేడ్ చేసి అన్ని గ్రామాలలో పేద ప్రజానీకానికి సరైన వైద్య

సదుపాయాలు కల్పించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు తీర్మానం ప్రవేశపెట్టిన గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు దీన్ని పెద్ద ఎత్తున అమలు చేయవలసిన అవసరం ఉంది. నిజమైన లబ్ధిదారుల ఎంపిక గ్రామ స్థాయిలో జరగాలి. అంతేగాని ఎవరో ఒకరు ఏవో పేర్లతో లిస్ట్ తయారు చేసిచ్చినట్లయితే అది ఏకపక్షంగా జరిగిపోయే ప్రమాదం వుంది, ఆవిధంగా గతంలో జరిగింది కూడా. గ్రామ సభలు ఏర్పాటు చేసి, అక్కడే అర్హులైన పేద వాళ్లను లబ్ధిదారులుగా ఎంపిక చేసి, వారికి న్యాయం జరిగే పద్ధతిలో ఈ కార్యక్రమం అమలు జరగాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.1.30

అది చేయగల సమర్థత రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వానికి ఉంది. గ్రామాలు తిరిగి ప్రజల బాధ తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు అన్వేషించాలనే సద్భావనతో రూపొందించిన పథకం ఇది. ఈ పథకం తప్పకుండా అమలు జరిగి తీరుతుంది. అమలు చేసే సమర్థత గల నాయకత్వం ఉంది. అటువంటి పరిపాలనా యంత్రాంగం ఉంది. ఈ పథకం తప్పకుండా విజయవంతం అవుతుంది. ఈనాడు గవర్నర్‌గారు ఏ రకమైన అభిప్రాయాలు తన ప్రసంగంలో వెలిబుచ్చారో దానికనుగుణంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మనవి చేస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.31 P.M to meet again at 8.30 A.M on Friday, the 4th June, 2004.)